
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR,VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-11-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 296, పేజీలు : 12 వెల : 6.50



హైవేల అభివృద్ధి పనులకు ఆమోదం: గడ్కరీ 2లో

7.2 శాతానికి దిగివచ్చిన నిరుద్యోగిత రేటు 9లో


# జడ్జిల బదలీపై నిరసనలు

## జస్టిస్ దేవానంద్, జస్టిస్ రమేష్‌ల బదలీ సిఫార్సును రద్దు చేయాలి

### హైకోర్టుతో సహా విధులు బహిష్కరించిన లాయర్లు

**విజయవాడ,నవంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టు నుంచి ఇద్దరు న్యాయమూర్తుల బదిలీ వ్యవహారం వివాదంగా మారింది. ఈ వ్యవహారంపై హైకోర్టు న్యాయవాదులు ఆందోళన చేపట్టారు, రాష్ట్ర హైకోర్టు నుంచి న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ డి.రమేష్‌లను బదిలీ చేసేందుకు కొలీజియం సిఫార్సు చేసింది. ఈ బదిలీ సిఫార్సు సరికాదంటూ న్యాయవాదులు శుక్రవారం హైకోర్టు విధులను బహిష్కరించారు. కోర్టు వెలుపల తమ నిరసన తెలిపారు. ఏపీ హైకోర్టు నుంచి ఇద్దరు న్యాయమూర్తులు బదిలీ జరిగిన తీరును గమనిస్తే ఇది వివక్షకు సాంకేతమని న్యాయవాదులు ఆరోపించారు. గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి బదిలీని వెనక్కి తీసుకున్నారన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల హైకోర్టుల నుంచి ఏడుగురు న్యాయ మూర్తులను ఇతర హైకోర్టులకు బదిలీ చేస్తూ గురువారం సిఫార్సు చేసింది. ఇందులో తెలంగాణా హైకోర్టు నుంచి ముగ్గురు, ఆంధ్రప్రదేశ్, మద్రాస్ హైకోర్టుల నుంచి ఇద్దరి చొప్పున న్యాయమూర్తులు న్నారు .ఏపీకి చెందిన హైకోర్టు జడ్జి జస్టిస్ బట్టు దేవానంద్ మద్రాస్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. జస్టిస్ డి.రమేష్ అలహాబాద్ హైకోర్టుకు బదిలీ అవగా, తెలంగాణా హైకోర్టు న్యాయమూర్తి కన్నె కంటి లలితను కర్ణాటక హైకోర్టుకు బదిలీ చేస్తూ కొలీజియం సిఫార్సు చేసింది. జస్టిస్ నాగార్జునకు మద్రాసు హైకోర్టుకు బదిలీ చేయాలని సిఫార్సు చేసింది. జస్టిస్ ఎ.అభిషేక్‌రెడ్డిని పట్నా హైకోర్టుకు బదిలీ చేస్తూ కొలీజియం సిఫార్సు చేసింది. కొలిజియం సిఫార్సులను ఏపీ హైకోర్టు న్యాయ వాదులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు, బదిలీకి సిఫార్సు చేసిన న్యాయమూర్తులను వెనక్కు తీసు కుని రావాలని న్యాయవాదులు కోరుతున్నారు. హైకోర్టు న్యాయవాదుల డిమాండ్‌కు మద్దతుగా ఏపీలో శుక్రవారం రాష్ట్రమంతటా అన్ని స్థాయిల కోర్టుల న్యాయవాదులు విధులను బహిష్క రించారు.

# పట్టణ సమస్యలకు సత్వర పరిష్కారం

## కనీస మౌలిక సదుపాయాలపై నిరంతరం పర్యవేక్షణ

## సమస్యల పరిష్కారం, అభివృద్ధికి ప్రత్యేక యాప్

## రాజమండ్రిలో వేస్ట్ టు ఎనర్జీప్లాంటు ద్వారా 7.5 మెగావాట్ల విద్యుదుత్పత్తి: సిఎం జగన్



**విజయవాడ,నవంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** నగరాలు, పట్టణాల్లో కనీస మౌలిక సదుపాయాలపై నిరంతరం పర్యవేక్షణ, సమస్యలపై సత్వర పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని పట్టణాభివృద్ధి, పురపాలక శాఖలపై సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. ఇందులో భాగంటా దీర్ఘకాలంలో నిర్మాణాత్మక వ్యవస్థ ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టిపెట్టినట్లు తెలిపారు. ఇందుకోసం ఏపీ సీఎం ఎంఎస్(ఏపీ కన్సిస్టెంట్ మానిటరింగ్ ఆఫ్ మున్సిపల్ సర్వీసెస్) యాప్‌ను అమలు లోకి తీసుకుని వచ్చినట్లు తెలిపారు. ఈ యాప్‌తో రియల్‌టైం మాని టరింగ్ చేయడం జరుగుతుందన్నారు. మరో నెలరోజుల్లో ఈ యాప్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. రాష్ట్రంలో వేస్ట్ నుంచి విద్యు త్తును తయారుచేసే ప్లాంట్లు ఏర్పాటు చురుగ్గా సాగాలన్నారు. రాజ మండ్రిలో వేస్టటు ఎనర్జీ ప్లాంటు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్లాంట్ పరిధిలో 28 స్థానిక సంస్థలను కవర్ చేస్తామన్నారు. ఈ ప్లాంట్ ద్వారా 7.5 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తామన్నారు. శుక్రవారం తన వ్యక్తిగత కార్యాలయంలో సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకుని వస్తోన్న యాప్ ద్వారా రోడ్లపై గుంతలు, మరమ్మత్తులు, పచ్చదనం, సుందరీకరణ, వీధిలైట్లు నిర్వహణ, పుట్‌పాత్‌లు, మురుగు కాల్వలో పూడిక తొలగింపు, భూగర్భ మురుగునీటి వ్యవస్థల నిర్వహణ, పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు, వాటి నిర్వహణ, ట్రాఫిక్ జంక్షన్లు, వాటి నిర్వాహణంశాలపై పర్యవేక్షణకు వీలుకుదురుతుందన్నారు. రాష్ట్రంలోని 4,119 వార్డు సచివాలయాల పరిధిలో ఈ మౌలిక సదుపాయాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరగాలన్నారు. వార్డు సచివాలయాల కార్య దర్శులు తమ పరిధిలో ప్రతిరోజు ఉదయం 10గంటల నుంచి 12 గంటలవరకు తనిఖీలు చేయాలన్నారు. తమ పరిధిలోని సుమారు ఆరు/ ఏడుకిలో మీటర్లు మేర నిరంతర పర్యవేక్షణతో పాటు పైన పేర్కొన్న వాటిపై నిరంతర తనిఖీలు చేస్తామన్నారు. గుర్తించిన సమస్యలు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లేందుకు పౌరులకు ఫోటోలు అప్‌లోడ్ చేసే అవకాశం ఉందన్నారు. కౌన్సిలర్లు, కార్పొరేటర్లు కూడా తమ దృష్టికి వచ్చిన ప్రతి అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళారన్నారు. మున్సిపాలిటీలోను వేస్ట్ ప్రాసెసింగ్ ప్రక్రియలను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. గార్బెజ్ స్టేషన్లు కారణంగా ప్రజలు ఎటువంటి ఇబ్బందులను ఎదుర్కోకుండా చర్యలు

≫2

# నేడు నింగిలోకి 9 ఉపగ్రహాలు

## 'షార్' నుంచి పిఎస్ఎల్‌వి సి-54ప్రయోగం

## ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు

**శ్రీహరికోట (తడ), నవంబరు 25 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు మరో కీలక ప్రయోగానికి సిద్ధమయ్యారు. శ్రీహరికోటలోని సతీష్‌థవన్ అంతరిక్ష కేంద్రం నుంచి శనివారం మధ్యాహ్నాం సరిగ్గా 11.56 గంటలకు పిఎస్ఎల్‌వి సి-54 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఈ రాకెట్ ద్వారా ఒకేసారి తొమ్మిది ఉపగ్రహాలను అంతరిక్షంలోని రెండు వేర్వేరు కక్ష్యలలో ప్రవేశపెట్టేందుకు శాస్త్రవేత్తలు ప్రణాళికలు రూపొందించారు. రాకెట్ ప్రయోగానికి సంబంధించి శుక్రవారం ఉదయం 10.26 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించారు. రెండు నాలుగుదశల్లో ద్రవ ఇంధనాన్ని నింపడంతోపాటు రాకెట్‌కు సంబంధించిన అన్ని వ్యవస్థలను సరిచూ సుకుంటున్నారు. రాకెట్, ఉపగ్రహాలు, ప్రయోగ వేదిక మరియు ట్రాకింగ్ టెలిమెట్రీ, టెలి కమాండ్ వంటి భూకేంద్ర వసతులకు సంబంధించిన అన్ని సాంకేతిక అంశాలను నిశితంగా గమనిస్తున్నారు. ఈప్రయోగంలో ఓషన్‌శాట్ సేవల కోసం ఇఓఎస్-06 ఉపగ్రహాన్ని అంతరిక్షం లోకి చేరుస్తున్నారు. ఈ శక్తివంతమైన ఉపగ్రహం భూపరిశీలన ఉపగ్రహాలలో 6వది.

≫2



శ్రీహరికోటలో మొదటి ప్రయోగ వేదికపై పిఎస్ఎల్‌వి సి-54 రాకెట్

# డిసెంబర్ 5న ఢిల్లీకి సిఎం జగన్

## జి20 అఖిలపక్ష సమావేశానికి హాజరు

**విజయవాడ, నవంబరు25, ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశం ప్రతిష్టాత్మకంగా వచ్చే యేడాది నిర్వహిస్తున్న జీ-20దేశాల సమావేశ పూర్వ సన్నాహక సదస్సు ఈ నెల 5న ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన ఢిల్లీలోని రాష్ట్రపతిభవన్‌లో జరుగుతుంది. ఈ అఖిలపక్ష సమావేశానికి ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి హాజరవుతున్నారు. ప్రపంచంలో ఆర్థికంగా బలీయంగా ఉన్న గ్రూప్ ఆఫ్ ట్వంటీ(జీ-20)దేశాలకు 2022 డిసెంబర్ 1 నుంచి 2023 నవంబర్ 30వరకు భారత్ నేతృత్వం వహించనున్నది. ఇటీవల ఇండోనేసియాలోని బాలిలో జరిగిన జీ-20 దేశాల సమావేశంలో ఈ కూటమికి భారత్ ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్ష బాధ్యతలు

≫2



# రుషికొండలో పర్యావరణ అత్యాచారం

## ప్రకృతి విధ్వంసానికి పాల్పడ్డ జగన్ సర్కార్

## సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** విశాఖలోని రుషికొండలో రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ అత్యాచారానికి పాల్పడిందని సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె. నారాయణ విమర్శించారు. హైకోర్టు అనుమతితో శుక్రవారం ఆయన రుషికొండ తవ్వకాలను, అక్కడి నిర్మాణాలను పరిశీలించారు. రుషికొండకు కొంచెం దూరంలో నారాయణ వాహనాన్ని పోలీసులు ఆపివేశారు. అక్కడి నుంచి ప్రభుత్వ వాహనంలో ఆయన్ని రుషికొండకు తీసు కువెళ్ళారు. మిగతా వారెవ్వరికీ అనుమతి లేదని దూరంగా నిలిపివేశారు. పెద్ద సంఖ్యలో

≫2





సూళ్లూరుపేటలో మీడియాతో మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

# నేడు నింగిలోకి 9 ఉపగ్రహాలు

≫ పూర్తి సముద్ర అధ్యయనాల కోసం చేపట్టిన ఓషన్ శాట్ ఉపగ్రహాల్లో రెండవది. సముద్రాల అధ్యయనానికి సంబంధించి వివిధ అంశాలపై సాంకేతికపరమైన విషయాలను పరిశీలించి శాస్త్రవేత్తలకు ఓషన్ శాట్ సేవలు అందించేలా ఇందులో శక్తివంతమైన ఉపకరణాలు, కెమెరాలు పొందుపరిచారు. ఈ ఉపగ్రహం భారతీయ మత్స్యకారులకు కూడా ఎంతో ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు ఇప్పటికే అంచనాలు వేశారు. ఇఓఎస్ 06 డైటలో మూడవ తరానికి చెందిన ఉపగ్రహం ఇది. మిగిలిన ఎనిమిది సూక్ష్మ ఉపగ్రహాల్లో భూటాన్ దేశం కోసం మన ఇస్రో శాస్త్రవేత్తలు రూపొందించిన ఐఎన్ఎస్ 2బి ఉపగ్రహం ఉంది. ఆనంద్ అనే మరో చిన్న ఉపగ్రహం భూపరిశీలన కెమెరా యొక్క సామర్థ్యాలు మరియు వాణిజ్య అనువర్తనాలను పరీక్షించానికి లోఫర్ట్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెడుతున్నారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటి) పరిజ్ఞానాన్ని పరీక్షించడం కోసం యుఎస్‌ఏకు చెందిన నాలుగు ఆస్ట్రో క్యాస్ట్ ఉపగ్రహాలుకూడా పిఎస్‌ఎల్‌వి సి-54 ద్వారా అంతరిక్షంలోకి చేరనున్నాయి. ఇదిలావుంటే అత్యంత తక్కువ బరువైన థైబోల్ట్ ఉపగ్రహాలు రెండింటిని ప్రయోగిస్తున్నారు. ఇవి రెండూ కలిసి కేవలం 1.45కిలోలు ఉండటం విశేషం. బహుళ వినియోగదారుల కోసం వేగవంతమైన సాంకేతిక ప్రదర్శనలు అంతరిక్షంలో పరీక్షించడం కోసం ఈ సూక్ష్మ ఉపగ్రహాలు ప్రయోగిస్తున్నారు. ఒక సంవత్సరం పాటు నిర్దిష్ట కార్యకలాపాలు నిర్వహించడానికి ధ్రువ స్పేస్ ఆర్బిటల్ డిప్లాయర్ వ్యవస్థను ఉపయోగించడం ద్వారా ఈ సూక్ష్మ ఉపగ్రహాలు పనిచేస్తాయి. 1117కిలోలు బరువు ఉన్న మన ఓషన్‌శాట్ ఉపగ్రహం పదేళ్ల పాటు అంతరిక్షం నుంచి శాస్త్రవేత్తలకు సమాచారం అందిస్తుంది.

**డిసెంబర్‌లో రెండు రాకెట్ ప్రయోగాలు: సోమనాథ్**

డిసెంబర్ నెలలో శ్రీహరికోట నుంచి రెండు రాకెట్ ప్రయోగాలు జరపడానికి సిద్ధమవుతున్నట్లు ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమనాథ్ తెలిపారు. సూళ్లూరుపేటలో శుక్రవారం ఉదయం ఆయన మీడియాతో మాట్లాడారు. అగ్నికుల్ ప్రైవేటు సంస్థకు చెందిన సౌండింగ్ రాకెట్‌ను షార్ నుంచి త్వరలోనే ప్రయోగిస్తామన్నారు.

దీనితో పాటు ఇంతకుముందు విజయవంతం కాలేకపోయిన స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్‌వి) సిరీస్‌లోని రెండవ రాకెట్‌ను కూడా శ్రీహరికోట నుంచి డిసెంబర్‌లోనే ప్రయోగించే అవకాశం ఉందన్నారు. ఫిబ్రవరిలో ఎల్‌వియం 3భారీ రాకెట్‌ను షార్ నుంచి ప్రయోగి స్తామని, 36 వాణిజ్య ఉపగ్రహాలను ఈ రాకెట్ అంతరిక్షంలోకి మోసుకెళుతుందని చెప్పారు. ప్రస్తుతం బూటాన్ దేశానికి భారత్ సహకారంతో ఒక ఉపగ్రహాన్ని రూపొందించి శనివారం మన పిఎస్‌ఎల్‌వి సి-54 ద్వారా ప్రయోగిస్తున్నామన్నారు. మన ఇఓఎస్ 6తో పాటు మొత్తం తొమ్మిది ఉపగ్రహాలను శనివారం ఒకే రాకెట్తో ప్రయోగిస్తుండగా, అందులో వాణిజ్య ఉపగ్రహాలు ఎక్కువగా ఉన్నాయని సోమనాథ్ తెలిపారు.

# సత్వర పరిష్కారం

≫ తీసుకోవాలన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత మూడేళ్లలో టిడ్కో ఇళ్ల కోసం రూ.4500 లకు పైగా ఖర్చుచేసినట్లు అధికారులు నివేదికను అనుసరించి సీఎం జగన్ తెలిపారు. కనీసంగా మరో రూ.6వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. రోడ్లు, మంచినీరు, మురుగునీటి శుద్ధి వంటి కనీస సదుపాయాలు లేకుండా టిడ్కో ఇళ్లు గతంలో ప్లాన్ చేసారన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాటిపై దృష్టి పెట్టిందన్నారు. పెద్ద ఎత్తున సిమెంటు రోడ్లు, మురుగునీటి శుద్ధి వంటి కనీస సదుపాయాలు ఏర్పాటు చేస్తోందన్నారు. ఇవి లేక పోతే టిడ్కో ఇళ్ళన్ని కాలనీలు మళ్లీ మురికివాడలుగా మారుతాయన్నారు. మంచి జీవన ప్రమాణాలు అందించే దిశగా మనం ముందుకు అడుగులు వేస్తున్నామన్నారు. నగరపాలక సంస్థలు, పురపాలక సంస్థల్లో రోడ్ల అభివృద్ధిని కీలకాంశంగా తీసుకోవాలన్నారు. 16762 రోడ్లకు సంబంధించి 4396.65కిలో మీటర్ల మేరకు రోడ్ల నిర్మాణం కోసం రూ.1826.22కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తోందని తెలిపారు. ఎయిర్‌పోర్టు నుంచి నగరాలకు వెళ్ళే రోడ్లను అందంగా తీర్చిదిద్దాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. విజయవాడ (గన్నవరం) నుంచి విజయవాడ నగరంలోకి వచ్చే రోడ్డును, భోగాపురం విమానాశ్రయం నుంచి విశాఖపట్టణం నగరంలోకి వెళ్ళే రహదారులు అందంగా తీర్చిదిద్దాలన్నారు. నగరం అందాలను మెరుగుపర్చేలా ఉండాలని, రాష్ట్రంలోని ప్రధాన నగరాలు, పట్టణాల్లో ఎంపిక చేసిన రోడ్లను ఇదే రకంగా అభివృద్ధి చేసి అందంగా తీర్చిదిద్దాలని సీఎం జగన్ ఆదేశించారు. మురుగునీటి జలాల శుద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. శుద్ధి చేసిన తరువాతనే అవి కాల్వల్లోకి, నదుల్లోకి చేరాలన్నారు. ఈ ప్రాజెక్ట్‌పై ప్రత్యేక పెట్టాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఇప్పటి వరకు చేపట్టిన పనులు, ఎక్కడెక్కడ మురుగునీటి శుద్ధి సదుపాయాలు ఉన్నాయి, లేనిది గమనించాలన్నారు. అక్కడ మురుగునీటి శుద్ధి కేంద్రాలను పెట్టాలన్నారు. ఇందుకు సంబంధించి పూర్తి స్థాయి కార్యచరణతో తనకు నివేదికను సమర్పించాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు. విజయవాడ నగరంలో కాల్వల సుందరీకరణపై పూర్తి దృష్టి పెట్టాలన్నారు. విజయవాడ నగరంలోని కాల్వ గట్లపై ఉద్యానాల ఏర్పాటు కీలక కావాలన్నారు. వీటిని పర్యాటకులను విశేషంగా తీర్చిదిద్దాల్సిన అవసరాన్ని గమనించి, ఆ దిశలో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు విజయవాడ నగరంలో కాల్వల సుందరీకరణకు సంబంధించిన సమగ్ర నివేదికను తనకు అందివ్వాలన్నారు.

విజయవాడ నగరం నుంచి విమానాశ్రయాని వెళ్ళే దారికి ఇరువైపులా సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. అంబేద్కర్ పార్కుకు వెళ్ళే రోడ్లన్నింటిని అందంగా తీర్చిదిద్దాలన్నారు. వీటి తరువాత విశాఖపట్నంలో సుందరీకరణ పనులు చేపట్టాలన్నారు. త్వరగా టిడ్కోఇళ్ళను పూర్తి చేయాలని సీఎం జగన్ ఈ సమావేశంలో అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారుల విషయంలో ఎంత మాత్రం అశ్రద్ధ వహిక రాద న్నారు. వర్షాల అనంతరం దారుల పరిస్థితిని సమీక్షించుకోవాలన్నారు. పనుల విషయంలో జాప్యం పోటు చేసుకోకూడదన్నారు.

పురపాలక, పట్టణ భివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, పురపా లక, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీలక్ష్మి, ఆర్థికశాఖ కార్యదర్శి గుల్జార్, ఏపీటీఐడీసీఓ కమీషనర్ వివేక్ యాదవ్, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఎండీ సంపత్‌కుమార్, ఏపీఐయూసీఐడీ ఎండీ రాజశేఖరరెడ్డి, మెప్మా ఎండి విజయలక్ష్మి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.


శుక్రవారం యుపిలోని గౌతంబుద్ధనగర్‌లో యునెస్కో ఇండియా, ఆఫ్రికా హ్యాకథాన్‌లో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో రూ.573.13 కోట్లతో
# హైవేల అభివృద్ధి పనులకు ఆమోదం

**ట్విటరు వేదిక వెల్లడించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ**
**తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లకు గేట్‌వే కొల్లాపూర్ వద్ద ఐకానిక్ వంతెన**

**విజయవాడ, నవంబరు25, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉభయ తెలుగురాష్ట్రాలకు కేంద్రం మంచి వార్తనే చెప్పింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో రూ.573.13 కోట్లుతో చేపట్టే హైవేలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపినట్లు కేంద్ర జాతీయ రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. ఇందులో హైదారాబాద్- భూపాల పట్టణం సెక్షన్‌లో 163వ జాతీయ రహదారి విస్తరణ, నాగర్ కర్నూల్ ఇల్లా కృష్ణానదిపై ఐకానిక్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు, ఎన్‌హెచ్-167కేలో 2/4 లేన్ల అభివృద్ధి పనులున్నట్లు మంత్రి గడ్కరీ ట్విటరు ద్వారా తెలిపారు. హైదారాబాద్ భూపాలపట ్నం సెక్షన్‌లో రూ.136.22 కోట్లు వ్యయంతో ములుగు జిల్లాల పరిధిలో ప్రస్తుతమున్న రెండు లేన్ల రోడ్డు విస్తరణ, ఫుట్‌పాత్‌ల నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. లక్నవరం లేక్, బోగత వాటర్ ఫాల్స్ వంటి ప్రముఖ పర్యాటక స్థలాలు ఉన్న ఈ రోడ్డు విస్తరణ వల్ల తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల మధ్య రాకపోకలు మరింత మెరుగవుతాయన్నారు. రూ.436,92 కోట్ల వ్యయంతో నాగర్ కర్నూల్ జిల్లాలో కొల్లాపూర్ వద్ద కృష్ణానదిపై ఐకానిక్ బ్రిడ్జి అప్రోచ్‌లు సహా ఎన్‌హెచ్-167కే 2/4 లేన్ల జాతీయ రహదారి అభివృద్ధి. పునరావాసం పనులన కుడా ఆమోదించినట్లు గడ్కరీ తెలిపారు. పనులను ఈపీసీ పద్ధతి చేపట్టనున్నామన్నారు. ఈ రహదారి అభివృద్ధితో హైదారాబాద్/కల్వకుర్తి నుంచి తిరుపతి, నంద్యాల/ చెన్నయి మార్గంలో 80కిలో మీటర్లు వరకు ప్రయాణదూరం తగ్గుతుందని అన్నారు. ప్రస్తుతం ఎన్‌హెచ్-44 మార్గంలో వెళు్తన్న వాహనాలు ఈ రహదారి అభివృద్ధి పూర్త య్యాక ఎన్‌హెచ్-167కే పై వెళ్తాయన్నారు. కొల్లాపూర్ వద్ద మంజూరైన ఐకానిక్ బ్రిడ్జి తెలంగాణ-ఆంధ్రప్రదేశ్‌లకు గేట్‌వేగా మారి పర్యాటకాన్ని పెంపొందించేందుకు దోహదపడ గలదని ఆశాభావం వ్యక్తం చేసారు.

# డిసెంబర్5న ఢిల్లీకి సిఎం జగన్

≫ స్వీకరించారు. ఈ సందర్భంగా 32 రంగాలకు సంబంధించి వివిధ నగరాల్లో 200కు పైగా సమావేశాలు నిర్వహించనున్నారు. భారత దేశం నేతృత్వం వహించే ఈ సమావేశాలను విజయవంతంగా చేయడం ద్వారా దేశ సత్తాను ప్రపంచానికి తెలియజేసే విధంగా కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేయనున్నారు. ఈ నేపథ్యంలోనే డిసెంబరు5న సమావేశం ఢిల్లీలో జరుగుతుంది.

# రుషికొండలో పర్యావరణ అత్యాచారం

≫ పోలీసులు మోహరించి రుషికొండ వైపు వెళ్ళే వాహనాలను దారి మళ్లించారు. ద్విచక్రవాహనదారులను గుర్తింపు కార్డులు అడిగి, ఎక్కడికి వెళుతున్నారంటూ ఆరా తీసి అనుమతించారు. దాదాపు గంటన్నర సేపు రుషికొండ పరిశీలించిన అనంతరం నారాయణ విలేకరులతో మాట్లాడారు. రుషికొండను పెద్దఎత్తున తొలిచివేయడం ద్వారా రాష్ట్రప్రభుత్వం ప్రకృతి విధ్వంసానికి పాల్పడిందని దుయ్యపట్టారు. దీనికి రాష్ట్ర వైసీపీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. తవ్వకాల ద్వారా సహజ సిద్ధమైన రుషికొండను ధ్వంసం చేశారని అన్నారు. సహజ సిద్ధమైన ప్రకృతి వనరులను ధ్వంసం చేస్తే పునరుద్ధరించడం సాధ్యం కాదని అన్నారు. బయట ప్రచారం జరుగుతున్నట్టుగా రుషికొండలో ముఖ్యమంత్రి కార్యాలయం తరహా నిర్మాణాలు జరగడం లేదని అన్నారు. విలాసవంతమైన విల్లాలు, గదులు, ఫంక్షన్ హాలు, రెసా ్టరెంట్లు నిర్మిస్తున్నారని చెప్పారు. వీటి నిర్మాణం కోసం రుషికొండను ధ్వంసం చేయాల్సి న అవసరం లేదని, వేరేచోట ఎక్కడైనా వాటిని నిరి ్మంచవచ్చని అభిప్రాయపడ్డారు. వీటి నిర్మాణానికి కోర్టు నుంచి అనుమతి తీసుకున్నామని అధికారులు చెప్పినట్టు తెలిపారు. రుషికొండ నిర్మాణాలను రహస్యంగా ఉంచడం వల్ల అపోహలు ఏర్పడ్డాయని అభిప్రాయ పడ్డారు. నిర్మాణ సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్న కారణంతో ఎవరినీ అనుమతించడం లేదని అధికారులు చెబుతున్నారన్నారు. ఆగస్టులో రుషికొండ పరిశీలనకు పోలీసులు అనుమతించలేదన్న విషయాన్ని గుర్తుచేశారు. దీంతో కోర్టును ఆశ్రయించామని, ఆగస్టు 22న కోర్టు నుంచి అనుమతి వచ్చిందన్నారు. అయినా అనుమతి ఇవ్వడంలో పర్మాటకశాఖ ఎండి ఉద్దేశపూర్వకంగా జాప్యం చేశారని వివరించారు. క్యూబా పర్యటన నుంచి తిరిగి వస్తూ ఫ్లోరిడాలో ఇమిగ్రేషన్ అధికారులు అడ్డగించిన విషయం టీవీల్లో స్క్రోలింగ్‌గా వచ్చిందని, దాన్ని చూసి ఉద్దేశపూర్వకంగా పర్యాటకశాఖ ఎండి రుషికొండ పర్యటనకు రావాలని వాట్సప్ మెసేజ్ పెట్టార న్నారు. చివరికి కోర్టు ధిక్కరణ కేసు వేయడంతో రుషికొండ పరిశీలనకు అనుమతించారని వివరించారు.

**రాష్ట్రంలో పరదాల ప్రభుత్వం..**
**పాలనలో పారదర్శకత లేదు**
**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ**

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ మాట్లాడుతూ వైసీపీ పాలనలో పారదర్శకత లేదని విమరి ్శంచారు. రుషికొండ డిఫెన్స్ పరిధిలోని ప్రాంతంకాదని, దాని పరిశీలించడానికి ప్రభుత్వం నిరాకరించడాన్ని బట్టి ఏదో దాచిపెడుతుందన్న విషయం అర్థమవుతతోందని అన్నారు. జగన్ పరదా ముఖ్యమంత్రిగా మారిపోయారని విమర్శించారు. ఆయన పర్యటిస్తున్న ప్రాంతాల్లో వేలాది మంది పోలీసులను మోహరిస్తున్నారని, రహదారులకు రెండువైపులా పరదాలు కడుతున్నారని, దుకాణాలను మూసి వేస్తున్నారన్నారు. ప్రతిపక్షాలు ఎక్కడికి వెళుతున్నా పోలీసులతో అడ్డుకుంటున్నారని చెప్పారు. పోలీసులకు ఈ పని తప్ప వేరే పని లేకుండా పోయిందని విమర్శించారు.

**ప్రభుత్వ నిర్బంధం అప్రజాస్వామికం..**

**సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి:** రాష్ట్ర పార్టీ సహాయ కార్యదర్శి జెవి సత్యనారా యణమూర్తి మాట్లాడుతూ కొత్త రిసార్టుల నిర్మాణం పేరుతో రుషికొండని తొలిచి వేస్తున్నారని విమర్శించారు. రుషికొండ పరిశీలన విషయంలో ప్రభుత్వ నిర్బంధం అప్రజాస్వామికమని విమర్శించారు. సిపిఐ విశాఖ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు, కార్యవర్గ సభ్యులు ఎ.విమల, కసిరెడ్డి సత్యన్నారాయణ, ఎస్‌కె రెహమాన్, సిఎన్ క్షేత్రపాల్, ఎండి బేగం, ఎం. మన్మధరావు, వి.సత్యనారాయణ, కె. లక్ష్మణరావు, కె.మేఘూరావు, జివేళంగినిరావు, సీహెచ్ కాసు బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:25/11/22

DAY - SINGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 553628
2nd Prize Rs.7000/- 88232
3rd Prize Rs.3500/-
10445 17400 29510 32960 37086
39503 47950 60182 88092 93439
4th Prize Rs.200/-
0755 1731 4158 5201 5789 6869 7195
7446 7559 8337
5th Prize Rs.100/-
1438 2641 2676 3900 4228 4407 4975
6246 7789 8479
6th Prize Rs.50/-
0085 1437 2824 4417 5610 7153 8487
0093 1476 2843 4491 5806 7178 8726
0108 1493 2849 4566 5954 7347 8912
0117 1526 3102 4605 6121 7373 9035
0134 1594 3483 4743 6126 7396 9089
0162 1615 3504 4765 6312 7432 9248
0181 1639 3591 4824 6425 7487 9395
0304 1660 3688 4933 6626 7599 9545
0462 1725 4064 4934 6664 7699 9809
0522 1776 4156 5177 6700 7802 9996
0605 1974 4176 5215 6713 7823
0801 2594 4235 5296 6847 7916
0863 2644 4264 5508 6899 8080
0882 2718 4267 5565 7036 8192
1201 2793 4392 5578 7051 8358

DAY - KUIL SERIES Dr No:162
1st Prize Rs.100000/- 459186
2nd Prize Rs.7000/- 32229
3rd Prize Rs.3500/-
21562 21609 29652 41425 49651
60050 66499 76359 77005 86671
4th Prize Rs.200/-
1905 2788 4544 5207 5806 6182 6530
7758 7798 9890
5th Prize Rs.100/-
0002 1131 1267 2759 4163 4536 4817
6897 6913 9147
6th Prize Rs.50/-
0273 1790 3305 5177 6201 7171 8841
0389 2068 3422 5196 6240 7459 8914
0497 2131 3447 5212 6444 7556 8949
0531 2155 3609 5251 6551 7592 9170
0868 2216 3750 5557 6700 7687 9303
1013 2222 3784 5671 6789 7751 9422
1019 2415 4025 5748 6823 7766 9601
1046 2521 4043 5811 6856 7927 9658
1092 2614 4512 5848 6870 8037 9679
1143 2881 4697 5849 6918 8154 9902
1255 2906 4755 5926 6990 8233
1587 2938 4819 5959 7018 8332
1592 2968 5071 5981 7023 8782
1698 3144 5104 6075 7073 8789
1773 3254 5123 6095 7079 8821

ROSA DEER GOLD FRIDAY
DrawDate on:25/11/22

DAY - ROSA SERIES Dr No:162
1st Prize Rs.100000/- 151137
2nd Prize Rs.7000/- 95566
3rd Prize Rs.3500/-
06251 10661 16124 22341 27725
32079 61082 74480 85112 90324
4th Prize Rs.200/-
0437 0732 2656 3763 3988 4442 4601
7712 8489 8586
5th Prize Rs.100/-
0987 1260 1280 1882 2316 4015 5676
5815 6737 7922
6th Prize Rs.50/-
0069 0956 2254 3718 5298 7073 9419
0095 0986 2363 4001 5468 7139 9434
0105 1059 2420 4129 5804 7151 9593
0136 1289 2533 4177 6074 7495 9631
0172 1296 2662 4273 6090 7791 9702
0237 1465 2711 4289 6133 8028 9719
0338 1509 2939 4343 6197 8197 9739
0436 1544 2972 4495 6242 8450 9761
0506 1550 3270 4628 6377 8546 9812
0552 1701 3351 4722 6456 8659 9821
0583 1757 3494 5105 6596 8777
0745 1848 3507 5129 6609 8801
0751 1885 3525 5175 6686 8949
0813 1907 3627 5184 6826 9028
0834 1949 3644 5297 6908 9083

DAY - DEER SERIES Dr No:162
1st Prize Rs.100000/- 689759
2nd Prize Rs.7000/- 60872
3rd Prize Rs.3500/-
01487 27930 32836 43748 62184
63022 63084 69770 78369 85140
4th Prize Rs.200/-
1666 2032 2671 3550 5750 6769 7187
7538 8057 8855
5th Prize Rs.100/-
1179 2884 4154 4804 5442 5541 6982
7071 7215 9624
6th Prize Rs.50/-
0023 1035 3094 4765 6412 7896 9138
0172 1069 3095 5148 6452 7922 9344
0279 1279 3255 5180 6661 7928 9429
0446 1527 3268 5283 6665 8080 9604
0571 1607 3393 5463 6683 8160 9745
0596 1910 3514 5485 6775 8170 9901
0648 1996 3540 5596 6788 8235 9940
0676 1998 3567 5665 7305 8367 9944
0682 2318 4020 6079 7456 8463 9958
0727 2418 4129 6121 7550 8583 9997
0737 2544 4295 6182 7582 8627
0861 2563 4330 6194 7583 8669
0934 2609 4410 6244 7662 8759
0997 2770 4456 6262 7775 8964
1024 2783 4480 6264 7840 8999

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:25/11/22

DAY - THANGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 768243
2nd Prize Rs.7000/- 63806
3rd Prize Rs.3500/-
06099 13975 15044 32195 40761
42460 58904 80314 82722 96169
4th Prize Rs.200/-
0406 1262 1842 1843 2133 3325 4046
4579 6882 9671
5th Prize Rs.100/-
0228 1888 2967 3504 3656 5070 5832
7381 9530 9853
6th Prize Rs.50/-
0045 1359 2098 3708 5837 7390 8914
0103 1392 2099 3834 6018 7425 9000
0220 1422 2186 3964 6029 7577 9318
0281 1485 2330 4079 6097 7664 9428
0343 1490 2652 4272 6143 7772 9429
0439 1508 2726 4286 6190 7970 9494
0489 1822 3097 4299 6356 7988 9547
0624 1829 3108 4392 6673 8024 9701
0664 1834 3137 4977 6815 8291 9726
0747 1901 3210 5033 6838 8295 9830
0839 1942 3282 5278 6937 8306
1127 1974 3286 5408 7109 8473
1187 1995 3459 5450 7178 8530
1238 2037 3513 5698 7220 8738
1267 2056 3609 5769 7289 8754

DAY - VAIRAM SERIES Dr No:21
1st Prize Rs.50000/- 398854
2nd Prize Rs.7000/- 08112
3rd Prize Rs.3500/-
00684 16132 20182 41008 43823
50236 53146 58548 66776 74996
4th Prize Rs.200/-
0219 0614 0732 2734 3345 3822 4482
6800 7431 8914
5th Prize Rs.100/-
0180 0235 0725 1716 1978 2109 4406
5115 5812 6042
6th Prize Rs.50/-
0050 1057 2558 4143 5963 7303 9393
0204 1076 2588 4178 5977 7369 9457
0374 1085 2608 4208 6013 7717 9508
0441 1386 2624 4221 6044 7995 9538
0445 1414 2627 4397 6060 8000 9736
0542 1490 2646 4431 6235 8040 9773
0615 1605 2723 4440 6553 8195 9826
0695 1818 2987 4471 6635 8462 9879
0697 1890 3138 4553 6668 8865 9908
0698 1962 3181 4701 6671 8940 9972
0720 1988 3259 4820 6999 8947
0801 1992 3341 4847 7026 8984
0898 2093 3368 4852 7066 9035
1031 2295 3393 5156 7202 9077
1044 2322 4064 5365 7232 9337

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:25/11/22

DAY - NALLANERAM SERIES Dr No:162
1st Prize Rs.50000/- 523726
2nd Prize Rs.7000/- 18220
3rd Prize Rs.3500/-
13832 18337 27815 34256 45780
50302 54227 60180 64281 74351
4th Prize Rs.200/-
0857 1209 2303 3031 3440 4030 5156
9233 9311 9921
5th Prize Rs.100/-
0457 0736 2079 2254 5597 5977 7978
8872 8998 9542
6th Prize Rs.50/-
0046 1416 2664 4000 5994 8174 9329
0071 1568 2744 4157 6201 8225 9446
0075 1575 2901 4165 6304 8260 9573
0108 1671 2934 4214 6333 8608 9582
0217 1735 3117 4228 6544 8611 9611
0485 1818 3355 4444 6569 8628 9825
0509 1935 3384 4483 6627 8662 9908
0589 2128 3390 4638 7065 8719 9931
0783 2139 3552 4718 7341 8922 9963
0849 2183 3563 4726 7555 9028 9969
0879 2250 3607 4756 7619 9037
0981 2279 3628 5440 7707 9053
1046 2300 3662 5528 8011 9072
1170 2427 3824 5781 8059 9142
1336 2590 3874 5832 8132 9144

DAY - MANI SERIES Dr No:21
1st Prize Rs.50000/- 259320
2nd Prize Rs.7000/- 37869
3rd Prize Rs.3500/-
05387 30319 37284 44653 49856
50446 63825 72906 89512 96168
4th Prize Rs.200/-
0109 3664 4079 5140 6823 6985 8638
8987 9584 9935
5th Prize Rs.100/-
0588 0940 1047 1779 2167 2284 3201
8129 9840 9991
6th Prize Rs.50/-
0027 1855 3622 4904 6020 7570 9453
0151 1925 3688 4919 6114 7578 9545
0165 2032 3721 4944 6223 7606 9596
0231 2197 3837 4987 6435 7663 9682
0529 2358 3957 5032 6584 7830 9772
0632 2632 4035 5044 6661 7875 9779
1105 2691 4056 5135 6737 7998 9783
1215 3058 4086 5215 7004 8108 9815
1295 3153 4119 5241 7012 8515 9887
1351 3169 4140 5391 7058 8714 9967
1352 3263 4502 5501 7120 8885
1521 3278 4541 5570 7283 8928
1636 3285 4558 5749 7428 8947
1665 3387 4608 5926 7512 9296
1772 3479 4711 6003 7523 9342

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:25/11/22

DAY - KUMARAN SERIES Dr No:162
1st Prize Rs.50000/- 125543
2nd Prize Rs.7000/- 46414
3rd Prize Rs.3500/-
00928 24398 29048 33971 40478
44720 45503 59545 75116 89889
4th Prize Rs.200/-
0271 5297 5422 5784 5858 7615 8849
9092 9681 9830
5th Prize Rs.100/-
1526 1687 3162 4346 4825 5746 6284
7396 7512 9960
6th Prize Rs.50/-
0234 2314 3467 5088 6494 7782 8417
0343 2506 3696 5136 6526 7801 8583
0378 2613 3950 5219 6675 7808 9140
0602 2666 3986 5369 6741 7974 9306
0725 2733 4045 5426 6794 8065 9314
0993 2869 4194 5450 7062 8194 9443
1013 2884 4424 5668 7217 8200 9529
1100 2908 4476 5682 7225 8211 9765
1341 3077 4672 5754 7354 8229 9796
1410 3104 4844 5894 7421 8252 9871
1447 3284 4864 5947 7445 8266
1965 3289 4977 6110 7538 8304
2081 3353 4978 6228 7539 8306
2209 3435 5020 6417 7642 8321
2312 3453 5035 6490 7730 8335

DAY - VISHNU SERIES Dr No:162
1st Prize Rs.50000/- 836744
2nd Prize Rs.7000/- 53825
3rd Prize Rs.3500/-
01773 10957 24850 31020 45043
49048 56046 58064 75582 88197
4th Prize Rs.200/-
0938 1013 1365 2844 3771 6551 6988
7982 9458 9623
5th Prize Rs.100/-
0139 0188 1967 4411 4722 4986 5488
7391 8557 9392
6th Prize Rs.50/-
0087 1575 2641 3654 5014 6398 8524
0196 1578 2720 3678 5017 6486 8665
0342 1670 2949 3841 5273 6533 8745
0440 1724 2955 3896 5301 6828 9139
0495 1951 2974 3923 5330 6905 9383
0682 1971 3008 4236 5362 6932 9526
0750 2019 3119 4314 5509 6998 9550
0777 2127 3201 4504 5617 7085 9755
0807 2128 3206 4559 5736 7337 9797
0885 2133 3223 4622 5764 7430 9898
0906 2234 3315 4776 5877 7754
1416 2463 3423 4883 5918 7811
1430 2464 3573 4969 6189 8166
1531 2554 3608 4978 6233 8374
1563 2617 3620 4992 6346 8500

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:25/11/22

SWARNALAXMI SERIES Dr No:162
1st Prize Rs.50000/- 347802
2nd Prize Rs.7000/- 71524
3rd Prize Rs.3500/-
14839 25125 25730 36582 47311
58445 69407 71117 82907 93729
4th Prize Rs.200/-
1925 2163 2709 2810 3275 4860 5520
7799 8329 8598
5th Prize Rs.100/-
0130 1595 2498 2875 3221 3349 3739
3966 4608 6900
6th Prize Rs.50/-
0203 1233 2863 4208 5421 6878 8760
0277 1431 2902 4475 5561 6919 8918
0361 1494 2938 4488 5728 7011 8986
0397 1510 2996 4604 5768 7184 9034
0425 1994 3064 4727 5995 7189 9060
0473 2165 3070 4761 6074 7304 9136
0523 2234 3109 4780 6147 7420 9703
0778 2356 3336 4792 6367 7547 9812
0831 2360 3443 4913 6401 7587 9866
0832 2597 3526 4928 6421 7639 9950
0871 2749 3743 5064 6583 7644
1000 2768 3796 5119 6585 7682
1039 2805 3922 5124 6669 7828
1063 2811 3984 5177 6761 8017
1119 2847 4039 5238 6810 8100

DAY - LION SERIES Dr No:21
1st Prize Rs.50000/- 681621
2nd Prize Rs.7000/- 92575
3rd Prize Rs.3500/-
13627 24116 24526 35230 35728
46491 57932 68415 79520 81220
4th Prize Rs.200/-
0413 0569 1194 1838 2414 2903 4246
5335 8179 9548
5th Prize Rs.100/-
0462 0940 0996 1688 6673 6814 7133
7331 7613 7981
6th Prize Rs.50/-
0078 1609 3083 4786 6243 7763 9326
0167 1868 3152 4820 6313 7780 9379
0193 1941 3226 4887 6325 7866 9390
0222 1977 3293 5053 6415 8204 9399
0497 2080 3326 5176 6527 8346 9504
0623 2225 3406 5302 6562 8348 9601
0709 2227 3421 5315 6643 8484 9622
0810 2345 3517 5327 6657 8595 9773
0816 2398 3547 5438 6694 8755 9789
0985 2565 3641 5471 6853 8768 9795
1008 2592 4000 5521 6894 8778
1055 2666 4128 5664 6973 8891
1240 2815 4202 5847 7080 9097
1265 2826 4689 5878 7453 9120
1272 3022 4730 6118 7593 9278

# సిట్ నోటీసులపై తెలంగాణ హైకోర్టు స్టే

**హైకోర్టులో బిఎల్ సంతోష్‌కు ఊరట**

**సిట్ విచారణకు హాజరైన చిత్రలేఖ, ప్రతాప్‌గౌడ్ మరో ఐదుగురికి తాఖీదులు**

**రామచంద్ర భారతి, సింహయాజి, నందకుమార్‌లకు రిమాండ్ పొడిగింపు**

**హైదరాబాద్, నవంబర్ 25, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఫాం హౌస్ కుట్ర కేసులో శుక్రవారం మరిన్ని కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈకేసులో సిట్ నోటీసులు అందు కున్న బిజెపి సీనియర్ నాయకుడు బిఎల్ సంతోష్‌కు హైకోర్టులో ఊరట లభించింది. సిట్ నోటీసులపై హైకోర్టు స్టే విధించింది. మరోవైపు ఈకేసులో సిట్ నుంచి తాఖీదులు అందుకున్న నంద కుమార్ భార్య చిత్రలేఖ, న్యాయవాది ప్రతాప్ శుక్రవారం సిట్ ఎదుట విచారణకుహాజరయ్యారు. ఇదే కేసులో సిట్ కొత్తగా ఐదుగురికి తాఖీదులు జారీ చేసింది. ఇంకోవైపు ఈ కేసులో అరెస్టయి నెల రోజులుగా జైల్లో వున్న రామచంద్ర భారతి, సింహయాజులు, నందకు మార్‌ల రిమాండు గడువును ఎసిబి కోర్టు పొడిగించింది. తమకు బెయిలు ఇవ్వాలని ఈ ముగ్గురు హైకోర్టులో దాఖలు చేసిన పిటి షన్‌ను న్యాయస్థానం విచారణకు స్వీ కరించింది. కాగా సిట్ నుంచి తనకు తాఖీదులు అందాయని వైఎస్సార్సీ రెబల్ ఎంపి రఘురామ కృష్ణంరాజు మీడియాకు వెల్లడించారు. రాష్ట్రంలో అధికార టిఆర్ఎస్, కేంద్రంలో అధికారంలో వున్న బిజెపిల మధ్య రాజకీయంగా యుద్ధానికి దారితీసిన ఫాం హౌస్ కుట్ర కేసుపై ఓవైపు సిట్ విచారణ కొనసాగుతుండగానే మరోవైపు ఇదే కేసుకు సంబంధించి న్యాయస్థానాల్లో పోరు మొదలైంది. ఈ కేసులో మొదట అనుమానితుడుగా వుండి ఆ తరువాత నిందితుడుగా మారిన బిజెపి సీనియర్ నాయకుడు బిఎల్ సంతోష్‌ను ఎలాగైనా విచారణకు పిలిపించాలన్న సిట్ అధికారులు భావిస్తుండగా దీనిపై ఆయన శుక్రవారం నాడు అనూహ్యంగా హైకోర్టులో అత్యవసర విచారణకుగానూ లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. తనకు ఈ కేసులో ఎలాంటి సంబంధం లేదని, కావాలనే తనను ఈ కేసు లో ఇరికిస్తున్నారని, ఈ నెల 26 లేదా 28వ తేదీన తప్పనిసరిగా విచారణకు రావాలని ఆదేశించడం అన్యాయమని ఆయన తన పిటిషన్‌లో తెలిపారు. దీనిపై సంతోష్ తరపు న్యాయవాది ప్రకాష్ రెడ్డి తన వాదనలు వినిస్తూ సంతోష్‌కు రెండు నోటీసులు ఎందుకు ఇచ్చారు...? ఏ విషయంలో ఆయనను విచారణకు పిలుస్తున్నారు.. .? అనే అంశంలో స్పష్టత లేదని ఆయన తరపు న్యాయవాది హైకోర్టులో వాదించారు. రోహిత్ రెడ్డి ఫిర్యాదు మేరకు నమోదైన ఎఫ్ఐఆర్‌లో సంతోష్ పేరు లేనందున, ఆయనను నిందితుడుగా ఎలా చేరుస్తారని ఆయన వాదించారు. సిట్ అధికారులు కేవలం కక్షతోనే సంతోష్‌ను నిందితుడుగా చెబుతున్నారని, ఇది సరైన విధానం కాదని ఆయన హైకోర్టుకు విన్నవించారు. ఈ కేసులో అరెస్టయిన ముగ్గురు వ్యక్తుల్లో ఓ వ్యక్తి వాట్సాప్‌లో సంతోష్ పేరు ప్రస్తావన వున్నంత మాత్రాన ఆయన ఎలా నిందితుడు అవుతారని డిఫెన్స్ న్యాయవాది వాదించారు. దీనిపై అడ్వకేట్ జనరల్ స్పందిస్తూ ఈ కేసులో సంతోష్ ముమ్మాటికీ నిందితుడేనని తెలిపారు. ఇందుకు సంబంధించి సిట్ వద్ద అన్ని ఆధారాలు వున్నాయని, విచారణకు వచ్చేందుకు సంతోష్‌కు వున్న ఇబ్బందులు ఏమిటనేది అర్థం కావడం లేదని ఆయన ప్రశ్నించారు. ఇరువర్గాల వాదనలు విన్న తరువాత సంతోష్‌కు సిట్ అధికారులు ఇచ్చిన నోటీసులపై హైకోర్టు స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. దీనిపై డిసెంబర్ ఐదవ తేదీన విచారణ చేస్తామని ప్రకటించింది.

## వారం - వర్జ్యం

**26-11-2022 శనివారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తి అనూరాధ
మార్గశిర తదియ రా.10-32; మూల సా.06-22
వర్జ్యం సా.04-51 ల 06-22
తిరిగి వర్జ్యం తె.03-20 ల 04-49
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. వ్యాపారులకు రుణాలు మంజూరు.

**వృషభం:** ఆకస్మిక ధన లాభం. క్రయ-విక్రయాలు సామాన్యంగా ఉంటాయి.

**మిథునం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు చేస్తారు. కుటుంబ సౌఖ్యం.

**కర్కాటకం:** సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. శత్రువులు మిత్రులవుతారు.

**సింహం:** ఎదురు చూస్తున్న శుభ వార్తలు వింటారు. ఉద్యోగులకు పనివత్తిడి అధికం.

**కన్య:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. బ్యాంకు రుణాలు తీర్చడంలో ఇబ్బందులు.

**తుల:** శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు. అనుకున్న పనులు పూర్తి చేస్తారు.

**వృశ్చికం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. వృధా ఖర్చులను నియంత్రిస్తారు.

**ధనుస్సు:** శక్తి సామర్థ్యాలకు తగిన గుర్తింపు లభిస్తుంది. సొంతింటి కల సాకారం.

**మకరం:** అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయిగా ఉంటుంది. స్త్రీలకు శుభ యోగం.

**కుంభం:** కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. వృధా కాలక్షేపం చేస్తారు. గృహ ప్రాప్తి.

**మీనం:** సామాన్యంగా ఉంటుంది. సాహస నిర్ణయాలు తీసుకుని అమలు పరుస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 64.50కోట్లు
మరణాలు-66.33 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 347
మరణాలు - 3

**తెలంగాణలో**
తాజా కేసులు- 14
మృతులు -0

# భారత రాజ్యాంగం సజీవ పత్రం

●గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి.సిసోడియా ●ఎఎన్‌యులో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



శుక్రవారం ఆచార్య నాగార్జున వర్శిటీలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న ఆర్.పి.సిసోడియా, పాల్గొన్న అధ్యాపకులు, పరిశోధకులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు25, ప్రభాతవార్త:** ఎన్నో విశిష్టతలు గల భారత రాజ్యాంగం సజీవ పత్రం అని గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి.సిసోడియా అన్నారు. మారుతున్న సమాజం, ప్రజల అవసరాలకు అనుగుణంగా సవరణలకు పూర్తి అనుకూలంగా ఉన్నందున భారత రాజ్యాంగం ప్రపంచ రాజ్యాంగ మేధావుల ప్రశంసలు అందుకుంటుందని పేర్కొన్నారు. 73వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఆడిటోరియంలో డా.బి.ఆర్.అంబేద్కర్ చైర్, న్యూఢిల్లీలోని భారత ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖకు చెందిన డా.బి.ఆర్.అంబేద్కర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథి, కీలకోపన్యాసకులుగా సిసోడియా ప్రసంగించారు. భారత రాజ్యాంగం-తత్వశాస్త్రం అనే అంశంపై ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రూపొందించడానికి నాడు చేసిన ప్రయత్నాల గురించి ప్రజలకు తెలియచెప్పటికీ, నేడు వారి జీవన గమనం సజావుగా సాగుతున్నందున రాజ్యాంగాన్ని సాధారణంగా తీసుకుంటున్నారన్నారు. భారత్‌తో పాటు స్వాతంత్ర్యం పొందిన పొరుగుదేశాన్ని ఉదాహరణగా పేర్కొంటూ, వారు తొమ్మిదేళ్ళ తర్వాత మాత్రమే తమ రాజ్యాంగాన్ని తీసుకురాగలరని, మనం స్వాతంత్ర్యం వచ్చిన మూడేళ్ళలోపే రాజ్యాంగాన్ని ఆమోదించుకోగలిగామని గుర్తు చేశారు. పొరుగు దేశ రాజ్యాంగం భారత రాజ్యాంగ స్థాయిని అందుకోలేక పోయిందన్నారు.

మనం అనుభవిస్తున్న అధికారానికి మన రాజ్యాంగమే మూలమని వసుధైక కుటుంబం, సత్యమేవ జయతే, సర్వజన హితాయ, సర్వజన సుఖాయ వంటి మన ప్రాచీన సూత్రాల ప్రకారం రాజ్యాంగం పౌరులందరికీ ప్రాథమిక హక్కులకు, హామీ ఇస్తుందని సిసోడియా అన్నారు. రాజ్యాంగం అందించిన పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మనకు బాగా సరిపోతుందన్నారు. స్థిరమైన ప్రభుత్వాలు కొనసాగేలా రాజ్యాంగం స్పష్టత ఇచ్చిందన్నారు. దాని ఫలితంగానే ప్రపంచంలో భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా కూడా అవతరించిందన్నారు. ఫెడరలిజం అనేది రాజ్యాంగం యొక్క తత్వశాస్త్రం, ఆత్మ వంటిదన్నారు. ఒకప్పుడు భారతదేశాన్ని పరిపాలించిన బ్రిటీష్‌లో ఇప్పుడు భారతసంతతికి చెందిన వ్యక్తి ప్రభుత్వానికి సారథ్యం వహించడంతో చరిత్ర పూర్తి వృత్తాన్ని తీసుకున్నట్లయిందన్నారు. సంక్లిష్టమైన భౌగోళిక రాజకీయ స్వభావం మన రాజ్యాంగ ప్రత్యేక లక్షణంగా ఉందన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ తత్వవేత్తగా నిలిచిన ఆచార్య నాగార్జునుడి ఖ్యాతిని కొనసాగించాలని విద్యార్థులకు సూచించారు.

ఏఎన్‌యు వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఫరిడవిల్లాలంటే రాజ్యాంగఫలాలను అందరికి అందాలన్నారు. సామాజిక, రాజకీయ, ఆర్థిక సమానత్వాలు ప్రతీ ఒక్కరికి దక్కాలన్నారు. ఈ వేడుకల్లో రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, అంబేద్కర్ చైర్‌ప్రొఫెసర్ ఆచార్య వై.అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

## 2024లోనూ మళ్లీ జగనే సీఎం

### మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**విజయవాడ,నవంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని శాసనసభా నియోజకవర్గాల్లో గెలుపును సాధిస్తుందనే ఆత్మ విశ్వాసం తమకు ఉందని ఆంధ్రప్రదేశ్ ఇంధనశాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పష్టం చేసారు.రాష్ట్రంలో సీఎం జగన్ ఆలోచనా విధానాలకు అనుగుణంగా తీసుకుని వచ్చిన ప్రతి నిర్ణయానికి ప్రజల మద్దతు పూర్తిగా ఉందన్నారు.సమగ్ర భూసర్వే ఓ చారిత్రాత్మక నిర్ణయమన్నారు.ముఖ్యమంత్రి జగన్ గొప్ప మనస్సుతో భూసర్వేకి శ్రీకారం చుట్టారని చెప్పారు. దేశంలో ఇది ఒక ఆదర్శమైన నిర్ణయమన్నారు. ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ వందేళ్ళ కితం రాష్ట్రంలో భూసర్వే జరిగిందన్నారు. 14 ఏళ్ళపాటు అధికారంలో ఉన్న చంద్రబాబు ఏ నాడు భూసర్వే నిర్వహించలేదని దుయ్యబట్టారు. ప్రతి పక్షాలు, కొన్ని ప్రసార,ప్రచురణ మాధ్యమాలు కలిసి ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని పెద్దిరెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు ఎన్ని కలలు కన్నా మళ్లీ సీఎం కాలేరన్నారు. ఆ విషయం గ్రహించినందునే చంద్రబాబు మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారన్నారు.చంద్రబాబు ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన సంక్షేమాభివృద్ధి పనులను చూసి తట్టుకునే స్థితిలో లేడన్నారు. గత ప్రభుత్వ హయాంలో అన్ని వ్యవస్థలు దెబ్బతిన్నాయన్నారు. సీఎం జగన్ ప్రతి వ్యవస్థలో సంస్కరణలు చేపట్టారన్నారు. రైతుల సంక్షేమం కోసం అన్ని చర్యలను తీసుకున్నారన్నారు. రైతుభరోసా కేంద్రాలు, సమగ్ర భూసర్వే విప్లవాత్మక సంస్కరణలన్నారు.ప్రజలందరికి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. అందువలనే 2024 ఎన్నికల్లో ఎవ్వరెన్ని విషప్రచారాలు సాగించిన సీఎంగా వైఎస్ జగన్మోహనరెడ్డి తిరిగి ఎన్నికవుతారన్నారు.

## మహిళలపై హింస నిరోధానికి కఠిన చర్యలు

### రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ



**మంగళగిరి, నవంబరు 25, ప్రభాతవార్త :** మహిళలపై హింసను నిరోధించడానికి కఠిన శిక్షలు వేగంగా పడే విధంగా దిశ బిల్ ఏపి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి రూపొందించడం జరిగిందని రాష్ట్ర మహిళా కమీషనర్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ అన్నారు.నవంబర్ 25 మహిళలపై హింస నివారణ అంతర్జాతీయ దినంగా ఐక్యరాజ్యసమితి ప్రకటించడం జరిగింది.ఈ సందర్భంగా మంగళగిరి కార్యాలయంలో వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ సన్నిహితుల నుంచే మహిళలపై హింస ఎక్కువగా జరగడం ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్న విషయమని ఐక్యరాజ్య సమితి పేర్కొనడం జరిగిందన్నారు.నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే-5 నివేదిక ప్రకారం దేశంలోని ప్రతి ముగ్గురు స్త్రీలలో ఒకరు వారి భర్తల నుంచి శారీరక,లైంగిక,హింస ఎదుర్కొంటున్నట్లు వెల్లడైందన్నారు.కుటుంబ హింస,గృహహింస, పనిచేసే చోట లైంగిక వేదింపులు అనేక సవాళ్ళ మధ్య మహిళలు ముందుకు అడుగులు వేస్తున్నారన్నారు.మహిళల చుట్టు ఉన్న ప్రపంచాన్ని కుటుంబం,సమాజం మార్చకుండా మహిళలపై హింసను ఆపలేమన్నారు.స్వాతంత్ర్య భారత దేశంలో ఇప్పటివరకు ఎక్కడ జరిగిన విధంగా మహిళా సాధికారిత దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు.సంక్షేమ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యత,50శాతం రిజర్వేషన్లు అమలు,30లక్షల మందికి ఇళ్ళ పట్టాల పంపిణీ చేయడం జరిగిందన్నారు.చారిత్రాత్మక నిర్ణయాలతో మహిళలకు ఇంటా,బయట కీలకమైన వ్యక్తులుగా సమాజంలో గుర్తింపు వచ్చే విధంగా సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు.దిశా యాప్ ద్వారా అరచేతిలో మహిళలకు రక్షణ వ్యవస ఉధను అందుబాటులో ఉంచడం ఒక గొప్ప ముందుడుగు అన్నారు. ఆపదలో ఉండే మహిళలకు భరోసా ఇవ్వడంతో పాటు,ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దిశ యాప్ ఉపయోగపడుతుందన్నారు. నేరం జరిగిన వారం రోజుల్లో చార్జ్‌షీటు దాఖలు చేయడం,అతి త్వరగా శిక్షలు పడే విధంగా దిశ చట్టం తీసుకురావడం జరిగిందన్నారు.ఆడబిడ్డలను కంటికి రెప్పలా చూసుకునే ప్రతి ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని పేర్కొన్నారు.ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నానికి తోడుగా సమాజం,ప్రతి కుటుంబం, మహిళలకు రక్షణ కవచంగా మారే చైతన్యం రావాలని కోరారు.



## రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### శ్రీవారి దర్శనంలో ఎపి సిఎస్ సమీర్‌శర్మ

**తిరుమల, నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలని, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మ తెలిపారు. ప్రధాన కార్యదర్శి హోదాలో శుక్రవారం ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన సమీర్‌శర్మ దంపతులకు టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న సిఎస్ తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం ఆనందనిలయంలోనికి చేరుకుని దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. 2023 నూతన సంవత్సరం క్యాలండర్లు, డైరీలు బహూకరించారు.

## నిబంధనలు అతిక్రమించిన ఆక్రమణలపై విజిలెన్స్ కొరడా!

### తిరుమలలో దుకాణాల యజమానుల గగ్గోలు

**తిరుమల,నవంబరు 25ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై భక్తులను నమ్ముకుని వ్యాపారాలు సాగిస్తున్న యాజమాన్యం తమకు కేటాయించిన దుకాణాలకు సంబంధించి నిబంధనలు అతిక్రమించి స్థలాలను ఆక్రమించుకున్న వారిపై టిటిడి విజిలెన్స్, రెవెన్యూ అధికారులు కన్నెర్రజేశారు. భక్తులు నడిచివెళ్ళే మార్గాల్లో వ్యాపారాలు చేసుకుంటుండటంతో టిటిడికి అందిన ఫిర్యాదులతో శుక్రవారం ఉదయం టిటిడి విజిలెన్స్ వింగ్ విజిఓ గిరిధర్, విజిఓ బాలిరెడ్డి,ఎస్టేట్ అధికారి, విజిలెన్స్ ఏవి ఎస్ఓలు, విఐలు, ఆర్ఐల ఆధ్వర్యంలో ఒక్కసారిగా తిరుమల ఆలయానికి సమీపంలోని కల్యాణకట్ట, ఎస్వీ షాపింగ్ కాంప్లెక్స్‌ప్రాంతం, డిఎం బిరోడ్డుప్రాంతం, టెలిఫోన్ ఎక్స్చేంజి ప్రాంతాల్లో ఒక్కసారిగా దుకాణాలు ,హోటళ్ళు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల యజమానులు ముందువైపు స్థలాలను, భక్తులు నడిచివెళ్ళే మార్గాన్ని ఆక్రమించుకుని వ్యాపారాలు సాగించుకుంటున్నారు.అంతేగాక ఈ వ్యాపారులు తమకు కేటాయించిన స్థలంకంటే అదనంగా కొంత టిటిడి స్థలాలను ఆక్రమించుకోవడంతో ఈ దాడులు కొనసాగించారు. అయితే తిరుమలలో ఈ తంతు షరా మామూలే అన్నట్లు తయారైందని, మళ్ళీ రాజకీయ నేతల ఒత్తిళ్ళు వస్తే చూసీచూడనట్లు వెళ్ళిపోతారని విమర్శలు గుప్పుమన్నాయి. శుక్రవారం పలు ప్రాంతాల్లో ఆక్రమణలపై దాడులు చేసి అక్కడ ఉన్న పలు రకాల వస్తువులు, టీ దుకాణాల వస్తువులు, హోటళ్ళకు సంబంధించిన వంట వస్తువులు, ఫోటోలు తదితరాలవి టిటిడి గోడౌన్‌కు తరలించారు. తిరుమల అంతటా విజిలెన్స్ దుకాణాల ఆక్రమణలపై దాడులుచేయడంతోవ్యాపారులు గగ్గోలుపెట్టారు.





ఆలయాభివృద్ధి పనులు పరిశీలిస్తున్న దేవదాయ శాఖ స్థపతి

## ఆలయాభివృద్ధికి మొదటి విడతగా రూ.2.70కోట్లు

**ఇంద్రకీలాద్రి, నవంబరు 25, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం అభివృద్ధి పనుల నిమిత్తం 2020 అక్టోబర్ 21న మూల నక్షత్రం రోజున పట్టు వస్త్రాలు సమర్పించిన సమయములో ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వనిధుల నుండి రూ.70కోట్ల రూపాయలను దేవస్థానమునకు మంజూరు చేసి, జీవోఆర్‌టి నెం.7 రెవెన్యూ (ఎండోమెంట్స్-1 డిపార్టుమెంటు తేదీ 2021 ఫిబ్రవరి 7న ఉత్తర్వులు జారీ చేయడం, అందులో భాగంగా మొదటివిడతగా ప్రస్తుతం రూ.2.70కోట్లు సిఎఫ్ఎంఎస్ ద్వారా దేవస్థానమునకు ఇచ్చుట జరిగినదని శుక్రవారం ఆలయ ఇవో దర్బమళ్ల భ్రమరాంబ ఒక ప్రకటన ద్వారా తెలియచేయడం జరిగినది. ఆ క్రమంలో శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయ పున:నిర్మాణ పనులను దేవదాయ శాఖ స్థపతి పరమేశ్వరప్ప పరిశీలించి ఆలయాభివృద్ధి పనులు త్వరిత గతిన పూర్తి చేయవలసినదిగా కాంట్రాక్టరు వారికి సూచనలు చేశారు. కార్యక్రమంలో వీరితో పాటు సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

## విజ్ఞాన గిరిపై దేవస్థానం పరిధిపై సర్వే!

### 30 యేళ్లుగా నివాసమున్నాం: పరిహారాలు ఇప్పించండి
### ఎంఎల్ఏతో చర్చించి న్యాయం చేస్తాం: చైర్మెన్

**శ్రీకాళహస్తి,నవంబరు 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న విజ్ఞాన గిరి (కుమారస్వామి కొండ) పరిసరాల్లో దేవస్థానం భూములు ఎక్కడ వరకు ఉన్నాయి? అక్రమణలు ఎన్ని? అనే అంశంపై శుక్రవారం రెవెన్యూ, మున్సిపల్ అధికారులచే సమగ్ర సర్వే చేపట్టారు. దేవస్థానం భూముల పరిరక్షణలో భాగంగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు శ్రీకాళహస్తి ఆర్‌డిఓను కలిసి సర్వే జరిపించాలని కోరారు. స్పందించిన ఆర్‌డిఓ రామారావు వెంటనే రెవెన్యూ సర్వేయర్‌ను నియమించారు.శుక్రవారం అధికారులతో పాటు ధర్మకర్తల మండలి చైర్మెన్ కూడా పాల్గొన్నారు.

**ఆలయ పవిత్రతకు భంగం:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న విజ్ఞాన గిరి కొండ దిగువన వినాయక స్వామి మండపం ఉంది.అయితే ఇది పురాతనమైనది కాబట్టి కొత్త మండపం నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు.అయితే ఇక్కడ ఆలయ పవిత్రకు భంగం వాటిల్లే విధంగా కొన్ని నిర్మాణాలున్నాయని శ్రీనివాసులు వివరించారు. వాటిని తొలగించుటకు నిర్ణయించారు. శుక్రవారం సర్వేయర్ హరి, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ అనిల్,మున్సిపల్ కమిషనర్ బాలాజి నాయక్, టౌన్ ప్లానింగ్ అధికారి పాల్గొన్నారు. రికార్డుల ప్రకారం విజ్ఞానగిరి స్థలాలు ఎక్కడ వరకు ఉన్నాయనే అంశాన్ని పరిశీలించారు.అయితే ఇక్కడ కొన్ని ఇళ్ళను గుర్తించారు. కానీ వాటికి రెవెన్యూ అదికారులు ఎంజాయ్‌మెంట్ సర్టిపికేట్లు జారి చేసి ఉన్నారు. అయితే కొందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రెవెన్యూ అధికారులు తమకు తాత్కాలిక ఎంజాయ్‌మెంట్ సర్టిఫికేట్లు మంజూరు చేసి ఉన్నారని వివరించారు. దేవుని కోసం అవసరమైతే తాము తమ ఇళ్ళను ఇవ్వటానికి సిద్ధమే అని చైర్మెన్‌కు వివరించారు. అయితే తాము సుమారు 30 సంవత్సరాల నుంచే ఇక్కడే ఉంటూ ఇళ్ళు నిర్మించుకున్నామని నివాసాలు ఉంటున్నామని కాబట్టి ప్రత్యామ్నాయంగా ఇంటి స్థలాలు, పక్కాగృహాలు, నష్టపరిహారాలు కట్టిస్తే తాము ఖాళీ చేయటానికి సిద్ధమే అని తమ అభిప్రాయాలను వివరించారు. దీనిపై చైర్మెన్ వారితో చర్చలు జరుపుతూ ఎవ్వరికి నష్టపరచమని నిరుపేదలను ఆదుకొనుటే శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి లక్ష్యం అని ఆయన దృష్టికి తెచ్చి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు.ఎవరి ఇళ్ల తొలగిస్తామో వారికి న్యాయం చేస్తామన్నారు.

**ప్రస్తుతానికి ఆరు ఇళ్లు అవసరం:** శుక్రవారం జరిపిన సర్వేలో ఆలయ పవిత్రను కాపాడటానికి ఆరు ఇళ్ళు తప్పని సరిగా ప్రస్తుతానికి అవసరమని అధికారులు, పాలకులు గుర్తించారు. వాటిని సేకరించే విధంగా సర్వే చేవట్టారు. అలాగే కుడివైపు ఉన్న షాపింగ్ కాంప్లెక్సు గదులు వారిహద్దుల కన్నా ముందుకు వచ్చి ఉన్నారని ఇక్కడ కళ్యాణ కట్ట నిర్మించనున్న దృష్ట్యా వాటిని కూడా సేకరించాలని సూచించారు. ఆ భవన యజమానులతో చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చర్చించారు.ఇక ప్రస్తుతం అర్జి గేటు వద్ద అడ్డు లేకపోవటంతో కొందరు ఇక్కడ చెత్తా చెదారాలు వేస్తున్నారని అక్కడ గోడ నిర్మాణాన్ని చేపట్టారు. ఇక్కడ గోడను నిర్మించి గ్రిల్స్ ఏర్పాటు చేసి ఆకర్షణీయంగా తీర్చి దిద్దుటకు పనులు చేపట్టారు.మాస్టర్ ప్లాన్‌లో రూ.3కోట్లతో ప్రతిపాదనలు రూపొందించినట్లు వివరించారు.ఈ పరిశీలనల్లో మున్సిపల్ కమిషనర్ బాలాజినాయక్‌తోపాటు ఆలయ సూపరిం టెండెంట్ విజయసారధి, డిఇఇలు మురళీధర్‌రెడ్డి, శ్రీనివాసు లురెడ్డి ఎఇఇలు పవన్, వేణు,సూర్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



విజ్ఞాన గిరి వద్ద దేవస్థానం భూములకు సంబంధించిన సర్వే నిర్వహిస్తున్న దృశ్యం



## వైభవంగా శ్రీవారి పాదాలు ఊరేగింపు

**తిరుమల,నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉన్నటువంటి స్వామివారి బంగారుపాదాలు శుక్రవారం ఉదయం తిరుమల నుంచి తిరుచానూరుకు పంపారు. తిరుచానూరులో జరుగుతున్న శ్రీపద్మావతి అమ్మవారి కార్తీకమాస బ్రహ్మోత్సవాల్లో గరుడసేవరోజు ఈ పాదాలు తిరుమల నుంచి తిరుపతికి పంపుతారు. శుక్రవారం ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు పాదాలను పవిత్రంగా, భక్తితో తిరుచానూరులోని పసుపుమండపం వద్దకు తీసుకెళ్ళి అక్కడ తిరుపతి జెఇఓ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం, అర్చకులు బాబుస్వామికి అందజేశారు.మంగళవాయిద్యాలు, భజనలు, కోలాటాల నడుమ పాదాలను అమ్మవారి ఆలయానికి చేర్చారు.

## బోయవాల్మీకి బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చొద్దు: లోతా

**రాజవొమ్మంగి, నవంబరు 25, ప్రభాతవార్త:** బోయవాల్మీకి బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి ప్రభుత్వ ఏకసభ్య కమిషన్‌ను నియమిస్తూ జి.ఓ నెంబరు 52 జారీచేసిందని దానిని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, వారిని ఎస్టీ జాబితాలో చేర్చవద్దని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు అన్నారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివి జన్ రాజవొమ్మంగి మండల ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్ ఆవరణలో మండల నాయకులు కాళ్ళ రాజబాబు అధ్యక్షతన 5వ మండల మహాసభ జరిగింది. ఈసందరన్భంగా రామారావు మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందిన బోయవాల్మీకి బెంతు ఒరియాలను ఎస్టీలో చేర్చడం వలన గిరిజనులకు తీవ్ర నష్టం జరుగు తుందన్నారు. నాన్‌షెడ్యూల్ ఏరియా గ్రామాలను 5వషెడ్యూల్ ఏరియాలో చేర్చాలన్నారు. జీ.వో నెంబరు 3కి చట్టభద్రత కల్పించాలన్నారు. మోడీ ప్రభుత్వం జాతీయ అటవీ సంరక్షణ సవరణ బిల్లు 22 రూపొందించిందని, అడవులను డి గ్రేడ్ చేస్తూ కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టే విధంగా పీసా అటవీ హక్కుల చట్టాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్నట్లు రామారావు ఆరోపించారు. మండల గిరిజన సంఘం నూతన కమిటీ ఎన్నిక జరిగింది. మండల అధ్యక్షులుగా కుంజం జగ న్నాథం, కార్యదర్శులుగా కోండ్ల సూరిబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పాండవుల సత్య నారాయణ, జర్తా లక్ష్మి, సహాయ కార్యదర్శిగా జర్తా రాజబాబు, ట్రెజరర్‌గా గూడెం మల్లిఖార్జునరావు, మరో ఎనిమిది మంది కమిటీ ఎన్నిక కావడం జరిగింది.



రాజవొమ్మంగిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోతా రామారావు



## విజయసాయిరెడ్డి చరవాణి దొరకాలని వేడుకున్నా

### టిడిపి నేత అయ్యన్నపాత్రుడు

**తిరుమల,నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో దుర్మార్గుడి పాలన నుంచి రాష్ట్రప్రజలను కాపాడమని, వైసిపి నాయకుడు, రాజ్యసభసభ్యుడు విజయసాయిరెడ్డి చరవాణి దొంగతనం జరిగినది మళ్ళీ దొరికేలా చూడుస్వామి అంటూ ప్రార్థించానని టిడిపి నేత, మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. తిరుమలలో ఏడుకొండల వెంకన్నను రెండే కోరికలు కోరుకున్నానని చెప్పారు. ఢిల్లీ లిక్కర్‌స్కాంలో,విశాఖ భూదోపిడీకి సంబంధించిన ఆధారాలున్న విజయసాయిరెడ్డి విలువైన చరవాణి దారపోయిందని పోలీసులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఆ ఫోన్‌దొరకాలని వేడుకున్నానన్నారు. ఆ ఫోన్ దొరికి ఆధారాలు లభిస్తే దోచిన సొమ్ము అంతా జప్తు అవుతుందని, తిరిగి మళ్ళీ ప్రజలకే ఆ డబ్బు వస్తుంది కాబట్టి ఆ ఫోన్ త్వరగా దొరకాలని స్వామివారిని వేడుకున్నానన్నారు. తిరుమలకు వచ్చిన అయ్యన్నపాత్రుడు కుటుంబం శుక్రవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలందజేశారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు

## సమర్థవంతమైన గ్రంథాలయ సేవలను పాఠకులకు అందించాలి

### రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు

**మంగళగిరి, నవంబరు 25, ప్రభాతవార్త :** రాష్ట్రంలో సమీకృత,సమగ్ర మరియు సమర్ధవంతమైన గ్రంథాలయ సేవలను పాఠకులకు అందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గ్రంథాలయ వ్యవస్థను పటిష్ట పరచడానికి విప్లవాత్మకమైన కార్యక్రమాలను అమలు చేస్తున్నారని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు తెలిపారు. శుక్రవారం మంగళగిరిలోని గ్రంథాలయ పరిషత్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరి రావు,పౌరగ్రంథాలయ శాఖ సంచాలకులు డాక్టర్ ఎం.ఆర్.ప్రసన్న కుమార్‌తోకలసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మందపాటి శేషగిరిరావు మాట్లాడుతూ సంస్కార వంతమైన జీవితానికి పుస్తక పఠనం చాలా ముఖ్యమని, రాష్ట్రవ్యాప్తంగా పౌరగ్రంథాలయాల్లో పాఠకులకు మెరుగైన సేవలు అందించేలా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటున్నా మన్నారు.గత ప్రభుత్వాల కాలంలో గ్రంథాలయ వ్యవస్థ పూర్తిగా నిర్లక్ష్యంకు గురైందని,గ్రంథాలయాల సెస్ నిధులను సైతం వేరే శాఖలకు మళ్ళించారన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అట్టడుగు వర్గాలకు ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యను అందించడానికి విద్యారంగంలో సమూల మార్పులు చేస్తున్న విధంగా గ్రామస్థాయిలో గ్రంథాలయ వ్యవస్థను అందుబాటులోనికి తీసుకురావడానికి రాష్ట్రవ్యాప్తంగా 10960డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటుకు శ్రీకారం చుట్టి సమాజ అభ్యుదయానికి కృషిచేస్తున్నారన్నారు.పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న వారికి అవసరమైన పుస్తకాలను గ్రంథాయాల్లో అందుబాటులో ఉంచడంతోపాటు,లైబ్రరీలను డిజిటలైజేషన్, ఇంటర్నెట్ సౌకర్యాలతో తీర్చిదిద్దటం జరుగుతుందన్నారు.రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న వెంటనే గ్రంథాలయాల్లో పుస్తకాలు కొనుగోలుకు రూ.15.56కోట్లు మంజూరు చేయించడం జరిగిందని,వీటిలో ఇప్పటివరకు రూ.10కోట్లతో పుస్తకాలను కొనుగోలు చేసి గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.ఇటీవల 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నవంబర్ 14వ తేది నుంచి 20వరకు అన్నీ పౌరగ్రంథాలయాల్లో ఘనంగా నిర్వహించామని,వారోత్సవాలను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ రాష్ట్రస్థాయిలో ప్రారంభించా మన్నారు. వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయాల్లో నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో 2,50,980మంది విద్యార్థులు పాల్గొన్నారని నూతనంగా 8410మంది గ్రంథాలయ సభ్యత్వం తీసుకున్నారన్నారు. రాష్ట్రపౌర గ్రంథాలయాల శాఖ సంచాలకులు డాక్టర్ ఎం.ఆర్. ప్రసన్నకుమార్ మాట్లాడుతూ అన్ని జిల్లా కేంద్ర గ్రంధా లయాలకు బ్రిటిష్ లైబ్రరీ వంటి డిజిటల్ లైబ్రరీ యాప్ లు, వెబ్‌సైట్‌లను గ్రంథాలయ సభ్యత్వం ఉన్న చదువ రులకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. పాఠశాల విద్యార్థులకు పఠనాశక్తి పెంపొందించేందుకు గ్రంథాలయానికి 3కిమీ పరిధిలో ఉన్న పాఠశాల్లోని విద్యార్థులను గ్రంథాలయానికి మ్యాపింగ్ చేసి వారికి సభ్యత్వం అందిస్తున్నామన్నారు. సమావేశంలో రాష్ట్ర పౌర గ్రంథాలయాల శాఖ ఉప సంచాలకులు పీర్ అహ్మద్,సహాయ సంచాలకులు దీక్షితులు,శర్మ,గ్రేడ్ గ్రంధపాలకులు కె.నాగరాజు పాల్గొన్నారు.

**VIJAYAWADA MUNICIPAL CORPORATION (VMC)**

'E' Procurement Notice No.41/VMC/CDB/2022-23 Dt.25-11-2022

1. Manufacture, Supply, Delivery and Erection of Mechanical escalator Screen across.Drain Reside Hill in Nehru Road Circle-1 area(RFP)
2. Dismantling of G+1 DSMC High school in Circle-1 area (Tender cum auction)(3 Days)
3. Engaged of hire vehicles(Box Tenders) **Est. Rs.3.50 Lakhs,** Disposal of old unused scrap materials (e-auction) download from KONUGOLU website **Est. Rs.11.56 Lakhs** (7 Days)
4. Layout works, water fountain, Greenery work, End to End paver blocks(30 works) **Est. Rs.2525.04 Lakhs** (7 Days)
5. GGMP works, drain walls(86 works) **Est. Rs.1388.74 Lakhs (3 Days)**
6. Open Gym equipments, Toilets, roads, UGD, Cremation shelter, pump sets, tractor, Ape Auto of BS(23 works) **Est. Rs.229.59 Lakhs (7 Days)**
7. UGD, Roads. Repairs, steps, culvert, storm water drain, Retaining wall, etc. (83 works) **Est.Rs.1885.40 Lakhs (14 days)**

| | |
|---|---|
| Download/Receipt of tenders for S.L.No.1 | 28.11.2022 to 12.12.2022 |
| Download/Receipt of tenders for S.L.No.2 | 28.11.2022 to 01.12.2022 |
| Download/Receipt of tenders for S.L.No.3 & 4 | 28.11.2022 to 05.12.2022 |
| Download/Receipt of tenders for S.L.No.5 | 29.11.2022 to 02.12.2022 |
| Download/Receipt of tenders for S.L.No.6 | 29.11.2022 to 06.12.2022 |
| Download/Receipt of tenders for S.L.No.7 | 30.11.2022 to 14.12.2022 |

For S.L.No.1 RFP visit site *http://vmc.ap.gov.in/search* Tenders Any addendum/corrigendum/bid clarifications/ time extension shall be issued on website only. No spare press notification shall be issued.
All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen@*www.tenderapeprocurement.gov.in*

Sd/- For COMMISSIONER

వార్త

అన్ని బాధలను అంతం చేసేది యోగ.
నియమబద్ధమైన ఆహారం, అలవాట్లు
గలవారే యోగ విద్యను ఆర్జించగలరు.

-భగవాన్ శ్రీ కృష్ణ

# అమలుకాని చట్టాలెందుకు?

చేసింది చెప్పుకోవడం సులభం. కాని చెప్పింది చేయడం మాత్రం ఎంతో కష్టతరం. అలా హామీఇచ్చి ఆ తర్వాత మాట మార్చిన నేతలెందరో కాలగర్భంలో కలిసిపోయారు. అందుకే మాట ఇచ్చేముందు అన్ని కోణాల్లో ఆలోచించి ఆచరణయోగ్యమా? కాదా?అందుకు తగిన వనరులు ఉన్నాయా? తదితర అంశాలు అన్నీ పరిశీలించుకుని మాట ఇవ్వాలి. అందులో కీలక పదవుల్లో ఉన్నవారు, అధికారంలో ఉన్న పెద్దలు మరింత లోతుగా ఆలోచించి మాట ఇవ్వాలి. ఆ తర్వాత ఎంత కష్టమైనా అమలు చేయాలి. వ్యక్తుల విషయంలోనే కాదు, ప్రభుత్వాలైనా దీనిని పాటిస్తే విశ్వసనీయత పెరుగుతుంది. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన విషయంలో పాలకులు మాటలను నిలబెట్టుకోలేకపోతున్నారు. చట్టాలమీద చట్టాలు చేస్తున్నారు. అధికారుల మీద అధికారులను నియమిస్తున్నారు. ఆశించిన మేరకు ప్రయోజనాలు చేకూరడం లేదు. ఇందుకు ప్రధాన కారణం అమలులో త్రికరణశుద్ధిలేకపోవడం అనేది వాస్తవం. చట్టాలు చేసేటప్పుడు, నిబంధనలను విధించేటప్పుడు ఉన్నశ్రద్ధ ఆచరణకు వచ్చేసరికి ఉండటం లేదు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఎన్ని చట్టాలు చేశారో, మరెన్ని నిబంధనలు విధించారో లెక్కకే అందదు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన విషయంలో తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తున్నారని చెప్పకతప్పదు. ఫలితంగా ఆటపాటలు, చదువుసంధ్యలతో ఆనందంగా గడపాల్సిన కోట్లాది మంది బాలలజీవితాలు కళ్లముందే బుగ్గిపాలవుతున్నాయి. పాలకుల చట్టాలు, మాటలు హామీలు నీటిమూటలవుతున్నాయి. పాత చట్టాలకు మరింత పదునుపెట్టి కొత్త చట్టాలను తీసుకువచ్చామని ఎన్నిసార్లు ప్రకటించుకున్నా శతకోటి దరిద్ర్యాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఏదోఒక మార్గంలో, ఏదోఒక రూపంలో ఈ వ్యవస్థ కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా కరోనా రక్కసి విజృంభించిన తర్వాత భారతదేశంలో అదనంగా కోటిమందికిపైగా బాలబాలికలు ఈ కూపంలోకి నెట్టబడ్డారని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన ప్పటి నుండి అప్పటి ప్రధాని జవహార్‌లాల్‌నెహ్రూ నుంచి నేటి ప్రధాని నరేంద్రమోడీవరకు, రాష్ట్రపతులు సర్వేపల్లి రాధాకృష్ణన్, బాబురాజేంద్రప్రసాద్, అబ్దుల్‌కలాం తదితర పెద్దలందరూ బాలలపట్ల అత్యంత ప్రేమాభిమానాలు చూపినవారే. ఈ బాలలే భావిభారత పౌరులని, వారి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆశించినవారు ఎన్నో కార్యక్రమాలు, మరెన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రోత్సహించినవారే. మన రాజ్యాంగ నిర్మాతలు కూడా బాలకార్మికుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. రాజ్యాంగంలోని 24వ అధికరణ బాలకార్మిక వ్యవస్థను సమూలంగా వ్యతిరేకిస్తున్నది. రాజ్యాంగంలోని 39(ఇ) అధికరణ కూడా ఇదే విషయాన్ని స్పష్టంగా పేర్కొంటున్నది. లేతవయసులో ఉన్న పిల్లలను వారి వయసుకు మించిన పనిలో పెట్టకూడదని రాజ్యాంగ నిబంధనలు ఘోషిస్తున్నాయి. తల్లిదండ్రులు కూడా తమ ఆర్థిక అవసరాల నిమిత్తం పిల్లలను వయసుకు మించిన భారం పనుల్లో నియమించరాదని రాజ్యాంగం స్పష్టంచేస్తున్నది. రాజ్యాంగ నిర్దేశాలు, చట్టాలున్నా అంతగా ఫలితం లేకపోవడంతో 1986లో పదమూడు వృత్తులకు సంబంధించి యాభైఏడు రకాల పనులు చిన్నపిల్లలతో చేయించకూడదని మరోచట్టాన్ని తీసుకువచ్చారు. ఈ చట్టం ప్రకారం బాలకార్మికులను పనిలో నియమించుకున్నవారిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. అయినా ఆశించిన ప్రయోజనం చేకూరలేదు. 1994లో ఆందోళనచెందిన కేంద్ర పాలకులు పటిష్టమైన చర్యలకు ఆదేశాలు ఇచ్చారు. 2000 నాటికి బాలకార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలిస్తామని అధికారికంగా ప్రకటించుకున్నారు. అవి కూడా కాగితాలకే పరిమితమయ్యాయి. ఉన్న చట్టాలతో బాలకార్మికుల నిషేధాన్ని పటిష్టంగా అమలు చేయడం సాధ్యంకాదని భావించి 2006అక్టోబరు పదిన మరో చట్టాన్ని తీసుకువచ్చారు. దేశవ్యాప్తంగా ఇళ్లల్లో పనిచేసే కోట్లాదిమంది బాలకార్మికుల భవిష్యత్‌కు భరోసా కల్పించి, వారికి అక్షరాలు నేర్పించి చైతన్యవంతులను చేయాలనే దిశలో నడుం బిగించారు. అలాగే బాలలను పనులలో నియమించుకునే వారిపై క్రిమినల్ కేసులు పెట్టి జరిమానాలతోపాటు జైలుశిక్ష విధించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. పెద్ద ఎత్తున దాడులు జరిగాయి. తెలుగు రాష్ట్రాల్లోనూ వేలాది మంది బాలకార్మికులకు విముక్తి కలిగించారు. ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడ వెట్టిచాకిరిలో మగ్గిపోతున్న బాలలను ఎందరినో బయటకు తీసుకువచ్చి వారివారి రాష్ట్రాలకు పంపారు. ఇందులో పోలీసులు కూడా ఎంతో కృషిచేశారు. కానీ అలావెళ్లిన వారు తిరిగి పాతపనులలోకే ఏదో మార్గం ద్వారా చేరిపోతున్నారు. ఒక్క విషయం పెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి. లేతవయసులో చదువు సంధ్యలతో ఆడుతూపాడుతూ కళ్లముందు ఉండాల్సిన పిల్లలు ఎక్కడో కన్పించని ప్రాంతాలకు పనికోసం పంపుతున్న ఆ తల్లిదండ్రులు ఎంతటి మానసికక్షోభకు గురవుతున్నారో విజ్ఞతతో ఆలోచించాలి. పేగుతెంచుకొని పుట్టిన కన్నబిడ్డలను పదిరాళ్లకోసం పరాయిపంచకు పంపడానికి కారణం కేవలం వారి ఆర్థిక పరిస్థితేననేది కాదనలేని వాస్తవం. ఆకోణంలో ఆలోచిస్తే కొంతమేరకైనా సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. అంతేకానీ మూలాలను వదిలిపెట్టి చట్టాలు తెచ్చుకున్నాం, అమలు చేస్తున్నామని చెప్పుకుంటుంటే మనలను మనం మోసం చేసుకోవడమే.

చాలా మంది యువకులు యుద్ధం గురించి చాలా గొప్పగా ఆలోచిస్తారు. కానీ నిజానికి అదొక నరకం.



జనరల్ విలియం షెర్మన్

యువతను మోసగించడం తేలిక. ఎందుకంటే వారు తొందరగా ఆశలు పెంచుకొని, భ్రమలో పడిపోతారు.



అరిస్టాటిల్

## ప్రజావాక్కు

### ఎన్నికల కమిషన్ స్వతంత్రత

ఎన్నికల కమిషనర్ పదవులు భర్తీ చేయడానికి కొలీజియం తరహావ్యవస్థ ఉండాలంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ కొనసాగిస్తూ సుప్రీంకోర్టుచేస్తున్న కీలకవ్యాఖ్యలు ఎంతో ప్రాధాన్యత గలవి. ఈతరహా ప్రతిపాదన గతంలో లా కమిషన్ చేసినప్పటికీ, నేడు న్యాయస్థానం పరిశీలిస్తున్న సందర్భంగా ఎన్నికల కమిషన్ పనితీరుపై చర్చలు సాగుతున్నాయి. ఎన్నికల కమిషనర్‌గా తమకు తలాడించే వ్యక్తులను ఎంపిక చేయడంతో పాటు వారిని ఎక్కువ కాలం పదవిలో కొనసాగే వీల్లేకుండా ప్రభుత్వం తీసుకునే జాగ్రత్త వల్ల ఆ రాజ్యాంగ సంస్థ పనితీరు దెబ్బతింటున్నట్లు సుప్రీంకోర్టువ్యాఖ్యానించింది. కాబట్టి సుప్రీం కోర్టు జడ్జి కూడా ఎంపిక ప్రక్రియలో వుంటే బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తం చేసింది. అయితే పూర్వ ఎన్నికల అధికారి శేషన్ తరహా ముక్కుసూటి అధికారులు ఆ స్థానంలో ఉంటే మంచిదని చెప్పడం అంత బాగా లేదు.

- జి.శంకరరావు, పార్వతీపురం

### చౌకబారు విమర్శలు తగదు

రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రతిపక్ష నేతపై అసత్య చౌకబారు విమర్శలు చేయడం సరికాదు. పార్టీ సమావేశంలో ఏమి మాట్లాడినా అది వేరే విషయం. ప్రభుత్వాధికారులు ప్రభుత్వకార్యక్రమాల్లో పాల్గొంటున్న సందర్భంలో అభివృద్ధి గురించిచెప్పాలి. కానీ రాజకీయ, వ్యర్థ ప్రేలాపనలు చేయకూడదు. మామకు వెన్నుపోటు అంటూ పాత చింతకాయపచ్చడిలా వ్యాఖ్యానించారు. అసలుఅది వెన్నుపోటు కాదు. తిరుగుబాటు. ఆ రోజు జరిగిన తిరుగుబాటును అన్ని రాజ్యాంగ వ్యవస్థలుగుర్తించాయి. ధృవీకరించాయి. ఇంకా వెన్నుపోటు అనడం పసలేని విమర్శ అవుతుంది.

-జి.రామకృష్ణ, ముసాబాద, కృష్ణాజిల్లా

### మాటలే కానీ చేతలు లేవు

ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌అవినీతి అక్రమాలపై ప్రసంగాలు ఆ పార్టీపై అనేక విమర్శలు చేస్తుంటుంది. బిజెపి ప్రతిపక్షాలు ప్రభుత్వాలను కూడా అదేవిధంగా విమర్శిస్తుంటుంది. ఆపార్టీ అగ్రనాయకులు అందుకోసమే తరచూ రాష్ట్రాలలోపర్యటిస్తుంటారు. అయితే ధరలను తగ్గించలేని, నల్లధనాన్ని వెనక్కి రప్పించలేని పేదల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమచేయలేని, రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వలేని రైతుల ఆదాయం రెట్టింపు చేయలేని, ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటి నెరవేర్చలేని బిజెపి నాయకులకిప్రతిపక్ష పార్టీలకు చెందిన ప్రభుత్వాలను విమర్శించే హక్కు ఉంటుందా?

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### పెరుగుతున్న కాలుష్యనగరాలు

ప్రపంచవ్యాప్తంగా అత్యంత కాలుష్యనగరాలుగా పేరుపడిన మొదటి వంద నగరాలలో ఢిల్లీ, పూణె, అహ్మదాబాద్, హైదరాబాద్‌తోసహా అయిదు నగరాలు స్థానం సంపాదించుకొని బోలెడంత అప్రతిష్ట మూటగట్టుకున్నాయి. ఒకప్పుడు పచ్చని పంట పొలాలతో కళకళలాడుతుండే గ్రామాలకు నేడు పరిశ్రమలే ప్రధాన కాలుష్యకారకాలుగా మారాయి. ఏళ్లతరబడిగా పరిశ్రమలు వెదజల్లే వాయు, రసాయనిక కాలుష్యంతో ప్రజలకు అంతుచిక్కని వ్యాధులు పుట్టుకొస్తున్నాయి. అభివృద్ధి అనే ముసుగులో జరుగుతున్న పర్యావరణ విధ్వంసం దీనికి తోడవుతున్నది. ప్రాణాంతకమైన రసాయన వ్యర్థాలు భూమిమీద పచ్చటి పంట పొలాలను, చెరువులను, కుంటలను, గాలిని కలుషితం చేస్తున్నా, ప్రజల ఉసురు తీస్తున్నా పరిశ్రమల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడంలో నియంత్రణా వ్యవస్థలు విఫలమవుతున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### చారిత్రక కట్టడాలను కాపాడుకుందాం

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో మన పూర్వీకులు నిర్మించిన అపురూప, చారిత్రక కట్టడాలు శిథిలావస్థకు చేరువలో ఉన్నాయి. అనేక కోటలు, బురుజులు కాలగమనమున కూలిపోతున్నాయి. కరీంనగర్‌లోని ఎలగందుల ఖిల్లా, వరంగల్‌లో రాతి స్తంభాలు, రామప్ప వేయిస్తంభాల గుడి ఇలా ఎన్నో అపురూప శిల్పకళాసంపద భవిష్యత్‌లో కనుమరుగు అవుతుందని భావన కలుగుతుంది. బహుజనుల రాజ్యాధికారం కోసం ఉద్యమించిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయిపాపన్న నిర్మించిన చారిత్రక కట్టడాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చారిత్రాత్మక, సుందరమైన కట్టడాలను కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఎంతగానో ఉంది. తక్షణమే శిథిలావస్థకి చేరుకున్న పురాతన కట్టడాలను గుర్తించి మరమ్మతు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ప్రమోషన్లు కల్పించాలి

కొన్ని శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రమోషన్ కొరకు ఏళ్లతరబడి ఎదురు చూడవలసినపరిస్థితి ఏర్పడినది. అన్ని అర్హతలుఉండి ప్రమోషన్‌అనేది చాలామందికి అందని ద్రాక్షగా మారింది. చాలామంది ఒకే పోస్టులోనే ఎక్కువ సంవత్సరాలు ఉండిపోతున్నారు. కొద్దిమంది అదేపోస్టులో రిటైర్డ్ కూడా అయిపోతున్నారు. ఇలాంటి ఉద్యోగులను ఎరవేయడానికి, మేము అధికారంలోకి రాగానే మీకు ప్రమోషన్‌లు ఇస్తామని వాగ్దానాలు చేస్తున్నారు. తీరా అధికారంలోకి వచ్చాక ఆ వాగ్దానాలు నీటిమూటలు అయిపోతున్నాయి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

# ఇంకెన్నాళ్లీ కష్టాల 'సాగు'

**వ్యవసాయంకాక మరేదైనా జీవన విధానం ఎన్నుకోగలిగినా, లభించినా చిన్న, పెద్ద అనే తేడా లేకుండా అధికశాతం రైతులు వ్యవసాయాన్ని విడిచిపెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. మొత్తం మీద వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉన్నదనేది కాదనలేని వాస్తవం. ఇంకొకపక్క కలుషితమైన గ్రామీణ రాజకీయాలు ఈర్ష్యాద్వేషాలు ఫలితంగా అనేక గ్రామాల్లో గ్రామీణులు ప్రశాంతంగా బతకలేకపోతున్నారు. ఆటుపోట్ల మధ్యవందలాది మంది బలైపోతున్నారు. వలసలు పెరిగిపోతున్నాయి. సకాలంలో సరైన పెట్టుబడిపెట్టి ఫలితం పొందలేక రుణభారంతో కృంగిపోతూ మరొకసారి ప్రకృతి పర్యావరణం వల్ల నష్టపోతూ అప్పుపుట్టక, ఇల్లుగడవక, ఎన్ని లక్షల కుటుంబాలు హృదయవేదనతో ఆత్మను చంపుకొని అవమానాలు భరిస్తూ జీవచ్ఛవంలా బతుకువెళ్లదీస్తున్నాయో చెప్పలేం.**

దామెర్ల సాయిబాబ

ఎవరి గోల వారికి ఆనందం అంటారు. మొన్నటివరకు మునుగోడు ఉప ఎన్నిక, ఆ తర్వాత దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల శాసనసభలకు జరుగుతున్న ఎన్నికలు, రాబోయే సాధారణ ఎన్నికలకు వ్యూహప్రతివ్యూహాలు, ఎత్తులు పైఎత్తులు, ఇంకొకపక్క ప్రత్యర్థులను ఇరకాటంలో పెట్టేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సిబిఐ, ఐటి, తదితర కేంద్ర దర్యాప్తు సంస్థలు, మరోవైపు రాష్ట్రాల ఆధీనంలోని ఎసిబి, సిఐడి, సిట్‌ల దర్యాప్తులతో రాజకీయ పార్టీల నేతలు మునిగితేలుతుంటే సామాన్యుడు అనేక సమస్యలతో అతలాకుతలం అవుతున్నా పట్టించుకోకపోవడం అత్యంత దురదృష్టకరం. ఢిల్లీనుండి గల్లీ వరకు ఈ దాడులపైనే చర్చోపచర్చలు జరుగుతున్నాయి. దేశంలో కానీ రాష్ట్రాల్లో కానీ ఇక ఏ సమస్యలు లేనట్లు అందరి దృష్టి వీటిపైనే కేంద్రీకృతమైంది. వాస్తవంగా చూస్తే దేశం అనేక గడ్డు సమస్యలను ఎదుర్కొంటున్నది. కరోనా రక్కసి సృష్టించిన బీభత్సం నుండి ఇంకా సామాన్యుడు కోలుకోలేదు. ఆరోగ్యపరంగా దేశవ్యాప్తంగా కోట్లాదిమంది ఇంకా ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్నదనే ఆందోళన కలుగుతున్నది. కరోనా సమయంలో అంతట క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొని నిలబడ్డ వ్యవసాయరంగం గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటున్నది. వ్యవసాయరంగం రోజురోజుకు కుదేలైపోతుండడం పట్ల ఆందోళన వ్యక్తమవుతున్నది. అన్నదాతల పరిస్థితి రానురాను ఆందోళనకరంగా తయారౌతున్నది. రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని, ఎన్నికల ప్రణాళికల్లో స్పష్టమైన విధానాలు ప్రకటించిన పార్టీల నాయకులు అధికారంలోకి రావడానికి వాటిని మరిచిపోవడం ఆనవాయితీగా మారిపోతున్నది. ఎన్నికల ముందు చెప్తున్న మాటలు చేస్తున్న వాగ్దానాలు, పదవిలోకి వచ్చిన తర్వాత పట్టించుకోరనే విషయం కూడా రైతులకు పూర్తిగా తెలుసు. గత ఏడున్నర దశాబ్దాలుగా ఈ తంతు జరుగుతూనే ఉంది. తమను అలా ఎవరు ఎంతకాలం మోసంచేసినా, తమలోతాము కుమిలిపోవడం తప్ప అన్నదాతలు నోరు విప్పరు. బాధ కలిగినప్పుడు ఏడిస్తే కొంత ఉపశమనం లభిస్తుందంటారు. అందుకే ఎవరైనా చనిపోయినప్పుడు వారి ఆత్మీయులు ఏడుస్తుంటే ఆపకుండా ఏడవనిస్తారు. దీంతో వారికి కొంత బాధ, భారం తగ్గినట్లు భావం కలిగి ఊరట చెందుతారు. అలాగే కొన్ని సందర్భాల్లో బాధ, నష్టం కలిగించిన వారిపై ఆగ్రహం కట్టలు తెంచుకుంటుంది. వారిని కొట్టడంతోనో, తిట్టడంతోనో, లేక వారికి రెట్టింపు నష్టం చేయడంతోనో కొందరు సంతృప్తిచెందడం పరిపాటి. అలాంటి వారిపై చర్యలు తీసుకోలేని నిస్సహాయ స్థితిలో ఉన్నప్పుడు మళ్లీ రోదనే శరణ్యం. ఏడుపుల ద్వారా తాత్కాలిక ఉపశమనం పొందినా, సమస్య పరిష్కారం మాత్రం కనుచూపు మేరలో కన్పించదు. అలాంటి పరిస్థితుల్లోనే గత్యంతరం లేక ఆత్మహత్యలవైపు మొగ్గుచూపుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశం మొత్తం మీద రైతుల పరిస్థితి ఇలానే ఉంది. ప్రకృతిపెట్టే ఇక్కట్లు కొన్ని అయితే తోటి మానవుడు పెడుతున్న బాధలు మరికొన్ని. ప్రకృతి సిద్ధంగా వస్తున్న ఇబ్బందులు ఎదుర్కొనడానికి మానవుడు మానసికంగా కొంతమేరకు సిద్ధమవుతుంటాడు. అందులో భాగంగానే తుఫాన్ బీభత్సాలు, కరవు, కాటకాలతో వచ్చే బాధను మోయగలుగుతున్నారు. కానీ తమకు సేవ చేస్తామంటూ తోటి మనుషులు చేస్తున్న మోసాలను భరించలేకపోతున్నారు. అలాగని వారిని ఎదిరించి నిలదీయలేకపోతున్నారు. అందుకే దుఃఖించడం నేర్చుకుంటే సరిపోతుందనే భావనతో ఎంతో అనుభవంతో మన పెద్దలు ముందుచూపుతో చెప్పి ఉండవచ్చు. రైతుల కష్టాలు విత్తే దగ్గర నుంచి ఆరంభమై విక్రయించేవరకు కొనసాగుతూనే ఉన్నాయి. నకిలీ, నాసిరకం విత్తనాలతో మోసపోయి, పెట్టిన పెట్టుబడి సర్వంకోల్పోయినప్పుడు ఆగ్రహావేశాలు ఆపుకోలేక బాధ్యులైన వారిని నిలదీస్తే దాడి చేయడానికి వచ్చారని కేసులు పెట్టి పోలీసులకు పట్టిస్తారనే భయంతో ఏమీ చేయలేని నిస్సహాయస్థితిలో మౌనరోదనకు గురవుతున్నారు. ఇందుకు ఎన్నో సంఘటనలు ఉదహరించవచ్చు. గతంలో ఎన్నోవ్యయప్రయాసలకు ఓర్చి పండించిన పంట ఇంటికి చేరుకోగానే హమ్మయ్య అంటూ ఊపిరిపీల్చుకునే రైతన్నలకు ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. పండించిన పంటలు మార్కెట్‌కు వచ్చి ధర నిర్ణయమై డబ్బులు చేతికి వచ్చేంతవరకు టెన్షన్‌లోనే బతుకుతున్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి తెలంగాణలో వరికోతలు దాదాపు పూర్తయిపోతున్నాయి. వరిధాన్యం ఊహించని రీతిలో దిగుబడులు వచ్చాయి. ఇది కొంతవరకు ఆశాజనకంగా ఉన్నా ఆ ధాన్యం అమ్ముకోవడం కష్టసాధ్యమవుతున్నది. బస్తాలు లేవని కొంతకాలం, హమాలీల కొరత ఉన్నదని మరికొంతకాలం, ట్రాన్స్‌పోర్టు ఇబ్బందులని ఇలా ఏదోఒకసాకు చెబుతూ కాలయాపన చేస్తున్నారు. ఇక డబ్బులు ఎప్పుడిస్తారో తెలియదు. ఈధాన్యం అమ్ముకొని, మళ్లీ రబీసాగుకు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. ఖరీఫ్ ధాన్యం ఇంకా అమ్ముకోలేని పరిస్థితిలో ఉంటే రబీ సాగుకు పెట్టుబడి ఎలా తేవాలో వారికి అర్థం కావడం లేదు. కొనుగోళ్లలో జరుగుతున్న మోసాలు అన్నీఇన్నీకావు. రాత్రివేళల్లో భరించలేని చలిలో, వరి ధాన్యం కుప్పల మీదనే కాపలా కాసుకుంటున్నారు. ఒకటి, రెండు రోజులు కాదు. వారాల తరబడి కళ్లాల్లోనే ఉండాల్సి వస్తున్నది. కుప్పల మీదనే ప్రాణాలు వదిలిన అన్నదాతలుఎందరో ఉన్నారు. నెల్లూరు జిల్లాలో రైతులు విలేకర్ల సమావేశం పెట్టి దళారులు తమవద్ద కొన్న ధాన్యానికి డబ్బు చెల్లించడం లేదని, పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇదంతా ఒక ఎత్తైతే ఇటీవల పెరిగిన కూలీల సమస్య రైతులను కృంగదీస్తున్నది. గ్రామీణఉపాధి హామీ పథకం ఏమేరకు ఉపయోగపడిందో కానీ వ్యవసాయాన్ని మాత్రం తీవ్రసంక్షోభంలోకి నెట్టివేసింది. కూలీలు దొరక్కపోయినా, దొరికినా రెట్టింపు ధరలకు డిమాండ్ చేసినా ఏమీచేయలేని దయనీయ పరిస్థితి. ఇలా అన్నివైపుల నుంచి బాధలు ఎక్కువైతేతమలో తాము కుమిలిపోతున్నారు. చివరకు ఆనాటి పెద్దలు చెప్పిన ఏడుపులు కూడా వారికి ఉపశమనం కలిగించలేకపోతున్నాయి. ఏ రైతు వ్యవసాయంతో సంపూర్ణ, సంతృప్తితో లేడు. వ్యవసాయమే ఏకైక జీవనాధారంగా బతుకుతున్న రైతులు రోజురోజుకు చితికిపోతున్నారు. అయితే వ్యవసాయంతోపాటు మరో చిన్న ఉద్యోగమో, వ్యాపారమో చేస్తున్న కుటుంబాలు మాత్రం ఈనాడు పల్లెసీమల్లో కొంతవరకు ఆర్థిక స్థిరత్వంతో ఉన్నారు. వ్యవసాయం కాక, మరేదైనా జీవన విధానం ఎన్నుకోగలిగినా, లభించినాచిన్న, పెద్ద అనే తేడా లేకుండా అధికశాతం రైతులు వ్యవసాయాన్ని విడిచిపెట్టడానికి సిద్ధంగా ఉన్నారు. మొత్తం మీద వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో ఉన్నదనేది కాదన లేని వాస్తవం. ఇంకొకపక్క కలుషితమైన గ్రామీణ రాజకీయాలు ఈర్ష్యాద్వేషాలు ఫలితంగా అనేక గ్రామాల్లో గ్రామీణులు ప్రశాంతంగా బతకలేకపోతున్నారు. ఆటుపోట్ల మధ్యవందలాది మంది బలైపోతున్నారు. వలసలు పెరిగిపోతున్నాయి. సకాలంలో సరైన పెట్టుబడిపెట్టి ఫలితం పొందలేక రుణభారంతో కృంగిపోతూ మరొకసారి ప్రకృతి పర్యావరణం వల్ల నష్టపోతూ అప్పుపుట్టక, ఇల్లుగడవక, ఎన్ని లక్షల కుటుంబాలు హృదయవేదనతో ఆత్మను చంపుకొని అవమానాలు భరిస్తూ జీవచ్ఛవంలా బతుకువెళ్లదీస్తున్నాయో చెప్పలేం. యేడాది పొడుగునా కుటుంబానికి అయ్యే అన్ని ఖర్చులు వ్యవసాయం మీదనే రాబట్టుకోవడం కష్టసాధ్యమవుతున్నది. పిల్లల చదువులు, మందులు, బట్టలు, తదితర అన్ని ఖర్చులకు రైతులు వ్యవసాయం మీదనే ఆధారపడాల్సి ఉంది. ఈ ఖర్చులన్నీ విపరీతంగా పెరిగిపోయాయి. కానీ వ్యవసాయం మీదవస్తున్న ఆదాయం అంతంతమాత్రమే. అందుకే కొందరు రైతులు మిర్చి, పత్తి లాంటి అధికఆదాయం ఉండే వాణిజ్యపంటల వైపు మొగ్గుచూపి ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. వాణిజ్యపంటల సాగు ఒక జూదంలా తయారైంది. ఈ వ్యవసాయ జూదంలో వేలాది మంది రైతులు చనిపోతున్నా మరోదారి లేక దానిని కొన సాగిస్తున్నారు. పంటలు సమృద్ధిగా పండి ఆర్థికస్థితి బాగుపడాలంటే రుణవసతి, నాణ్యమైన విత్తనాలు, కల్తీలేని క్రిమిసంహారక మందులు, ఎరువులు, నీటివసతి, వీటన్నింటికంటే మించి గిట్టుబాటు ధర ప్రధానమైనవి. ఇందులో ఏ ఒక్కటి లోపం జరిగినా రైతుదెబ్బతినక తప్పదు. కేంద్ర, రాష్ట్ర పాలకులు రైతుల విషయంలో మనసుపెట్టి ఆలోచించాలి. వారికి ఉన్న ఏకైక ఉపాధి వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చర్యలు తీసుకోవాల్సిన తరుణమిది. ●

## ఒక్క మాట

# పర్యావరణంపై మరో ప్రతిజ్ఞ

డా.డి.వి.జి.శంకర రావు

ఈజిప్టులో ప్రపంచదేశాల 27వ పర్యావరణ సదస్సు ముగిసింది. కాప్-27గా పిలవబడే ఈ సదస్సులో పర్యావరణ దుష్ప్రభావాలకు లోనయ్యే దేశాలకు పరిహారం రూపంలో సాయం చేయడానికి ఉద్దేశిస్తూ ఒక నిధిని ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. కేవలం ప్రకటన చేశారు తప్పించి ఆ నిధుల సమీకరణ, వినియోగం తదితర విధి విధానాలు చర్చించలేదు. ఆ విషయాలన్నీ వచ్చే యేడాది జరగబోయే సదస్సులో చర్చించి నిర్ణయిస్తారు. ప్రస్తుతానికి ఇలాంటి ఒక నిధి ఏర్పాటు చేయాలన్న భావన రావడమే గొప్ప. పేద దేశాలన్నీ కలిసి ఒత్తిడి తీసుకురావడం వల్లనే ధనిక దేశాలు ఒప్పుకున్నాయి. కానీ నిధి కార్యరూపంలో రావడానికి ఎంత మొరాయిస్తాయో చూడాల్సి ఉంది. ఎందుకంటే ఇప్పటి వరకూ జరుగుతున్న సదస్సుల్లో తీసుకుంటున్న నిర్ణయాలు కాగితాల మీదనే ఉంటున్నాయి తప్పించి అమలు కావడం లేదు. పర్యావరణంపై అమెరికా, యూరప్ లాంటి దేశాల చిత్తశుద్ధి అలాంటిది మరి. ఆయా దేశాలు పర్యావరణంపై పూచీ పడడం, పడాల్సి ఉండడం పరోపకారి బుద్ధితో చేయాల్సిన కార్యక్రమం కాదు. చేసిన నష్టానికి పరిహారంగా చేయాల్సిన నైతిక బాధ్యత. తప్పించుకోలేని బాధ్యత. పారిశ్రామికీకరణ పేరుతో పర్యావరణాన్ని ధ్వంసం చేసి




ప్రపంచాన్ని ప్రమాదంలోకి నెట్టినందుకు చెల్లించాల్సిన మూల్యం. తిలాపాపం తలా పిడికెడులా అన్ని దేశాలకూ ఇందులో బాధ్యత ఉన్నా, ఎక్కువ నష్టం కలుగ చేసినందుకు ధనిక దేశాలు ఎక్కువ పూచీపడాలి. ప్రకృతి నుండి వారు తోడుకున్నంతా తోడుకొని ఇప్పుడు అన్ని దేశాలకూ ఉద్గారాల విషయమై ఒకే స్థాయి నియమాలు వర్తిస్తాయనడం మోసం. మిగిలిన దేశాలు ప్రత్యామ్నాయ ఇంధనంవైపు మళ్లడానికి నిధులెక్కువ అవసరం. ఆ సాయం వారందించాలి. అలాగే పర్యావరణం దెబ్బతిన్న కారణంగా ప్రకృతి వైపరీత్యాలు పెరుగుతున్నాయి. ఒకవైపు వరదలు మరోవైపు కరవులతో ప్రపంచదేశాలు నష్టపోతున్నాయి. నష్టానికి బాధ్యత వహిస్తూ వారికి అందించబోయే నిధుల్లో ధనిక దేశాలు పెద్దపాత్ర తీసుకోవాలి. పూర్వ పారిశ్రామికీకరణ దశలో భూగోళానికి ఉన్న వేడిమికి ఒకటిన్నర సెంటిగ్రేడు కన్నా ఎక్కువ పెరగనియ్యరాదన్న గమ్యం చేరుకోవాలంటే అందులో ముఖ్య భూమిక పోషించాల్సింది పర్యావరణానికి ఎక్కువ నష్టం కలుగుచేసిన, కలుగచేస్తున్న అమెరికా, యూరోప్, చైనా తదితర ధనిక దేశాలే. కనుక ధనిక దేశాలే పర్యావరణ పరిరక్షణకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాల్సిన బాధ్యతను చేపట్టాలి. అవసరమైన నిధులను ఏర్పాటు చేసేందుకు ధనిక దేశాలు ముందుకు రావాలి. బాధ్యతా అంతా పేదదేశాలపై వదలకుండా మొత్తం బాధ్యతను ధనిక దేశాలే చేపట్టాలి. ●

# జనహితమే రాజ్యాంగ లక్ష్యం



సుంకవల్లి సత్తిరాజు

భారతదేశంలో మరో ఏడాదిలో చైనా జనాభాను అధిగమించి, ప్రపంచంలో అధిక జనాభా గల దేశంగా ఆవిర్భవించబోతున్నది. అయితే పెరిగిన జనాభాకు సరిపడా మౌలిక సదుపాయాలు కల్పించడంలో, విద్య, ఉపాధి అవకాశాల విషయంలో మనదేశం ఇంకా వెనుకబడి ఉన్నమాట వాస్తవం. ఆర్థిక అసమానతలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. మధ్యతరగతి ప్రజల జీవితాలు అడకత్తెరలో పోకచెక్కలా నలిగిపోతున్నాయి. అవినీతి జాఢ్యం ఇంకా సమసిపోలేదు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల గొంతు మూగబోతున్న కఠినవాస్తవం కాదనలేం. మద్యం, ధనం, ఎన్నికల్లో గెలుపోటములను నిర్ణయించడం దురదృష్టకరం. ప్రజల్లో విద్యావంతుల శాతం పెరిగింది. ఆలోచించే శక్తి సామర్థ్యాలు భారత పౌరుల్లో పుష్కలంగా ఉన్నాయి. అయినప్పటికీ మేధావులు సైతం వర్తమాన పరిస్థితులపై నోరు మెదపలేకపోతున్నారు. రాజకీయ పండితులు సైతం మౌనముద్ర వహిస్తున్నారు. విద్యావంతులు మనకెందుకులే అనే భావనతో ముఖాశంగా ఉంటున్నారు. ఓటర్లు కూడా రాజకీయ నాయకులిచ్చే డబ్బుకోసం ఎదురు చూడడం ప్రజాస్వామ్యానికి విఘాతం. రాజకీయ చైతన్యవంతులు, మేధావులు ఎన్నికలఖర్చు భరించలేక పోటీకిదూరంగా ఉంటున్నారు. దీనికి కారణం ఏమిటి? ఇది రాజ్యాంగ వైఫల్యమా? ప్రజాస్వామ్య పతనమా?అనే సంశయం కలగడం సహజం. రాజ్యాంగం, రాజ్యాంగం ద్వారా ఏర్పడిన వ్యవస్థలను నిందించడమాని, ప్రతిఒక్కరూ నేటి పరిస్థితులపై విశ్లేషణ చేయాలి. రాజ్యాంగం ద్వారా ఏర్పడిన హక్కుల పరిరక్షణకు, ప్రజాస్వామ్య వ్యవస్థల మనుగడకు ప్రభుత్వాలు, ప్రజలు సమిష్టి బాధ్యతతో మెలగాలి. రాజ్యాంగం ప్రజల విశాల ప్రయోజనాల కోసం రూపొందించబడింది. ప్రపంచంలో ఎన్నోరాజ్యాంగాలు అమల్లో ఉన్నాయి. రిపబ్లికన్ ఆఫ్ శాన్ మారినో ప్రపంచంలో అత్యంత పురాతన రాజ్యాంగం కలిగి ఉంది. అమెరికా రాజ్యాంగం 1789లో అమల్లోకి వచ్చింది. 230 సంవత్సరాల చరిత్రగల అమెరికా రాజ్యాంగంలో ఇప్పటివరకు కేవలం 27 సవరణలు మాత్రమే జరిగాయి. భారత రాజ్యాంగానికి సుమారు 73 సంవత్సరాల చరిత్ర ఉంది. అయితే ఇప్పటివరకు భారత రాజ్యాంగంలో 105 సవరణలు జరిగాయి. మారుతున్న కాలానికి అనుగుణంగా మార్పులు జరగడంసహజం. అయితే ఈ మార్పులు రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా జరగరాదు. ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగ వ్యవస్థలు అతికీలకం. ఈ కీలకమైన వ్యవస్థలు అందరి సహకారంతోనే మనుగడ సాగించగలవు. మనం రూపొందించుకున్న వ్యవస్థలను మనమే కాపాడుకోవాలి. ఈ యేడాది నవంబరు 26వ తేదీన 73వ రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా రాజ్యాంగం గురించి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కుల గురించి ప్రజాస్వామ్య పరిరక్షణ గురించి రేఖా మాత్రంగానైనా స్పృశించడం మన కనీస బాధ్యత. మన కోసం మనం ఏర్పాటు చేసుకున్న విధివిధానాలు సమగ్ర రచనా సారాంశమే 'రాజ్యాంగం'. నీరు ఏ పాత్రలో పోస్తే ఆ పాత్ర ఆకారాన్ని సంతరించుకుంటున్నట్టు మనం ఏ దృష్టితో ఆలోచిస్తామో, రాజ్యాంగం కూడా అదే విధంగా మనకు సాక్షాత్కరిస్తుంది. రాజ్యాంగాన్ని సక్రమంగా అమలుపరిస్తే, ప్రజాప్రయోజనాలు కాపాడబడతాయి.




రాజ్యాంగంలోని నిబంధనలను గాలికి వదిలేసి, రాజ్యాంగాన్ని విమర్శించడం సబబుకాదు. లోటుపాట్లను చట్టసభ సభ్యుల ఆమోదంతో సరిదిద్దుకునే అవకాశం రాజ్యాంగం కల్పించింది. ఓటు బ్యాంకు ఆధారిత రాజకీయాల ద్వారా రాజ్యాంగస్ఫూర్తికి విఘాతం కలిగే ప్రమాదం ఉంది. ఇతర దేశాల రాజ్యాంగాల కంటే భారతదేశ రాజ్యాంగం అతివిశిష్టమైనది. పలు దేశాల రాజ్యాంగాలను సునిశితంగా అధ్యయనం చేసి, అందులోని కొన్నిముఖ్యాంశాలను భారత రాజ్యాంగంలో పొందుపరచడం గొప్ప విషయంగా పేర్కొనాలి. మనదేశం అతిపెద్ద ప్రజాస్వామిక దేశం. అతిపెద్ద లిఖిత రాజ్యాంగం మనది. రాజ్యాంగంలో పొందుపరచబడ్డ నియమ నిబంధనలకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్రాలు పరిపాలన సాగించాలి. దేశ భద్రత దృష్ట్యా కేంద్రానికి ఎక్కువ అధికార బాధ్యతలు అప్పగించబడ్డాయి. కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికార పంపిణీ సజావుగా జరగడానికి విస్తృతంగా ఏర్పాట్లు జరిగాయి. దేశంలో పరిపాలన సజావుగా సాగడానికి విభిన్నమైన వ్యవస్థలున్నాయి. న్యాయవ్యవస్థ, పరిపాలనా యంత్రాంగం, కార్యానిర్వాహక వ్యవస్థలు పారదర్శకంగాపనిచేయడానికి తగిన యంత్రాంగం రాజ్యాంగంలోనే పొందుపరచబడింది. స్వతంత్ర ప్రతిపత్తితో కూడిన వ్యవస్థలు కూడా ప్రభుత్వ తప్పిదాలను, పాలనాపరమైన లోపాలను ఎత్తిచూపడానికి, పర్యవేక్షించడానికి, మందలించడానికి కూడా విస్తృతమైన ఏర్పాట్లు మన రాజ్యాంగం కల్పించింది. స్థానిక సంస్థలకు కూడా రాజ్యాంగం ద్వారా ఎన్నో అధికారాలు కట్టబెట్టడం జరిగింది. భారతదేశం గ్రామాలతో కూడియున్న విశాలమైన దేశం. గ్రామాలు బాగుంటేనే దేశం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందనే గాంధీ ఆశించిన గ్రామస్వరాజ్యం నెరవేరలేదు. ఎవరికి వారు అధికారాలను తమ గుప్పిట్లో పెట్టుకుని అధికార వికేంద్రీకరణకు మొగుచూపకపోవడం వలన గ్రామాలు వెనుకబడి ఉన్నాయి. గ్రామపరిపాలన పార్టీలకు అతీతంగా జరగాలి. అన్ని స్థానిక సంస్థలకు, పార్టీలకతీతంగా ఎన్నికలు జరగాలి. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు మినహా మిగిలిన అన్ని వ్యవస్థలు రాజకీయాలకతీతమైన పాలన యంత్రాంగం కలిగి ఉండాలి. స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థల్లో ప్రభుత్వాల జోక్యం పనికిరాదు. ప్రభుత్వరంగంలోని వివిధ కార్పొరేషన్లను రాజకీయాలకు అతీతంగా దూరంగాఉంచాలి. కేవలం వీటిపై ప్రభుత్వాలకు పర్యవేక్షణఉండాలే తప్ప అజమాయిషీ మాత్రంఉండకూడదు. రాష్ట్రాలు బాగుండాలంటే కేంద్రం అధికార వికేంద్రీకరణ జరిపి తన గుప్పెట్లో ఉన్న అధికారాలను రాష్ట్రాలకు బదలీ చేయాలి. రాష్ట్రాలు కూడా స్థానిక సంస్థలకు మరిన్ని అధికారాలు దఖలు పరిచి, స్వతంత్రంగా పనిచేసే వాతావరణ కల్పించాలి. ప్రజలకు రాజ్యాంగం అనేక ప్రాథమిక హక్కులు, బాధ్యతలు ఇవ్వడం జరిగింది. కాలానుగుణంగా మనం రాజ్యాంగంలో మార్పులు చేర్పులు చేసుకుంటూ ముందుకు సాగుతున్నాం. ఎన్ని రాజ్యాంగ సవరణలు జరిగినా అవి పాలకుల సౌలభ్యానికే తప్ప పాలితుల సౌకర్యానికి కాదన్న భావన ప్రజల్లో గూడుకట్టుకుపోయింది. ప్రజాసమస్యలు అపరిష్కృతంగా మిగిలిపోతున్నాయి. దశాబ్దాల తరబడి చట్టబద్ధమైన వ్యవస్థలు నిర్వీర్యమవుతూనే ఉన్నాయి. ఎన్ని సవరణలు వచ్చినా, ఎంతగా రాజకీయచైతన్యం పెల్లుబికినాప్రజలింకా దారిద్ర్యరేఖను అధిగమించకపోవడం బాధాకరం. దేశంలో ఇంకా నిరక్షరాస్యత కొనసాగుతూనే ఉంది. బాలకార్మిక వ్యవస్థ మనుగడలోనే ఉంది. ప్రభుత్వాలు ఎన్ని సంక్షేమ పథకాలు ప్రకటించినా ఫలితం మాత్రం కనిపించడం లేదు. ప్రజలకు కావలసిన దీర్ఘకాలిక ప్రయోజనాలకై ప్రభుత్వాలు దృష్టిసారించాలి. ఉపాధి అవకాశాల పెంపు వలనమాత్రమే అభివృద్ధి సాధ్యపడుతుంది. రాజ్యాంగంలో సవరణలు చేయడం వాంఛనీయమే కానీ ఇవి ప్రజాశ్రేయస్సుకు విఘాతం కలగకుండా తగు జాగ్రత్తలు వహించాలి. ●

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గుంటూరు వార్త

# భక్తి శ్రద్ధలతో అయ్యప్పస్వామి పడిపూజ

**గుంటూరు విద్య, నవంబర్ 25, ప్రభాతవార్త :** నగరంలోని 1వ డివిజన్ నవభారత్ కాలనీ మెయిన్‌రోడ్డు వైఎస్సార్ పార్కు దగ్గర స్థానిక కార్పొరేటర్ కామిరెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం జరిగింది. గుంటూరు నగర పాలక సంస్థ మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు, గుంటూరు తూర్పు శాసనసభ్యులు మహ్మద్ ముస్తఫా లు



భక్తిశ్రద్ధలతో పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామి శరణం అయ్యప్ప శరణం అంటూ అయ్యప్ప భక్తులు, అయ్యప్ప స్వామి నామ స్మరణతో భక్తి యుత తన్మయంతో ఊగిపోయారు. పూజా వేదిక ఆధ్యాత్మికతతో తొణికిసలాడింది. కార్యక్రమంలో కార్పొరేటర్ పోలవరపు జ్యోతి వెంకటేశ్వరరావు, వైసీపీ సంయుక్త కార్యదర్శి గులాం రసూల్, అయ్యప్ప స్వామి భక్తులు, భజన బృందం, వైసీపీ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సుచరితపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

## - జడ్పీటీసీ తుమ్మల సుబ్బారావు

**గుంటూరు రూరల్, నవంబరు 25, ప్రభాతవార్త:** ప్రభుత్వ భూమిని తమ సొంత భూమిగా చెప్పుకొంటూ ఎమ్మెల్యే మేకతోటి సుచరితపై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని గుంటూరు రూరల్ మండల జడ్పీటీసీ తుమ్మల సుబ్బారావు హితవు పలికారు. గుంటూరు గుజ్జన గుండ్లలోని తన కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన



మాట్లాడారు. వెంగళాయపాలెంకు చెందిన ఓబునాయక్ అనే వ్యక్తికి ఓబులనాయుడుపాలెం ప్రాంతంలో పంట పొలం లేదు. అది వాగు పోరంబోకు స్థలంగా రికార్డుల్లో ఉంది. అది నూటికి నూరు శాతం ప్రభుత్వ భూమి. అయినా అతను శిస్తులు కట్టామని మాయమాటలు చెపుతూ అధికారులను, పత్రికలను తప్పుదోవపట్టిస్తున్నాడు. ఇదంతా కావాలని కొన్ని పచ్చపత్రికలుతో పాటుగా తెదేపా నేతలు పనికట్టుకొని అతనిచేత డ్రామాలు ఆడిస్తూ వత్తాసు పలుకుతున్నారన్నారు. నియోజక వర్గంలో సుచరిత చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుచూసి ఓర్వలేక కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు. నిజం నిలకడమీద తెలుస్తోంది. ఈ రోజు అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి అది ప్రభుత్వ భూమిగా నిర్ధారించారు. ఇకనైనా అధికారపార్టీ నేతలపై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని జడ్పీటీసీ సూచించారు. సమావేశంలో తురకపాలెం సర్పంచ్ డబ్బూరి సూర్యప్రకాశరావు, వైకాపా నాయకులు మాధవరావు, ఎల్ఐసీ శ్రీనివాసరావు, దాసరి నాగరాజు, రాంజీ అంబేడ్కర్ తదితరులు పాల్గొన్నారు.



వీరారాధన ఉత్సవాల్లో మాట్లాడుతున్న ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు

# బ్రహ్మనాయుడు ఆశయాలను కొనసాగిద్దాం

**కారంపూడి, నవంబరు 25 ప్రభాతవార్త:** మానవతావాది, సంఘ సంస్కర్త బ్రహ్మనాయుడు అని, ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం పల్నాటి ప్రాంత ప్రజలపై ఉందని నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. శుక్రవారం పల్నాటి వీరారాధన ఉత్సవాల్లో భాగంగా మందపోరులో జరిగిన చాపకూడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వీర్ల దేవాలయం, వీర్ల అంకమ్మ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. చాపకూడు కార్యక్రమాన్ని సర్వమత ప్రార్థనలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ బ్రహ్మన్న మానస పుత్రుడైన కన్నమదాసును సర్వసైనాధ్యక్షునిగా చేశారన్నారు. ఆయన ఆశయాలను బావితరాలు గుర్తుంచుకునేలా చూసుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ప్రపంచంలో ఎక్కడా జరగని విధంగా కారంపూడిలో మాత్రమే దైవాలకు ఉత్సవాలు జరగడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. చరిత్రను, చిహ్నాలను దేశ నలుమూలలకు విస్తరింపజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పల్నాడు వీరారాధన ఉత్సవాలు ఐదు రోజులపాటు జరగడం ఆనందంగా ఉందన్నారు. భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఏర్పాట్లు చేశామన్నారు. వీర్ల దేవాలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఆచారవంతులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు అదనపు తరగతి గదుల నిర్మాణం చేపడతామన్నారు. జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన పల్నాటి వీరుల తిరునాళ్లను ప్రభుత్వ ఉత్సవాలుగా జరుపుకునేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఉత్సవాలకు తగిన నిదులు తెచ్చేలా ప్రభుత్వానికి వివరిస్తామన్నారు. కుల, మత బేధాలు లేకుండా అందరూ కలిసి భోజనం చేయడం గర్వించదగిన విషయమన్నారు. జిల్లా ఎస్పీ రవిశంకర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పీఆర్కే ఆధ్వర్యాన ఐదు రోజులపాటు ఉత్సవాలు జరగడం సర్వసమానత్వంగా చాపకూడు నిర్వహించడం పల్నాటి ప్రాంత ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. పీఠాధిపతితో కలిసి సహపంక్తి (చాపకూడు) కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 10 వేల మంది ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పీఠాధిపతి పిడుగు తరుణ్‌చెన్నకేశవ అయ్యవారు, గురజాల నియోజకవర్గ వైసీపీ నేత కేవీ రావు, డీఎస్పీ జయరాం ప్రసాద్, సీఐ దార్ల జయకుమార్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఈవోపీఆర్డీ కాశీ విశ్వనాథం, ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్ షఫి, చెన్నకేశవస్వామి ట్రస్ట్ బోర్డు చైర్మన్ చల్లా ప్రసాద్, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, కొమ్ము చంద్రశేఖర్, పాతూరి రామిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, అంతరగడ్డ ఏసోబు, బొమ్మిన అల్లయ్య, కొంగర సుబ్రహ్మణ్యం, చీతిరాల వెంకటసుబ్బారావు, మిత్తింటి సాంబశివరావు, గుండా శ్రీను, కొమెర పిచ్చయ్య, షేక్ షాజన్, గాడిపర్తి పూర్ణయ్య, పంగులూరి చిన వెంకటనరసయ్య పాల్గొన్నారు.



కన్నమదాసు ఖడ్గాన్ని చేతబూనిన జిల్లా కలెక్టర్ శివశంకర్



వీరారాధన ఉత్సవాల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీఆర్కే



వీరారాధన ఉత్సవాల్లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శివశంకర్



చాపకూడులో ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ



కన్నమదాసు ఖడ్గాన్ని చేతబట్టిన ఎస్పీ రవిశంకర్‌రెడ్డి



చాపకూడులో వడ్డిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ

# రాజ్యాంగమే రక్ష

## - ఇతర దేశాలకు దిక్సూచీగా భారత రాజ్యాంగం
## - గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి.సిసోడియా
## - ఏఎన్‌యులో ఘనంగా 73వ రాజ్యాంగ దినోత్సవం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు25, ప్రభాతవార్త:** యూనివర్సిటీలో 73వ రాజ్యాంగ దినోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. డా॥అంబేద్కర్ ఛైర్, న్యూఢిల్లీలోని డా॥ అంబేద్కర్ ఫౌండేషన్‌లు సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి, కీలకోపన్యాసకులుగా పాల్గొన్న గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి.సిసోడియా ఫిలాసఫీ ఆఫ్ ఇండియన్ కాన్‌స్టిట్యూషన్‌పై ప్రసంగించారు. భారత రాజ్యాంగం ఇతర రాజ్యాంగాలకు దిక్సూచీగా నిలుస్తుందన్నారు. ఇందులో పొందుపర్చినట్లు సమానత్వం, సమన్యాయం, అహింసా, పేదలను రక్షించడం, ఇతరులను గౌరవించడం వంటివి ప్రతీ ఇక్కరికి సమానంగా ఉంటాయన్నారు. ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలను పాటించాలన్నారు. మహాత్మా గాంధీ, డా॥బి.ఆర్.అంబేద్కర్, బాబూ రాజేంద్రప్రసాద్‌లు దేశానికి సూచించిన కొన్ని మౌలిక సూత్రాలైన సత్యమేవజయతే, సర్వజనహితయ-సర్వజన సుఖయ, వసుదైక కుటుంబం వంటివి ఇతర దేశాలు కూడా పాటించేలా ఉన్నాయన్నారు. మనతో పాటు స్వాతంత్ర్యం పొందిన పొరుగుదేశం నేడు రాజ్యాంగ విలువలు లేని దేశంగా మారిందన్నారు. అక్కడ ఒక్కోసారి అధ్యక్ష పాలన, ఒక్కోసారి ప్రధానమంత్రి పాలన, ఒక్కోసారి సైనిక పాలన ఉండటం చూస్తూనేఉన్నామన్నారు. కానీ భారతదేశ రాజ్యాంగం మాత్రం దృఢమైనదని, దేవుడు దయ ఉంటుందో లేదో గానీ, రాజ్యాంగం రక్షణ ఇస్తుందనేది వాస్తవం అన్నారు. రాజ్యాంగం గొప్పతనాన్ని వివరిస్తూ అతిపెద్ద లికిత రాజ్యాంగంగా నిలుస్తుందన్నారు. భిన్న సంస్కృతుల, జాతులు, మతాలు, కళలు, దేశానికి అలంకరణగా ఉన్నాయని వాటిని రాజ్యాంగం కాపాడుతుందన్నారు. భారతదేశం లౌకిక రాజ్యమని, ఇందులో అందరూ సమానమే అన్నారు. ఇక్కడ ఉన్న స్వేచ్ఛ ఇతర దేశాలతో పోలిస్తే చాలా వ్యత్యాసాలున్నాయని కొన్ని దేశాల్లో వ్యక్తి స్వేచ్ఛ ఇస్తే మరి కొన్నిదేశాల్లో మత స్వేచ్ఛ ఉంటుందన్నారు. నేడు సోషల్ ఇంజనీరింగ్ చాలా అవసరం అన్నారు. సామాజిక మార్పు జరగాలని సూచించారు. దేశంలో అజ్ఞానం, నిరక్షరాస్యత, పేదరికం వంటి సవాళ్ళు కూడా ఉన్నాయని వాటిని అధిగమించాలన్నారు. ప్రపంచంలో ఉత్తమ తత్త్వవేత్త ఆచార్య నాగార్జునుడు అని అన్నారు. ఆయన పేరుతో ఏర్పాటుచేసిన నాగార్జున విశ్వవిద్యాలయంలో విద్యార్థులు, పరిశోధకులు వెలుగొందాలని అభిలషించారు. వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ ఆయన మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగ విలువలను యూనివర్సిటీ ముందుకుతీసుకెళ్తుందన్నారు. డా॥బి.ఆర్.అంబేద్కర్ భారత దేశ భవిష్యత్‌ను రాజ్యాంగం రూపంలో పొందుపర్చారని వివరించారు. భారతదేశం పురాణాలు, మతాలతో నిండిఉన్నా, రాజ్యాంగం ద్వారా స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను పొందుపర్చి దేశ కీర్తిని వర్థిల్లేలా చేశారని పేర్కొన్నారు. రాజ్యాంగ రచనకు అంబేద్కర్ చేసిన కృషిని వివరించారు. రాజ్యాంగంలో పొందుపర్చినట్లు ప్రజాస్వామ్య దేశంగా ఉన్నా అప్రజాస్వామిక కార్యకలాపాలు పలు సందర్భాల్లో వినిపిస్తున్నాయన్నారు. రాజ్యాంగ రక్షణకు నేటి యువత సరైన చర్యలు తీసుకోవాలని సూచించారు. దేశ భవిష్యత్ వర్థిల్లాలంటే సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వాలను పాలకులు ఎటువంటి ఆంక్షలు లేకుండా దృఢంగా ముందుకుతీసుకెళ్ళాలన్నారు. రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి మాట్లాడుతూ భారత దేశ రాజ్యాంగం చాలా గొప్పదన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి ఈ ఏడాది రాజ్యాంగ దినోత్సవాన్ని 'మథర్ ఆఫ్ డెమోక్రసీ' గా జరుపుకోవాలని సూచించినట్లు వివరించారు. రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగం సుప్రీం డాక్యుమెంట్ అని శాంతి, మానవత్వం, సౌభ్రాతృత్వాలు ప్రతీ ఒక్కరికి సమానంగా అందేలా చేసేది రాజ్యాంగమే అన్నారు. అంబేద్కర్ ఛైర్ ప్రొఫెసర్ ఆచార్య వై.అశోక్‌కుమార్ విభాగంలో ఇప్పటి వరకు 30కిపైగా పీహెడిలు పూర్తిచేశారని, పలు జాతీయ సదస్సులు నిర్వహించి దేశంలో ఉన్న అంబేద్కర్ చైర్‌లలో బెస్ట్‌గా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఆచార్యులు సి.హెచ్.స్వరూపరాణి, గంగాధర్, సిద్దయ్య, ప్రమీళారాణి, శ్రీనివాసరెడ్డి, ఓఎస్‌డి ఆచార్య సునీత, కోఆర్డినేటర్లు ఆచార్య ఉదయకుమార్, ఆచార్య సంధ్యాకోలే, ఆచార్య చెన్నారెడ్డి, పాలకమండలి సభ్యులు సరస్వతీ రాజు అయ్యర్, సిడిసి డీన్ ఆచార్య మధుబాబు, సిడిఇ డైరెక్టర్ డాక్టర్ నాగరాజు, సిఇ బి.నరసారెడ్డి, ఏసిఇ రెడ్డి ప్రకాశరావు, వికాస అధ్యక్షుడు తాడిగిరి అనీల్‌కుమార్, కార్యదర్శి కావూరి శ్రీనివాసరావు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



డా॥అంబేద్కర్ చిత్రపటానికి పూలువేసి నివాళులు అర్పిస్తున్న ఆర్.పి.సిసోడియా

# ఇప్పటంపై వైకాపా ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు

**గుంటూరు అర్బన్, నవంబర్ 25, ప్రభాతవార్త :**

ఇప్పటం గ్రామ ప్రజలపై వైకాపా ప్రభుత్వం రోడ్ల విస్తరణ పేరుతో కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు విమర్శించారు. శుక్రవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో గాదె మాట్లాడుతూ ఇప్పటం ఘటనపై అధికార పార్టీ సొంత మీడియా ఇప్పటం రైతులపై కోర్టు జరిమానా విధించినట్లు ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. కోర్టు తీర్పుపై జనసేనకు, పవన్ కళ్యాణ్‌కు ముడిపెట్టి అసత్య ప్రచారం చేస్తున్నాయని



మాట్లాడుతున్న జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె, కార్పొరేటర్లు పద్మావతి, లక్ష్మీదుర్గ తదితరులు

ఆగ్రహం వ్యక్తంచేశారు. పార్టీ తరుపున కోర్టును ఆశ్రయించలేదని స్పష్టంచేశారు. తమ అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు ప్రజల్ని తప్పుదోవ పట్టించేలా వైకాపా నేతలు మాట్లాడటాన్ని తప్పుబట్టారు. ఇప్పటంలో కక్షపూరితంగా అక్రమణల పేరుతో ఇళ్ళు తొలగించారని ఆరోపించారు. రోజా సానుభూతి పవన్‌కల్యాణ్ అవసరం లేదన్నారు. జబర్థస్త్ ఆగడంతో మంత్రి రోజా తనస్థాయిని మరచి స్టేజ్ మీద డ్యాన్స్ చేయడమెంటని నిలదీశారు. అధికార పార్టీ న్యాయవాదులు బ్రతిమిలాడుకోవడంతో ప్రభుత్వానికివేయాల్సిన జరిమానా పిటిషనర్‌కు వేశారని స్పష్టంచేశారు. సుప్రీంకోర్టుకి వ్రడ్‌ప్రో జరిగినట్లు చెప్పినా వైకాపా పెద్దలు నోరు మెదపకపోవడం వారి చిత్తశుద్ధిని నిరూపిస్తుందన్నారు. వైకాపా నేతలు భారీ అవినీతికి పాల్పడతంలో జాకీ కంపెనీ రాష్ట్రం నుంచి పరారైందని ఆరోపించారు. ఇప్పటం వాసులకు న్యాయ సలహా అందిస్తామన్నారు. బాధిత రైతులకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందేవరకు న్యాయపోరాటం చేస్తామని స్పష్టంచేశారు. నష్టపోయిన బాధిత కుటుంబాలకు జనసేన అండగా నిలుస్తుంది. ఈనెల 27న జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇప్పటం గ్రామంలో పర్యటించి ఇళ్ళ కూల్చివేతకు గురైన బాధితులకు లక్ష రూపాయల నష్టపరిహారం అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్పొరేటర్లు యర్రంశెట్టి పద్మావతి, దాసరి లక్ష్మీదుర్గ, జిల్లా ప్రధాన కార్యదర్శి నారదాసు రామచంద్రప్రసాద్, కొర్రపాటి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి చట్టాల త్రినాథ్, నెల్లూరు రాజేష్, తుమ్మల నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత మనందరి బాధ్యత

గుంటూరు అర్బన్, నవంబర్ 25, ప్రభాతవార్త : మహిళల భద్రత మనందరి బాధ్యతని పాల్గొన్న గుంటూరు జిల్లా కోర్టు సీనియర్ సివిల్ జడ్జి ఏ రత్న పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని ప్రభుత్వ మహిళా కళాశాలనందు అంతర్జాతీయ స్త్రీహింసా వ్యతిరేకదినం సందర్భంగా మహిళల భద్రత మన భాధ్యత అనే



నినాదంతో ఆహల్య చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి ఏ.రత్న మహిళలకు త్వరితగతిన న్యాయం అమలు చేసేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటుచేయాల్సిన అవసరముందన్నారు. వీటి ద్వారా వేగవంతమైన విచారణమరియు నికరంగా కేసులను తగ్గించడం అన్నారు. వీటి ద్వారా మహిళలకు సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.ఆర్.జోత్స్న, మాజీమంత్రి డాక్టర్ శనక్కాయల అరుణ, డాక్టర్ శనక్కాయల రాజకుమారి, ప్రముఖ న్యాయవాది ఎం.వెంకటకృష్ణ, ప్రముఖ వైద్య నిపుణులు జివోజిఎస్ సెక్రటరీ డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్, ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ స్వాతి, మహిళా సాధికారత సెల్ కన్వీనర్ పి.విజయలక్ష్మి, కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

# 27న జబర్థస్త్ కళాకారులు గుంటూరు రాక

**గుంటూరు అర్బన్, నవంబర్ 25, ప్రభాతవార్త :**

జబర్థస్త్ కళాకారులచే ఈనెల 27వ తేది హుటల్ గ్రాండ్ నాగార్జున నందు మెగా ఎంటర్‌టైన్‌మెంట్ మ్యూజికల్ నైట్ కార్యక్రమం జరగనుందని హోటల్ మేనేజింగ్ డైరెక్టర్ అరవింద్ తెలిపారు. శుక్రవారం గుంటూరు నగరంలోని హోటల్ గ్రాండ్



నాగార్జునలో ఏర్పాటుచేసి మీడియా సమావేశంలో అరవింద్ మాట్లాడుతూ ప్రజలకు మంచి వినోదం అందించాలనే ఉద్దేశ్యంతో ఈనెల 27వ తేదీ సాయంత్రం 6.00నుండి రాత్రి 10.30గంటల వరకు మెగా ఎంటర్‌టైన్‌మెంట్ మ్యూజికల్ నైట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి బిగ్ బాస్ సెలబ్రిటిస్, జబర్థస్త్ టీం, ఢీ డ్యాన్సర్స్, ఐడియల్ సింగర్స్, పల్సర్ బైక్ ఝాన్సీ టీం, పలువురు నటీనటులు రానున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు తమ హోటల నందు సంప్రదించాలని కోరారు.

# మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు25, ప్రభాతవార్త:** వర్సిటీలోని మహిళా సాధికారత సెల్, యాంటీ సెక్సువల్ హెరాస్‌మెంట్ సెల్‌లు సంయుక్తంగా 'ఇంటర్నేషల్ డే ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ వైలెన్స్ ఎగైనెస్ట్ ఉమెన్'కు సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం ఏఎన్‌యు వీసి ఆచార్య పి.రాజశేఖర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



సమాజంలో మహిళలు వారి ఆవశ్యకత, ఉద్యోగాలు చేసే మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుపుతూ వారిహక్కులు గురించి వివరించారు. లింగ బేధం లేకుండా ప్రతీ ఒక్కరు తమ తమ విధులలో ముందుకు సాగుతూ నవ సమాజ నిర్మాతలుగా మారి దేశానికి పేరుతేవాలన్నారు. ఈ సందర్భంగా వివిధ రకాల చట్టాలను వివరించారు. ఐపిసి, ఐటి సెక్షన్స్ యాక్ట్‌లు ముద్రించిన గోడపత్రులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, ఉమెన్స్ ఎంపవర్‌మెంట్ సెల్ డైరెక్టర్ డా॥ శాంతిశ్రీ, దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ ఆచార్య బట్టు నాగరాజు, ఐక్యుఏసి డైరెక్టర్ ఆచార్య సరస్వతీ రాజు అయ్యర్, అసిస్టెంట్ డైరెక్టర్ డా॥ నాగకిషోర్, డా॥యం.గోపీకృష్ణ, ఇంజనీర్ కుమార్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ ప్రాథమిక పాఠశాల తనిఖీ

**గుంటూరు విద్య, నవంబర్ 25, ప్రభాతవార్త :** స్థానిక సంగడిగుంటలోని మున్సిపల్ ఉర్దుప్రాథమిక పాఠశాలను ఉర్దూ పాఠశాలల ఉప తనీఖీ అధికారి ఎస్‌కె ఎండి ఖాశీం వార్షిక తనీఖి నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులు హాజరు పక్కాగా ఉండాలని, ప్రతి విద్యార్థి తల్లి ఆధార్, బ్యాంక్ అకౌంట్ వివరాలను సరిచేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి ఉర్దూ అకాడమీ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన షహనాజ్ బేగంను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డిఐ ఖాశీం మాట్లాడుతూ సెప్టెంబర్ 5న జరిగే ఉపాధ్యాయ దినోత్సవంతోపాటు నవంబర్ 11న ప్రత్యేకంగా ఉర్దూ ఉపాధ్యాయులకు రాష్ట్రప్రభుత్వం మైనార్టీ దినోత్సవ సందర్భంగా అవార్డులతో సత్కరించడం ఎంతో అభినందనీయమని, కష్టపడి పనిచేసేవారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని, ఉపాధ్యాయిని షహనాజ్ బేగం అహరిన్శలు విద్యార్థులు అభివృద్ధికొరకు కృషిచేసిన వ్యక్తి అని అవార్డు పొందడానికి పూర్తిగా అర్హురాలని అన్నారు. కార్యక్రమంలో మైనార్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఇసాక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇమామ్ జాని, ఉపాధ్యాయులు రిజ్వానా బేగం పాల్గొన్నారు.

# ట్రూ ఎలిమెంట్స్ నూతన క్యాంపెయిన్

**గుంటూరు విద్య, నవంబర్ 25, ప్రభాతవార్త :** తినే ఆహార పదార్థాల్లో ఎలాంటి కల్తీలకు తావులేకుండా స్వచ్ఛమైన ఆహార పదార్థాలను గుర్తించేందుకు అవగాహన కార్యక్రమాన్ని ట్రూ ఎలిమెంట్స్ నూతన క్యాంపెయిన్ ప్రారంభించినట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. క్లీన్ లేబుల్, 100శాతం హోల్ గ్రెయిన్ సర్టిఫైడ్ ఫుడ్ బ్రాండ్ అయిన ట్రూ ఎలిమెంట్స్ కలిగి ఉందన్నారు. ఈ వినూత్న క్యాంపెయిన్ నాలుగు సంబంధిత అంశాల్లో జరుగుతుందన్నారు. సానిక్, ఎఎస్ఎంఆర్ ఫండమెంటల్స్‌పై నిర్మించబడిన క్యాంపెయిన్ బ్రాండ్ అందరికీ గుర్తుంటుందని తెలిపారు.

# ఓటు హక్కును దుర్వినియోగపరచొద్దు

**- తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేధార్‌నాథ్**

**పొన్నూరు, నవంబర్ 25,ప్రభాతవార్త:** ఓటు హక్కు పొందిన ప్రతి ఓటు హక్కును దుర్వినియోగం చేయకుండా దేశాభివృద్ధికి పాటుపడే నాయకుడిని ఎన్నుకొనే విధంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని తహశీల్దార్ ఎస్. శ్రీకాంత్ కేదార్‌నాధ్ అన్నారు. నిడుబ్రోలు పిబియన్ కళాశాలలో శుక్రవారం



జరిగిన ఓటు హక్కుపై జరిగిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, పోలింగ్ రోజు తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. ఏ అభ్యర్థికి ఓటు వేయడం ఇష్టం లేకపోతే నోటాకు కూడా ఓటు వేయవచ్చున్నారు. ఎన్నికల కమిషన్ నోటాను తెచ్చిందన్నారు. ఓటు హక్కు పొందినవారు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. తద్వారా దేశాభివృద్ధి, రాష్ట్రాభివృద్ధికి మంచి నాయకులను ఎన్నుకోవచ్చున్నారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సివిఎల్ ఫణికుమార్(ఎన్నికలు), సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఆటోనగర్ నిర్మాణానికి దేవాలయం భూమి

**- ధర్మకర్తల మండలి తీర్మానం**

**పొన్నూరు, నవంబర్ 25,ప్రభాతవార్త:** ఎన్నో ఏళ్ళ నుంచి ఆటో మొబైల్ రంగంలో పనిచేస్తోన్న కార్మికుల కల నెరవేరే విధంగా సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయం ధర్మకర్తల మండలి తీర్మానం చేసింది. శుక్రవారం జరిగిన సమావేశానికి ధర్మకర్తల మండలి ఛైర్మన్ రాజావాసిరెడ్డి సుధాస్వరూప్ అనివార్యకారణాల వల్ల హాజరుకాకపోవడంతో ఈ ఒక్క సమావేశానికి తాత్కాలిక ఛైర్మన్‌గా కొల్లిపర రమేష్‌బాబును ఎన్నుకొన్నారు. కొల్లిపర అధ్యక్షత జరిగిన సమావేశపు వివరాలను వెల్లడించారు. దేవాలయానికి



సంబంధించిన 213/1ఎలో య.19.99సెంట్లు 11సంవత్సరాలు లీజుకిచ్చే విధంగా శుక్రవారం జరిగిన సమావేశంలో తీర్మానం చేశారు. గ్రంథాలయ భవనం శిథిలావస్థకు చేరడంతో సుమారు మూడేళ్ళ నుంచి గ్రంథాలయం మూతపడింది. ఇందులోని గ్రంథాలను రాష్ట్ర గ్రంథాలయ సంస్థకు అప్పగించేందుకు తీర్మానించారు. దేవాలయంకు వచ్చే భక్తుల సౌకర్యాకర్థం టాయిలెట్ల నిర్మాణానికి దాత ముందుకు రావడంతో స్థలాన్ని చూపించేందుకు తీర్మానం చేశారు. దేవాలయం ప్రతి మాసం ఏకాదశి, పౌర్ణమి రోజున హోమములు చేసేందుకు తీర్మానం చేశారు. దేవస్థానం పంటభూమిలో అక్రమంగా రోడ్డు నిర్మాణం చేసిన వారిపై లీగల్‌గా చర్యలు తీసుకొనేందుకు సమావేశం తీర్మానం చేశారు. దేవస్థానం ప్రాంగణంలోని సుమారు య.2.50సెంట్లు స్థలాన్ని స్కూల్ నడుపుకొనేందుకు లీజుకిచ్చేందు తీర్మానం చేశారు. సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ ఆర్.రవణమ్మ, సభ్యులు కిలారి లక్ష్మీ సరస్వతి, ఆరేటి వరలక్ష్మి, మంద్రు అనిత, పల్లికల శ్యామ్,ఇండ్ల వెంకటపార్వతి, ఎక్స్ అఫిషియో సభ్యులు పరాశరం రఘునాథబాబు పాల్గొన్నారు.

# అంకితభావంతో పనిచేస్తే వైకాపాలోనే పదవులు

**- రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యుడు షేక్ సైపుల్లా**

**పొన్నూరు, నవంబర్ 25,ప్రభాతవార్త:** పార్టీకి పనిచేసిన కార్యకర్తలకు, నాయకులు, అభిమానులకు సముచిత స్థానం కల్పించే సత్తా నాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డిది అయితే ప్రస్తుతం ఆయన తనయుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందని దివంగత షేక్ కార్పోరేషన్ ఛైర్మన్ షేక్ యాసిన్ తనయుడు, రాష్ట్ర మైనార్టీ కమిషన్ నూతనంగా నియమించిన సభ్యుడు షేక్ సైపుల్లా అన్నారు. స్దానిక యాసిన్ స్వగృహంలో శుక్రవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నా తండ్రి యాసిన్‌కు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబానికి సన్నిహిత సంబంధం ఉందన్నారు. తన తండ్రి పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారన్నారు. నాడు వైఎస్ రాజశేఖరరెడ్డి విజయానికి, నేడు



ఆయన తనయుడు జగన్మోహనరెడ్డి విజయానికి కూడా తన తండ్రి కృషి చేశారన్నారు. అందులో భాగంగానే పొన్నూరులో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య గెలుపుకు కృషి చేయడం జరిగిందన్నారు. తన తండ్రిపై ఉన్న గౌరవంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తన తండ్రికి షేక్ కార్పోరేషన్ ఛైర్మన్ పదవి ఇచ్చారన్నారు. అయితే దురదృష్టవశాత్తు, అనారోగ్యంతో తన తండ్రి మరణించడం జరిగిందన్నారు. ఆ తర్వాత నా కుటుంబ సభ్యులం అందరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని కలవడం జరిగిందన్నారు. జగన్‌ను కలిసి సందర్భంగా జగన్మోహనరెడ్డి సైపుల్లా నిన్ను నేను గుర్తుంచుకొంటాను....తప్పని సరిగా నీకు న్యాయం చేస్తాను....డోంట్ వర్రీ అని చెప్పడం జరిగిందన్నారు. అందులో భాగంగానే తనను రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యుడుగా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారన్నారు. పార్టీకి అంకితభావంతో పనిచేసిన కార్యకర్తలను, నాయకులను జగన్మోహనరెడ్డి తప్పని సరిగా గుర్తు పెట్టుకొంటారన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవి కట్టబెట్టిన సందర్భంగా పదవికి వన్నె తెచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. మైనార్టీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. 2024లో జగన్మోహనరెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అయ్యేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. రాష్ట్రం మొత్తం తిరిగి మైనార్టీలను ఏకం చేసి రానున్న ఎన్నికల్లో వైకాపా పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా తన పదవికి కృషి చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ళఅప్పిరెడ్డి, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున శాలువాలతో, పూలదండలతో, బొకేలతో సైపుల్లాను ఘనంగా అభినందించారు. సమావేశంలో అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము), గౌరవాధ్యక్షుడు, కెప్టెన్ షేక్ మస్తాన్, మాజీ కౌన్సిలర్ ఫజులుల్లా , ఎస్ఎం బాష, ఆకుల రామమోహన్ తదితరులున్నారు.

# తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి

**అమృతలూరు, నవంబరు 25, ప్రభాతవార్తః** తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడి పొందటమే ఈ పొలంబడి ముఖ్య ఉద్దేశ్యమని పొన్నూరు ఎడిఎ సిహెచ్ తిరుమలదేవి అన్నారు. శుక్రవారం తురుమెళ్ళ,ప్యాపర్రు గ్రామాల్లో వైఎస్ఆర్ పొలంబడి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. పొలంబడి జరుగుతున్న తీరును ఆమె రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎఓ వి లోకేశ్వరి మాట్లాడుతూ వరి పంట కోతలకు సిద్దంగా రైతులు పంటకో తల అనంతరం ప్రభుత్వం మద్దతు ధరకు రైతు భరోసా కేంద్రాలలో



అమ్ముకోవాలని తెలిపారు. అనంతరం ప్యాపర్రు గ్రామంలో 3082 రకం మినికిట్ క్షేత్రాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్యాపర్రు సర్పంచ్ హేమచంద్రశ్రీనివాస్, ఎఇఓ శ్రీకాంత్, విఎఎ మణికంఠ, బాలభాస్కర్, శ్రీనివాస్, రెండు గ్రామాల పొలంబడి రైతులు పాల్గొన్నారు.

# మహిళలపై హింస వివక్షత విడనాడాలి

**తెనాలి, నవంబర్ 25, ప్రభాత వార్త :** మహిళలపై వివక్షత, హింస, దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం తెనాలి ఐసిడిఎస్, సిడిపిఓ డి.గీతాంజలి ఆధ్వర్యంలో పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ర్యాలీ నిర్వహించారు. మహిళల రక్షణ మనందరి బాధ్యత, అత్యాచారాలు అమానుషం, వనితలు విలాస వస్తువులు కాదని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముక్కుపచ్చలారని బాలికలపై, స్త్రీలపై అఘాయిత్యాలు హత్యాకాండలు జరుగుతున్నాయని, ఇది



సమాజానికి, దేశానికి అత్యంత ప్రమాదకరమైన విషయమని, ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాలను సక్రమంగా అమలు చేసి స్త్రీలకు రక్షణ కల్పించాలని ఆమె కోరారు. స్త్రీలను గౌరవించిన నాడే దేశం సుభిక్షంగా ఉంటుందని, దీనిని ప్రతి ఒక్కరూ గుర్తించి స్త్రీలను గౌరవించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీవో విజయాలక్ష్మణ్, ఈవోఆర్‌డి కె.ప్రభాకర్, ప్రతాప్‌రెడ్డి, జయశ్రీ, ఎం.సుచిత్ర, కె.సౌజన్య, సి.హెచ్.హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# పంచ సూత్రాలతో విజయం తథ్యం

**- ప్రొఫెసర్ వెంకటరమణయ్య**

**పొన్నూరు, నవంబర్ 25,ప్రభాతవార్త:** డైవర్సిటీ, మోడ్యులారిటీ, ఓపెన్‌నెస్, స్లాగ్ రిసోర్సెస్, మ్యాచింగ్‌సైకిల్... ఈ ఐదు సూత్రాలను విద్యార్థులు పాటించినట్లయితే విజయం తథ్యమని లక్నోలోని ఐఐఎం ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్ ఎస్.వెంకటరమణయ్య అన్నారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శుక్రవారం డిపార్టుమెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ మేనేజ్‌మెంట్ పర్‌స్పెక్టివ్స్ స్టాటజీస్ ఫర్ సస్టేనబుల్ బిజినెస్ గ్రోత్ అండ్ ఇన్నోవేషన్ అనే అంశంపై రెండు రోజులపాటు జరిగే అంతర్జాతీయ



స్థాయి సదస్సు అట్టహాసంగా ప్రారంభమైంది. అనంతరం సదస్సుకు సంబంధించిన కాన్ఫరెన్స్ ప్రొసీడింగ్స్‌ను ప్రముఖులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో రమణయ్య మాట్లాడుతూ భవిష్యత్తు లక్ష్యాలను సాధించాలంటే మన సంపాదనలో కొంత భాగాన్ని క్రమశిక్షణతో పొదుపు చేసుకోవాలని సూచించారు. మార్కెట్లో కొన్ని వేల కంపెనీలు ఉంటాయని, వాటి పనితీరును అంచనావేస్తూ పెట్టుబడి పెట్టాల్సి ఉంటుందన్నారు. సదస్సులో ప్రొఫెసర్ డాక్టర్ దేస్తి కన్నయ్య మాట్లాడుతూ ఏ వ్యాపారానికైనా సరే రాబడి విషయంలో నిజంగా ఉన్న సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించుకోవడం కూడా ఓ కళేనన్నారు. వ్యాపారాల్లో ప్రాథమిక పరిశోధనా పద్ధతులు అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాబడికి నూతన మార్గాలను అన్వేషించడం, ఉత్పత్తి అయిన వస్తువులకు డిమాండ్ పెంచుకోవడం, నష్టాలొస్తుంటే అందుకు గల కారణాలను పరిశోధనాత్మకంగా ఆలోచించే ధోరణి అలవాటు చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.బాలసుబ్రమణియన్, తదితరులు ప్రసంగించారు. అనంతరం ముఖ్య అతిథులను సత్కరించారు.

# ఆర్టీసీలో ప్రయాణించండి..గిఫ్ట్ సొంతం చేసుకోండి

**పొన్నూరు, నవంబర్ 25,ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల్లో ఆర్టీసి బస్సులు నడపడం గగనమవుతున్న నేపథ్యంలో పొన్నూరు డిపో మేనేజర్ తోట శ్రీనివాస్ వినూత్న రీతిలో లక్కిడీప్‌ను తీసుకొచ్చి ప్రయాణీకులను ఆకర్షిస్తున్నారు. అందులో భాగంగా పొన్నూరు-కాకుమాను తిరిగే సర్వీసులో ప్రయాణించేవారికి లక్కీడిప్ తీసి బహుమతులను



అందజేశారు. అందులో భాగంగా శుక్రవారం లక్కీడిప్‌లో మొదటి బహుమతి ఎం.దేవమణి, ద్వితీయ బహుమతి సూర్యనారాయణలు దక్కించుకొన్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు...అప్పుల ఊబిలోకి నెట్టాయి

**- విత్తనాల షాపు ఎదుట రైతుల ఆందోళన**

**పొన్నూరు, నవంబర్ 25,ప్రభాతవార్త:** ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం...రైతులకు నాణ్యమైన విత్తనాలు....ఎరువులు...పురుగుమందులు అందిస్తాం....నకిలీ విత్తనాలను మార్కెట్లో విక్రయిస్తే చర్యలు తప్పవు....రైతులే దేశానికి వెన్నెముక...అని చెప్పుకొంటూ ఉన్న ప్రభుత్వాలు ఆచరణలో మాత్రం చేపడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అతి వృష్టి...అనావృష్టి....తుఫానులు...ఇలా ఏ ఉపద్రవం వచ్చినా నష్టం మాత్రం అన్నదాతలకే. తీరా అన్ని సక్రమంగా ఉండి పంటలు పండితే పండించిన రైతులకు ధర నిర్ణయించే అధికారంలేకపోవడంతో అందినకాడికి విక్రయించుకోక తప్పడం లేదు...ఇదీ కాక



విత్తు విత్తిన నాటి నుండి పంట చేతికొచ్చే వరకు దళారులతో చేతిలో చిక్కి శల్యమవుతుంది కూడా కర్షకులే... అందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. బాపట్ల జిల్లా, కర్లపాలెం మండలం, యాజలి గ్రామానికి చెందిన సుమారు 40మంది రైతులు గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని సాయికృష్ణ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ షాపులో 2782 రకం వరి విత్తనాలు రబీసీజన్‌లో కొనుగోలు చేశారు. సుమారు 250 ఎకరాలలో వరిసాగు చేపట్టారు. తీరా వరి ఏపుగా పెరిగినప్పటికీ కంకులు మాత్రం వేయడంలేదు. ఎకరాలో పది సెంట్లలో మాత్రమే కంకులు వచ్చాయి. దీంతో రైతులు షాపు ఎదుట శుక్రవారం రాత్రి ఆందోళన చేపట్టారు. మిగిలిన చోట్ల నుంచి విత్తనాలు కొనుగోలు చేసిన పొలాలు సక్రమంగా ఉన్నప్పటికీ ఈ షాపులో కొనుగోలు చేసిన విత్తనాలు మాత్రం కంకులు లేకుండా రైతులకు నష్టం చేకూర్చింది. దీంతో రైతులు భయాందోళనలు చెందారు. రూ.30వేలు కౌలు, రూ.30వేలు పంట ఖర్చు ఇతర ఖర్చులతో నష్టపోయామన్నారు. అసలే ఆటోపోట్లు ఎదుర్కొంటూ వ్యవసాయం చేస్తున్న తమను ఈ నకిలీ విత్తనాలు పూర్తిగా నట్టేట్లో ముంచాయంటున్నారు. షాపు యజమాని వద్దకు వచ్చి తమపరిస్థితి ఏంటని అడుగుతుంటే సమాధానం చెప్పడం లేదని, చేసిన అప్పులు తీరే పరిస్థితి కనపడడం లేదంటున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఇలాంటి కంపెనీలపై ఉక్కుపాదం మోపాలని, తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం ఈ విషయంలో స్పందించకపోతే తమకు ఆత్మహత్యలే శరణ్యమని రైతులు విలేకర్లతో చెప్పారు. ఆందోళనలో రైతులు నూతక్కి ధర్మయ్య, కలవకొల్లు శ్రీనివాసరావు, చదవాడ బ్రహ్మయ్యతో పాటు సుమారు 40మంది రైతులు పాల్గొన్నారు.

# పనులు నాణ్యతతో నిర్వహించాలి

**పొన్నూరు, నవంబర్ 25,ప్రభాతవార్త:** నాడు-నేడు పనులు నాణ్యతతో జరిగే విధంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ ఆదేశించారు. పట్టణంలోని పాతపొన్నూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించి అక్కడ జరుగుతున్న పనుల తీరును పరిశీలించారు. పనులను



వేగవంతం చేయాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న మెనూ ప్రకారం నిర్వాహకులు ఆహార పదార్థాలను తయారు చేస్తున్నారా? పిల్లలకు రుచి, శుచిగా అందజేస్తున్నారా? లేదా? అనే విషయాలను ఆయన పరిశీలించారు.

# అగ్రి టెస్టింగ్ ల్యాబ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**పొన్నూరు, నవంబర్ 25,ప్రభాతవార్త:** అర్హులైన రైతులందరూ డాక్టర్ వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎడిఎ సిహెచ్ తిరుమలాదేవి కోరారు. నిడుబ్రోలు వ్యవసాయ మార్కెట్‌యార్డులోని డాక్టర్ వైఎస్సార్ అగ్రి



టెస్టింగ్ ల్యాబ్‌ను శుక్రవారం ఆమె సందర్శించి పరీక్షలు నిర్వహించే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా తిరుమలాదేవి మాట్లాడుతూ విత్తనాలు, రసాయనిక ఎరువులు పరీక్ష చేసి విత్తనాల మొలకశాతం, రసాయనిక ఎరువులో పోషకాల శాతాన్ని నిర్ణయించడం జరుగుతుందన్నారు. పొన్నూరు నియోజకవర్గంలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు ఈ పరీక్షలకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. ఇన్‌పుట్ డీలర్స్, డిస్ట్రిబ్యూటర్స్ రుసుము చెల్లించి విత్తనాలు, ఎరువులు నాణ్యతా ప్రమాణాలను తెలుసుకోవచ్చున్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 111శాంపిల్స్ విత్తనాలు, 51శాంపిల్స్ ఎరువులు పరీక్ష చేసి ఎప్పటికప్పుడు ఎనాలిసిస్ రిపోర్టును అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు.

# తెనాలిలో నేడు, రేపు సినీ కళాకారులు, రంగస్థల ప్రముఖులకు సత్కారం

**తెనాలి, నవంబర్ 25, ప్రభాత వార్త :** శకపురుషుడు, ఎన్టీఆర్ శత జయంతి మహోత్సవాల్లో శని, ఆదివారాల్లో సినీ కళాకారులు, రంగస్థల ప్రముఖులకు ఎన్టీఆర్ శత జయంతి పురస్కారాలు అందిస్తున్నామని శత జయంతి కమిటీ ప్రధాన కార్యదర్శి షేక్ జానీబాషా అన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు సుశీల్‌కుమార్ మిశ్రో, కె.విజయలక్ష్మీలకు మాజీ మంత్రి, తెనాలి మాజీ శాసన సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఈ పురస్కారాలు అందిస్తున్నామన్నారు. నేడు ఎన్జీవో కళ్యాణ మండపంలో సాయంత్రం 6గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్,



కాకతీయ బ్యాంకు డైరెక్టర్ షేక్ ఖలీల్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ డి.విజయభాస్కర్, ప్రఖ్యాత రంగస్థలం, సినీ నటులు వైఎస్ కృష్ణేశ్వరరావులు పాల్గొంటారని అన్నారు. అదే విధంగా ఆదివారం నజరుపేటలోని ఎన్‌వీఆర్ కన్వెన్షన్ సెంటర్లో సాయంత్రం ఐదు గంటలకు ఎన్టీఆర్ శతాబ్ది చలన చిత్ర పురస్కార మహోత్సవ సభ జరుగుతుందని, ఈ కార్యక్రమంలో జాతీయ సినీనటి, మాజీ పార్లమెంట్ సభ్యురాలు జయప్రదకు ఎన్టీఆర్ శతాబ్ది చలన చిత్ర పురస్కారం ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ రచయిత మహమ్మద్ సాబీర్ బాష, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, సినీ రచయిత డాక్టర్ బుర్రా సాయిమాధవ్, నందమూరి రామకృష్ణ, లోక్‌సత్తా పార్టీ అధ్యక్షులు, ఐఏఎస్ అధికారి డాక్టర్ జయప్రకాష్ నారాయణ, సుప్రసిద్ద సినీ దర్శకులు ఎ.కోదండరామిరెడ్డి, డాక్టర్ మైధిలి, అబ్బరాజు, మాజీ మంత్రికెట్టెం రఘురాం, ఎడిటర్స్ సెలబ్రిటీ జీవిఎన్ఆర్, ఎస్ఎస్ఎస్ వరప్రసాద్ హాజరు కానున్నారని అన్నారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు తాడిబోయిన హరిప్రసాద్ మాట్లాడుతూ ఇలాంటి పురస్కారాలు దేశంలో మరెక్కడా జరగలేదని, ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ హాజరై విజయ వంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వెనిగళ్ళ నారాయణ శివప్రసాద్, కుదరవల్లి శ్రీనివాస్, కె.రాజు, కాకుమాను, రాంబాబు, జె.మహేష్, డి.శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# రోగనిర్ధారణకు స్కానింగ్ అవసరమే

**రేడియాలజిస్ట్ డాక్టర్ మహమ్మద్ రియాజ్‌ఖాన్**

**తెనాలి, నవంబర్ 25, ప్రభాత వార్త :** వ్యాధి నిర్ధారణలో రక్త పరీక్షలు, ఎక్స్‌రే స్కానింగ్ పరీక్షలు ఆధునిక వైద్య విధానంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ మేరకు శుక్రవారం స్థానిక రత్నఫార్చ్యూన్ కళ్యాణ మంటపంలో స్కానింగ్ ప్లానింగ్ అంశంపై అడగండి చెపుతాం చర్చా వేదిక అవగాహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమ నిర్వాహకుడు, సినీ దర్శకుడు దిలీప్‌రాజా కార్యక్రమానికి అనుసంధాన కర్తగా వ్యవహరించారు. ప్రముఖ రేడియాలజిస్ట్ డాక్టర్ మహమ్మద్ రియాజ్‌ఖాన్ చర్చలో పాల్గొంటూ అల్ట్రా సౌండ్, ఏమ్మార్ఐ స్కానింగ్‌లో రేడియేషన్ ఉంటుందని, మరికొన్ని పరీక్షల్లో రేడియేషన్ ఉండదని ఆయన స్పష్టం చేశారు. గర్భంలో ఎదుగుదల సక్రమంగా లేకపోతే నీటి తొట్టెలో ఉంచి అల్ట్రా సౌండ్ స్కానింగ్ చేస్తే బిడ్డ ఎదుగుదల ఉంటుందని అంతర్జాతీయ జర్నల్స్ నివేదిక



ఇచ్చాయని ఆయన పేర్కొన్నారు. దీని వలన పిండానికి ఎలాంటి కీడు జరగదని రియాజ్‌ఖాన్ చెప్పారు. అయితే గర్భిణీ స్త్రీలకు ఎక్స్‌రే ఏమ్మార్ఐ పరీక్షలు చేయరాదని తెలిపారు. డాక్టర్లలో కొందరు అనవసరంగా స్కానింగ్‌లు రాస్తున్నారని ప్రశ్నించగా డాక్టర్లలో అధికశాతం రోగిని ఎలాగైనా బ్రతికించాలనే ప్రయత్నిస్తారు కానీ వ్యాపార దృక్పదంతో అందరూ డాక్టర్లు ఉండరని అభిప్రాయం వ్యక్తం చేశారు. గుంటూరు ప్రభుత్వ వైద్యశాల పాధాలజిస్ట్ డాక్టర్ భరత్ చర్చలో మాట్లాడుతూ మహిళల్లో వస్తున్న గర్భసంచి ముఖ ద్వారా కేన్సర్, వక్షోజాల కేన్సర్‌లకు ఇస్తున్న కీమోథెరపీ వలన కొంత ఇబ్బంది ఉన్నప్పటికీ మేలే అధికాం అన్నారు. కేన్సర్‌ను ముందుగా గుర్తించే పరీక్షలు ఇపుడు వచ్చాయని, దాని ద్వారా వ్యాధి నివారణ జరుగుతుందని ఆయన అఅన్నరు. రక్త పరీక్షలు చేయించుకుంటే ఎలాంటి వ్యాధి లోపల ఉందో తెలుస్తుందని ఆయన చెప్పారు. రక్త పరీక్షలు ప్రతి ఆరు మాసాలకు ఒకసారి చేయించుకోవడం మానవ మనుగడకు ఉపయోగం అన్నారు.ఏమ్మార్ఐ స్కానింగ్ నిపుణులు షేక్ ఖాదర్ బాషా మాట్లాడుతూ సొరంగం లాంటి యంత్రంలోకి మనిషిని పంపించి ఏమ్మార్ఐ స్కానింగ్ చేస్తుంటే కొందరు భయపడుతున్నారని ఇపుడు అవసరం లేకుండా చెవులకు సంగీతం వినిపించేలా అలాగే కంటికి కనిపించకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎక్స్‌రేకుమరో ఎక్స్‌రేకు కనీసం వారం రోజుల వ్యవధి ఉండటం మంచిదని సూచించారు. ఎక్స్ రే కిరణాలు బాలింతలు, గర్భిణీపైకి ప్రసరించకుండా చేయవచ్చని తెలిపారు. ఇటీవల కరోనా కాలంలో తమ ప్రాణాలను లెక్క చేయకుండా ఎన్నో ప్రాణాలు నిలబెట్టిన డాక్టర్లకు దిలీప్‌రాజా చేతులు జోడించారు. కరోనా రోగులకు చికిత్స చేస్తూ మరణించిన తెనాలికి చెందిన డాక్టరన లవకుశలు, ప్రవీణ్‌లకు అడగండి చెపుతాం చర్చా వేదిక నివాళులు అర్పించింది. చర్చలో కొక్కిలిగడ్డ కిరణ్, నాలాది ప్రభాకర్, మున్నంగి భానుప్రసాద్, లెక్చరర్ జి.ఎఫ్.కిరణ్‌కుమార్ వివిధ ప్రశ్నలు వేశారు. కార్యక్రమంలో యాక్స్‌టైలర్, మోహిద్దీన్ బాషా, మిలటరీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అవయవ దానం చేసిన కొఠారు గోపి యువతకు ఆదర్శం


**తెనాలి, నవంబర్ 25, ప్రభాత వార్త :** తన అవయవ దానంతో మరో ఐదు కుటుంబాలలో వెలుగులు నింపిన కొఠారు గోపి నేటి యువతకు ఆదర్శమని తెనాలి పట్టణ టింబర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తోటకూర వెంకట రమణరావు అన్నారు. శుక్రవారం సత్యం శివం సుందరం సామాజిక సేవా కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక నాజరుపేట టంకశాల వాధి వీధిలో అవయవదాత కొఠారు గోపి నాల్గొవ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.



ముందుగా గోపి చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట రమణరావు మాట్లాడుతూ అవయవాలు దానం చేయడం అందరికీ సాధ్యపడే విషయం కాదని, కానీ ముందు భవిష్యత్తు ఆలోచించి గొప్ప నిర్ణయం తీసుకున్న గోపి తెనాలి ప్రాంత వాసి కావడం గర్వకారణంగా ఉందన్నారు. కో ఆపరేటివ్ బ్యాంక్ మాజీ సిఇఓ దైవాల సుబ్రహ్మణేశ్వరరావు మాట్లాడుతూ బిడ్డ దక్కడని తెలిసి తమ బిడ్డ అవయవాలను దానం చేసి మరో ఐదు కుటుంబాలలో వెలుగులు నింపిన కొఠారు గోపి తల్లిదండ్రులు ఆదర్శనీయులని అన్నారు. పట్టణ ప్రముఖ న్యాయవాది పొన్నం విజయ్‌కుమార్ మాట్లాడుతూ చావుపుట్టుకలు సహజమైనా తన మరణానంతరం కూడా మరో అయిదుగురిలో సజీవంగా ఉన్న అమరజీవి కొఠారు గోపి అని అన్నారు. అనంతరం నిరుపేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవా కేంద్రం వ్యవస్థాపకులు తన్నీరు శివశంకర్, కొఠారు శ్రీను, మైలా నాగరాజు, అన్నం రవి, కేశంశెట్టి శివ, విష్ణుమొలకల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అన్నా క్యాంటిన్‌కు పెరుగుతున్న ఆదరణ

**తెనాలి, నవంబర్ 25, ప్రభాత వార్త :** అన్నం పరబ్రహ్మ స్వరూపమని, నిరుపేదలకు అన్నదానం చేయడంలో ఉన్న సంతోషం మాటలతో చెప్పలేమని మాజీ మంత్రి, తెనాలి తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆలపాటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటిన్ 106వ



రోజుకు చేరుకుంది. ఉప్పాల విశ్వక్‌సేన్ జన్మదినం సందర్భంగా తండ్రి ఉప్పాల కన్నా అన్నదాతగా వితరణ అందించారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ పేదలను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. ప్రజలకు మంచి చేయాలని కోరుకునే దాతలు ముందుగా పేదలకు అన్నదానం చేస్తే భగవంతుడి ఆశీస్సులు పొందుతారని అన్నారు. అటువంటి వారికి తాము ఎప్పుడూ అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో టిడిపి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నెహ్రూనికేతన్ ఈఎన్టీ ఉచిత పరీక్షలు

**తెనాలి, నవంబర్ 25, ప్రభాత వార్త :** స్థానిక బోసురోడ్డులోని నెహ్రూనికేతన్‌పాఠశాలలో హ్యాపీ హాస్పటల్స్ నిర్వాహకులు డాక్టర్ యు.పావనీప్రియాంక పర్యవేక్షణలో చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు డాక్టర్ పి.అరుణ్‌తేజ శుక్రవారం 700మంది బాలబాలికలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. సమస్యలు ఉన్న చిన్నారుల వివరాలను వారి తల్లిదండ్రులకు అందించి వైద్య పరిష్కారాన్ని సూచించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూనికేతన్ మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ దాసరి, బాలబాలికలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలన ఓర్వలేక తెదేపా దుష్ప్రచారం చేస్తుంది

### ఎమ్మెల్యే బొల్లా విమర్శ

**వినుకొండ, నవంబర్25, ప్రభాతవార్త:** ప్రభుత ్వం సంక్షేమ పథకాలతో పేదలకు మేలు చేస్తుంటే ఓర్వలేక టీడీపీ దుష్ప్రచారం చేస్తుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు విమర్శించారు. మండలంలోని ఏనుగుపాలెం గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం పర్యటించారు. ఎమ్మెల్యే స్వయంగా గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి నిష్పక్షపాలన చేస్తుంటే టీడీపీ అనవసరపు రాద్ధాంతం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీ



అధికారంలోకి వచ్చాక వృద్ధులకు పింఛన్లు, పేదలకు ఇంటి స్థలాలు, అర్హులందరికీ ఇతరత్రా పథకాలు అందించి ఎంతో మేలు చేశామన్నారు. మూడున్నరేళ్ళలోనే వినుకొండలో గతంలో ఎన్నడూ లేని అభివృద్ధి జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపిపి వెంకటరామిరెడ్డి, జెడ్పిటిసి రాజా, మండల వైకాపా కన్వీనర్ చెన్నయ్య, వినుకొండ సొసైటీ ప్రెసిడెంట్ నాసర్‌రెడ్డి, సీనియర్ నాయకులు రామతులసిరెడ్డి, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలన అంటే పన్నులతో దోపిడి చేయడమా..

### ...పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ప్రశ్న

**వినుకొండ, నవంబర్25, ప్రభాతవార్త:** పేదలపై పన్నులు వేసి సంక్షేమ పాలన చేస్తున్నామని గొప్పలు చెబుతున్న వైకాపాను రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పి ఇంటిదారి పట్టించడం ఖాయమని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు,మాజీ ఎమె మ్మల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి పంచాయితీ నాగిరెడ్డిపల్లి గ్రామంలో బాదుడే-బాదుడు కార్యక్రమం శుక్రవారం సాయంత్రం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న జీ.వీకి గ్రామస్తులు, మహిళలు, పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జీ.వీ గ్రామంలోని ప్రతి ఇంటింటికి తిరుగుతూ సమస్యలు తెలుసుకున్నారు. వైకాపా అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల ను ప్రజలకు



వివరించారు. వైకాపా ఒక చేత్తో రూపాయి ఇచ్చి మరో చేత్తో వంద రూపాయిలు వసూలు చేస్తూ పేదలను అడ్డగోలుగా దోపిడి చేస్తుందన్నారు. పింఛన్లు, పథకాల వర్తింపుకు కరెంటు వినియోగాన్ని ముడిపెట్టి పేదలకు, అర్హులకు అందాల్సిన లబ్ధిని వైకాపా ఎగొట్టుతుందని మండిపడ్డారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు పింఛన్లు తీసెసేందుకు వైకాపా కుట్ర చేస్తుందని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వినుకొండను అవినీతికి అడ్డాగా మార్చారని నిప్పులు చెరిగారు. ఇసుక, మద్యం, రేషన్, భూదందాలతో ఎమ్మెల్యే ఆయన అనుచరులు రెచ్చిపోతున్నారని విమర్శలు చేశారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు ఆకుమల్ల ఖాసిం కార్యకర్తలు, జీ.వీ అభిమానులు పాల్గొన్నారు.

# 9న భీమా సుగం పోర్టల్ విరమించుకోవాలని ధర్నా

**వినుకొండ, నవంబర్25, ప్రభాతవార్త:** ఇన్సూరెన్స్ రంగంలో ఐఆర్‌డిఏఐ ప్రవేశపెట్టిన భీమా సుగం పోర్టల్‌ను విరమించుకోవాలని ఎల్‌ఐసి ఏజంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. వినుకొండ బ్రాంచి కార్యదర్శి బొంకూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక బ్రాంచి ఆవరణలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ప్రసంగిస్తూ భీమా సుగం వల్ల ఏజంట్ల వ్యవస్థ దెబ్బతింటుందన్నారు. ఈ విధానాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 9న హైదరాబాద్ ఐఆర్‌డిఏఐ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టినట్లు కావున ఏజంట్లు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఆర్‌జె నరసింహారావు, ఎస్. కోటేశ్వరరావు, వి. శ్రీనివాసరావు, జి. నవీన్‌కుమార్, జి. సీతారామయ్య, ఏ. ఐరామూర్తి, వై. చంద్రశేఖర్, పి. మస్తాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మిరప పంట తెగుళ్ళ నివారణపై రైతులకు అవగాహన

**నూజెండ్ల, నవంబర్25, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన నూజెండ్ల, మండలంలోని కొత్తనాగిరెడ్డిపల్లె గ్రామాల్లోని మిరప పంటలను ఉద్యాన అధికారి షేక్ నబి రసూల్ ఆధ్వర్యంలో శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మిరపను ఆశించే తెగుళ్ళపై రైతులకు అవగాహన కల్పించారు. తెల్లనల్లి నివారణకు డైఫెన్థుయురాన్ 1.25 గ్రాములు లేదా స్పైరోమైసిఫెన్ 1 మి.లి లీటర్ నీటితో కలిపి పిచికారి చేయాలన్నారు. తెల్లదోమ నివారణకు ఎకరంకు 20 చొప్పున పసుపు రంగు జిగురు అట్టలను పొలంలో అమర్చాలన్నారు. తామర పురుగు నివారణకు సైయాన్ట్రనిలిప్రోల్ 240 మి.లీ. ఒక ఎకరానికి లేదా ఇమిడా క్లోప్రిడ్ 40 శాతం, ఫిప్రొనిల్ 40 శాతం 50 గ్రాములు



కలిపి పిచికారి చేయాలన్నారు. అలాగే కొండు ఎండు, కాయకుళ్ళు నివారణకు సూచనలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వై. గోపి, రైతులు పాల్గొన్నారు.

# టిఎన్ఎస్ఎఫ్ సంక్షేమ హాస్టల్ పోరుబాట పోస్టర్ ఆవిష్కరణ

**వినుకొండ, నవంబర్25, ప్రభాతవార్త:** టిఎన్ఎస్ఎఫ్ సంక్షేమ హాస్టల్ పోరుబాట పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక టీడీపీ కార్యాలయంలో శనివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు పాల్గొని పోస్టర్ ఆవిష్కరించారు. వైకాపా పాలనలో సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు తిష్ట వేశాయని వాటి పరిష్కారమే ధ్యేయంగా టిఎన్ఎస్ఎఫ్ పోరుబాట కార్యక్రమం చేపట్టిందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, సన్న బియ్యం సరఫరా, శిధిలావస్థకు చేరిన భవనాల పునర్‌నిర్మాణం, అదనపు మరుగుదొడ్లు, రీడింగ్ రూమ్‌లు, లైబ్రరీలు, స్టడీ టేబుల్స్, కుర్చీలు తదితర సమస్యలు పరిష్కారమే లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కూరపాటి



హనుమంతరావు, నియోజకవర్గ అధ్యక్షులు నర్రా కిషోర్, అధికార ప్రతినిధి ప్రశాంత్, సెక్రటరీ అబ్దుల్, ఉపాధ్యక్షులు వెంకట సాయి, జనరల్ సెక్రటరీ అబ్దుల్ భాష, సెక్రటరీ సంతోష్‌కుమార్, నర్సరావుపేట నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు భార్గవ్‌సాయి తదితరులు పాల్గొన్నారు.

# తక్కెళ్ళపాడులో దర్గా 14వ ఉరుసు మహోత్సవం

**దాచేపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త:** మండలంలోని తక్కెళ్ళపాడు గ్రామంలోనున్న సైదల్లిజానావలినాగుల్‌మీరా స్వామివార్ల దర్గాలో శుక్రవారం 14వ ఉరుసుమహోత్స వ కార్యాక్రమం వైభవంగా జరిగింది. దర్గాకు విద్యుత్ కాంతుల ఏర్పాటు చేసారు. ధర్మకర్త షేక్ గౌస్ ఆధ్వర్యంలో ఊరేగింపు కార్యాక్రమం చేపట్టారు. దర్గా ఉరుసును



సందర్శనార్థం జిల్లాలోని పలు ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 500మందికి అన్నదాన కార్యాక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.

# రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తికి తీవ్రగాయాలు

**నాదెండ్ల, నవంబర్25, ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గురు ్తు తెలియని వ్యక్తి తీవ్రగాయాల పాలయ్యాడు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పట్టణానికి చెందిన ఓ కుటుంబం కారులో గుంటూరు వైపు వెళుతుండగా గణపవరం డొంక ప్రవేశ ద్వారంలోకి రాగానే కారు స్లో చేయడంతో వెనుకనుండి వేగంగా మోటారు సైకిల్‌పై వస్తున్న గుర్తు తెలియని వ్యక్తి కారును ఢీ కోట్టాడు. బైక్ అదుపు తప్పడంతో ఆ వ్యక్తి పడిపోవడం జరిగింది. వెనుక నుంచి వస్తున్న లారీ అతని మీదనుంచి దూసుకు పోయింది. కాగా ఆ వ్యక్తి తీవ్రగాయాలపాలయ్యాడు. స్థానికులు అంబులెన్స్‌కు సమాచారం అందించారు. అతని వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించిన స్థానికులతో క్షతగాత్రుడు నోరు మెదిపి మాట్లాడలేకపోయాడు. క్షతగాత్రుడికి నడుముభాగాలు, చేతులు, కాళ్లు బాగా దెబ్బతిన్నాయని స్థానికులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియవలసి ఉన్నది.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# జగనన్న స్వచ్ఛ సంకల్ప కార్యక్రమం

**నకరికల్లు, నవంబర్ 25 ప్రభాతవార్త:** జగనన్న స్వచ్ఛ సంకల్ప కార్యక్రమాన్ని నకరికల్లు మండలంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శివశంకర్ నర్సింగపాడు గ్రామంలో లాంఛనంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కాఫీ విత్ క్లాప్‌మిత్ర కార్యక్రమం వినూత్నమైందని తెలిపారు. నర్సింగపాడు గ్రామంలో మిత్రాలు మరియమ్మ, రాజు, రమణ, దానయ్య తదితరులతో మాట్లాడి సమాధానాలు తీసుకున్నారు. వ్యక్తిత్వాన్ని



కార్యక్రమంలో కలెక్టర్ శివశంకర్

పెంపొందించే విధంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. వ్యక్తిగత సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. జిల్లాలో చెత్త నుండి సంపద కార్యక్రమంలో మూడు వేల మంది పని చేస్తున్నట్లు తెలిపారు. మిత్రాలు పట్టణ, గ్రామాల పరిశుభ్రతలో ప్రత్యేక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. రానున్న పండుగకు మిత్రాలకు బట్టలను అందజేస్తామన్నారు. అదే విధంగా ఇళ్ళ పట్టాలను, పింఛన్లను, వైద్య సహాయాన్ని అందిస్తామని కలెక్టర్ శివశంకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వరలక్ష్మి, తహశీల్దార్ సురేష్, ఎంపిడిఓ బి.శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ రామకోటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఇసిలో అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవం

**నరసరావుపేట, నవంబర్ 25 ప్రభాతవార్త :** నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. మహిళలపై హింస – నివారణ చర్యలు అనే అంశంపై వక్తలు మాట్లాడారు. బార్ అసోసియేషన్ నాయకులు కె.రాధిక మాట్లాడుతూ మహిళల హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. లైంగిక వేధింపులను ఆపేందుకు నిర్భయ చట్టం తీసుకురావడం జరిగిందన్నారు. వరకట్నం, అత్తమామలు, భర్తల వేధింపుల నుండి రక్షించేందుకు గృహ హింస చట్టం చేయడం జరిగిందన్నారు. మహిళలు వేధింపులు అధికంగా ఉంటే చట్టాలను తెలుసుకొని రక్షణ పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు లక్ష్మి, జయప్రద పాల్గొన్నారు.

# నరసరావుపేటలో ప్లాస్టిక్ పై ప్రత్యేక డ్రైవ్

**నరసరావుపేట, నవంబర్ 25 ప్రభాతవార్త :** నరసరావుపేట పురపాలక సంఘ పరిధిలో ప్లాస్టిక్‌పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర తెలిపారు. ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకున్న అనంతరం కమిషనర్ రవీంద్ర మాట్లాడారు. మల్లమ్మసెంటర్‌లోనూ, పల్నాడు బస్టాండ్ సెంటర్‌లోనూ, దుకాణాలలో ఉన్న 300 కేజీల ప్లాస్టిక్‌ను సీజ్ చేయడం జరిగిందన్నారు. యజమానులపై రూ.12వేల అపరాధ రుసుం విధించామన్నారు.



వ్యాపారులకు అనేక మార్లు హెచ్చరిక చేయడం జరిగిందన్నారు. పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజలకు ప్లాస్టిక్ కవర్లను విక్రయిస్తే జరిమానా విధిస్తామన్నారు. ప్లాస్టిక్ రహిత పట్టణంగా నిలిచేందుకు ప్రజలు సహకరించాలని కమిషనర్ డి.రవీంద్ర విజ్ఞప్తి చేశారు.

# టిఎన్ఎస్ఎఫ్ సంక్షేమ హాస్టల్ పోరుబాట

**నరసరావుపేట, నవంబర్ 25 ప్రభాతవార్త :** టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టల్ పోరుబాట కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు కూరపాటి హనుమంతరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని గిరిజన సంక్షేమ, గురుకుల, డిగ్రీ, ఇంటర్ వసతి గృహాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. విద్యార్థులను కలిసి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం వసతి గృహాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు హనుమంతరావుతో పాటు భార్గవ్‌సాయి, చిన్నబాబు, వీరయ్య, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వర్ కళాశాలలో లైఫ్ స్కిల్స్‌పై అవగాహన

**నరసరావుపేట, నవంబర్ 25 ప్రభాతవార్త :** ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు లైఫ్ స్కిల్స్ ఫర్ బెటర్ ఇంజనీరింగ్ అనే అంశంపై అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. జెఎన్‌టియు యూనివర్సిటీ అకడమిక్ ప్లానింగ్ డైరెక్టర్ డాక్టర్ కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అవసరానికి అనుగుణంగా టెక్నాలజీని మార్చుకోవాలన్నారు. ఇంజనీరింగ్



రంగంలో రాణించేందుకు నైపుణ్యత అవసరమన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మస్తాన్‌షరీఫ్, కార్యదర్శి కరీమ్, ప్రిన్సిపాల్ నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ సమావేశం

**నరసరావుపేట, నవంబర్ 25 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం సంఘం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు ఎం.సుబ్బారావు అధ్యక్షత వహించారు. రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ ప్రభుదాస్, గుంటూరు జిల్లా నాయకులు నరసింహారెడ్డి, బ్రహ్మం, రామానుజరావు హాజరయ్యారు. స్థానిక నాయకులు ఆదెయ్య, రాఘవయ్య, సత్యనారాయణ, అప్పిరెడ్డి, కృపాకరరావు, ఈశ్వరరెడ్డి, కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సుబ్రహ్మణ్యం, మంగయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు వివిధ అంశాలపై చర్చించారు. సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ కృషి చేస్తుందని పేర్కొన్నారు.

# లింగ వివక్షతలేకుండా చూడాల్సిన భాధ్యతప్రతి ఒక్క తల్లితండ్రులది

**యడ్లపాడు, నవంబర్ 25, ప్రభాతవార్త :** పిల్లలను అమ్మాయి, అబ్బాయి అనే లింగ వివక్షత లేకుండా సమానంగా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క తల్లితండ్రులపైన ఉన్నదని, దీనిని మనమందరం సక్రమంగా నిర్వహించుచూ సమాజ సర్వతోముఖావృద్ధికి తోడ్పాటు అందించాలని మండల పరిషత్ అధ్యక్షురాలు పిడతల ఝాన్సీసాగర్ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో



శుక్రవారం నిర్వహించి లింగ వివక్షతకు ఇక ముగింపు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలను తల్లితండ్రులు సక్రమమైన పద్ధతిలో పెంచవలెనని, గృహము నుండే వారికి సక్రమమైన మార్గమును పిల్లలకు నిర్దేశించిన యడలవారు మంచి మార్గంలో నడవగలరని తద్వారా గ్రామం, మండలం, జిల్లా, రాష్ట్ర మరియు దేశం హింసలేని, శాంతియుత దేశంగా అభివృద్ధి పథంలో ఉంటుందని, దీనిని మనమందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. మహిళలపై హింస నిర్మూలన కోసం అంతర్జాతీయ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో సిడిపివో శాంతకుమారి, ఎంపీడీవో వై హనుమరెడ్డి, ఏజీఎం స్త్రీ నిధి చెన్నకేశవులు, మండల సమాఖ్య సభ్యులు, స్త్రీనిధి మేనేజర్ శ్రీనివాసరావు, ఎపీఎం జీవన్, ఫీల్డ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది, ఇవోపిఆర్‌డి వరూధిని, ఎంఇవో శ్రీనివాస్, సెంటాన్స్ స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా నేతల మాటలు బూటకం

### : తెదేపా ముస్లిం మైనారిటీ విమర్శ

**చిలకలూరిపేట, నవంబర్25, ప్రభాతవార్త:** వైయస్ఆర్‌సిపి నాయకుల మాటలు వట్టి బూటకాలు అని తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటి నాయకులు అన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీమం త్రి ప్రత్తిపాటి తన హయంలో ముస్లిం మైనారిటిల కోసం 4ఎకరాల 60 సెంట్లు స్థలన్ని కేటాయించి దానిని ముని ్సపల్ కౌన్సిల్ సమావేశాలలో ఆమోదింపచే



శారన్నారు. ఆ స్థలాన్ని పోగొట్టకుండా నాయకులు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. మాజీ మంత్రి ప్రత్తిపాటిపై చేసిన ఆరోపణలు నిరాధారమన్నారు. దుల్హన్ పథకం గురించి వైసిపి నాయకులు మాట్లాడిన మాటలు అసత్యాలని తెలిపారు. ముస్లిం సోదరులు పార్టీలకు అతీతంగా ఉండాలి అంటే ముందుగా చర్చించుకోవాలని అన్నారు. మంత్రి విడదల రజనికి సన్మానం చేసేటప్పుడు వేదికపై వైసిపి పార్టీ జెండా ఏర్పాటు చేశారని అది పార్టీలకు అతీతంగా ఏ విధంగా అవుతుందని వారు ప్రశ్నించారు. మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుగారిపై, కుటుంబ సభ్యులపై వైసిపి వారు చేసిన ఆరోపణలు ఆరోపణలుగానే ఉన్నాయని ఏమీ నిరూపించలేకపోయారని అన్నారు. ఖబరస్థాన్‌కు మంత్రి విడదల రజని డబ్బులు ఇవ్వరని చెప్పింది మీరేనని, అక్కడ కొనుగోలు చేసిన కాగితాలను ప్రభుత్వం నుండి డబ్బుల కోసమని కౌన్సిల్‌లో పెట్టింది మీరేనని, స్వంత డబ్బుతో మంత్రి గారు ఇస్తానన్నారుగా అని మేము అడిగితే ఈ విషయం విడదల రజనికి తెలియదని మీరే చెప్పారని ఇవన్ని ఏమిటని ప్రశ్నించారు. ఇకనైనా ముస్లిం ప్రజలను మోసం చేసి రాజకీయంగా పబ్బం గడుపుకునేందుకు ప్రయత్నం చేయవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్, రాష్ట్ర టిడిపి మహిళ ప్రధాన కార్యదర్శి జరీనా సుల్తానా, షేక్ అజారుద్దిన్, షేక్ జానీభాష, యస్‌యంయస్ సుభాని, షేక్ కమాల్‌భాష తదితర టిడిపి ముస్లిం మైనారిటి నాయకులు పాల్గొన్నారు.

# 'అబ్దుల్ కలాంను స్ఫూర్తిగా తీసుకోవాలి'

**చిలకలూరిపేట, నవంబర్25, ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థిని, విద్యార్థులు కష్టపడి ప్రయోగాలు చేసి బాగా చదువుకొని మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం లాగా తయారవ్వాలి అని అందుకు అబ్దుల్ కలాంను స్ఫూర్తిగా తీసుకోవాలని మండల విద్యాశాఖాధికారి కె లక్ష్మీ అన్నారు. పట్టణ ంలో పండరీపురంలో



ఉన్న భారతరత్న ఇందిరాగాంధీ హైస్కూల్‌లో శు క్రవారం సైన్స్ ఎగ్జిబిషన్‌ను రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు తయారుచేసిన పలు వస్తువులు సైన్స్ ఎగ్జిబిషన్‌లో ఆకర్షణగా నిలిచాయి. సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఆమె పరిశీలించి విద్యార్థినీలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థినిల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ మస్తాన్‌వలికి చైర్మన్ పరామర్శ

**చిలకలూరిపేట, నవంబర్25, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన 16వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ మస్తాన్‌వలి తల్లిగారు మృతిచెందారు. కాగా శుక్రవారం మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, వైసిపి నాయకుడు విడదల గోపి మస్తాన్‌వలి నివాసానికి వెళ్లి వారి తల్లి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం



మస్తాన్‌వలిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కొమరవల్లిపాడు సొసైటి ఛైర్మన్ తోట బ్రహ్మస్వాము లు, పట్టణ వైసిపి పార్టీఅధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, స్టేట్ మైనారిటి కార్పోరేషన్ డైరక్టర్ షేక్ దరియావలి, షా, అలిమియా, అల్లాభక్షు, షేక్ అబ్దుల్ గని, జాలాది సుబ్బారావు, ఆర్కె, బాజీ, మరియు పసుమర్రు వైసిపి నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

# 'వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి'

**చిలకలూరిపేట, నవంబర్25, ప్రభాతవార్త:** వడ్డెర కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర వడ్డెర సంఘం అధ్యక్షుడు పల్లపు శివయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మున్సిపల్ కార్యాయలం వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వడ్డెర కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చటంతోపాటు వడ్డెర కార్పోరేషన్‌కు వెయ్యి కోట్లు కేటాయించి, అమరావతి రాజధాని



ప్రాంతంలో వడ్డెర భవనం నిమిత్తం ఎకరం స్థలం కేటాయించాలి అని అన్నారు. అంతేకాకుండా ప్రతి జిల్లాలో వడ్డెర భవనం ఏర్పాటు చేయాలని, వడ్డెరలకు విదేశి విద్య నిమిత్తం రూ 30లక్షలు ప్రభుత్వం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక సంఘం అధ్యక్షుడు కె శ్రీనివాస రావు, పల్నాడు జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షుడు తిరుమలకోండ నరసింహారావు, బాపట్ల జిల్లా యూత్ అధ్యక్షుడు కె శివరామకృష్ణ, పర్చూరు నియోజకవర్గ యువజన అధ్యక్షుడు కుంచాల శివకృష్ణ, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# 'కాఫీ విత్ మిత్రాస్' ప్రారంభం

**నాదెండ్ల, నవంబర్25, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాదెండ్లలో ఘన వ్యర్థాల నిర్వహణ షెడ్‌నందు కాఫీ విత్ మిత్రాస్ ప్రో గ్రాంను శుక్రవారం ప్రారంభించారు. ఈ సమావేశంలో పాల్గొన ప్రత్యేక అధికారి ధనలక్ష్మీ ఘనవ్యర్థాల నిర్వహణ గురించి, చేయవలసిన విధానాల గురించి క్లాప్ మి త్రాస్‌కు పలు సూచనలు చేశారు. అనంతరం యంపిడిఒ



జాకీర్‌హుస్సేన్‌ను, ప్రత్యేక అధికారి ధనలక్ష్మీని క్లాప్ మి త్రాస్ సనా ్మనించారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ భారత్, యంఇఒ ఆంజనేయులు, పంచాయితి కార్యదర్శి మరియు క్లాప్ మిత్రాలు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### : జిల్లా వైద్య అరోగ్య శాఖాధికారి శోభారాణి

**యడ్లపాడు, నవంబర్ 25, ప్రభాతవార్త :** పరిసరాలలో నీటినిల్వలు నిలవకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు కుట్టకుండా దోమ తెరలు ఉపయోగించుకోవాలని, మురుగునీరు కాల్వలు అన్నిటిని కూడా నీరు నిల్వలు లేకుండా ఉండాలని పల్నాడు జిల్లా వైద్య అరోగ్య శాఖాధికారిణి జి శోభారాణి తెలిపారు. యడ్లపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో శుక్రవారం ఫ్రైడె-డ్రైడె కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార యక్రమంలో అమె ముఖ్యఅతిథిగా పాల్గొని కాలనీ వాసులకు



దోమలు వలన కలిగే మలేరియా, డెంగ్యూ జ్వరములు రాకుండా తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు. అనంతరం కాలనీలో గతంలో మలేరియా జ్వరంబారిన పడ్డ విద్యార్థినిని కలసి అమె అరోగ్య పరిస్థితి గురించి వాకబు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి కె రవీంద్ర రత్నాకర్, యడ్లపాడు పిహెచ్‌సి సూపర్ వైజర్ వి రాజశేఖర్, ఎన్ సెర్పి, ఎఎన్ఎమ్ పి పార్వతి, వెంకటేశ్వర్లు, చిలకలూరిపేట మలేరియా అధికారి నారాయణ, మలేరియా సిబ్బంది, అషావర్కర్‌లు తదితరులు పాల్గొన్నారు.

# 70వ రోజుకు చేరిన ఉచిత అన్నా క్యాంటిన్

**సత్తెనపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త :**

మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్న క్యాంటిన్ శుక్రవారం 70వ రోజుకు చేరుకుంది. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్‌లో రోజూ వందల సంఖ్యలో పేదలకు ఉచితంగా అన్నదానం నిర్వహించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని వై.వి.ఆంజనేయులు తెలియజేశారు.

# గంజాయి విక్రేత పట్టివేత



**సత్తెనపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త :** మండలంలోని పలు గ్రామాలో గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించి సి.ఐ. ఆర్.ఉమేష్ తెలిపిన వివరాల ప్రకారం ముప్పాళ్ళ మండలం తొండపి గ్రామానికి చెందిన షేక్.జాన్‌సైదా వివిధ ప్రాంతాల్లో గంజాయి కొనుగోలు చేసి సత్తెనపల్లి, చుట్టుపక్కల గ్రామాలలో విక్రయిస్తుంటాడు. ఈ క్రమంలో రెండు కిలోల గంజాయితో ద్విచక్ర వాహనంపై తొండపి గ్రామం నుండి మాదల గ్రామానికి వస్తున్నాడని సమాచారం రావడంతో ముప్పాళ్ళ ఎస్.ఐ. ఎం.పట్టాభి తమ సిబ్బందితో కలిసి దాడి చేసి అతని వద్ద నుండి 2 కిలోల గంజాయి, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. నిందితుడిని శుక్రవారం కోర్టులో హాజరుపరచగా డిసెంబర్ 8వతేదీ వరకు కోర్టు రిమాండ్ విధించినట్లు సి.ఐ.తెలిపారు.

# హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోవులకు పచ్చగడ్డి, తోటకూర, బెల్లం సమర్పణ

**సత్తెనపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త :** పట్టణంలోని ఆవుల సత్రం నందు గల గోవులకు హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఫౌండేషన్ పల్నాడు జిల్లా అధ్యక్షురాలు మాలెంపాటి సౌజన్య పుట్టిన రోజు సందర్భంగా గోవులకు పచ్చగడ్డి, తోటకూర, బెల్లం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంచర్ల బుల్లిబాబు మాట్లాడుతూ గోమాతను పూజించడం వలన సకల సంపదలు లభిస్తాయన్నారు. సమస్త మానవాళి విశ్వసించిన గోమాతను పూజిస్తే ఎంతో పుణ్యం లభిస్తుందన్నారు. సౌజన్య మాట్లాడుతూ సనాతన ధర్మాలలో ఆవుని గోమాత అంటారని, గోవుకి తల్లి స్థానం ఇచ్చి ఆదరించిన సంస్కృతి సంప్రదాయం ఉన్న దేశం మన భారతదేశం అని అన్నారు. కావున ఆవులకు సేవ చేయడం జరిగిందని గోసేవ చేద్దాం గోమాతను రక్షించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ ఫౌండేషన్ సభ్యులు నాని, ఆవుల సత్రం బృందం తదితరులు పాల్గొన్నారు.




# స్మశానంలో పూడ్చిన గర్భస్థ మృత శిశువుకు శవపరీక్ష

**పెదకూరపాడు, నవంబర్ 25 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని సత్తెనపల్లి - అమరావతి రోడ్డులో గల స్మశానవాటికలో గుర్తు తెలియని గర్భస్థ మృత శిశువుకు పూడ్చిపెట్టారనే విషయమును పెదకూరపాడు సచివాలయం-1 వీఆర్ఓ నరసింహారావు తెలుసుకొని తదుపరి చర్య నిమిత్తం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని అమరావతి రోడ్డులో గల స్మశాన వాటిక వద్ద పెదకూరపాడు తహాశీల్దార్ ఉత్తర్వుల మేరకు పెదకూరపాడులో తహాశీల్దర్ సమక్షంలో శవ పరీక్షను అమరావతి ప్రభుత్వ ఆసుపత్రి టీమ్ ఆఫ్ డాక్టర్స్ ద్వారా నిర్వహించారని ఎస్.ఐ. కృష్ణారావు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# జై భీమ్ భారత్ పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా విజయకుమార్



**సత్తెనపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త :** జై భీమ్ భారత్ పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా పట్టణానికి చెందిన యువ న్యాయవాది విజయకుమార్ ఎంపికయ్యారు. ఈయనను శుక్రవారం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది, విశ్రాంత న్యాయమూర్తి జడా శ్రావణ్‌కుమార్ నియమించారు. విజయ్‌కుమార్ ఎంపిక పట్ల పలువురు అభినందనలు తెలిపారు. విజయ్‌కుమార్ రాజకీయంగా ఎంతో ఎత్తుకు ఎదగాలని, బాధిత దళితులకు, అర్హులైన, నిర్లక్ష్యానికి గురవుతున్న దళితుల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు.

# మహా స్తూపాన్ని దర్శించి పూజలు నిర్వహించిన బౌద్ధ సమాఖ్య బృందం



**అమరావతి, నవంబర్ 25 ప్రభాతవార్త :** భౌటాన్‌లోని 24 జిల్లాలకు సంబంధించిన అంతర్జాతీయ బౌద్ధ సమాఖ్య ఉన్నతస్థాయి సభ్యుల బృందం తమ ఎనిమిది రోజుల బౌద్ధమత పవిత్ర స్థలాల సందర్శనలో భాగంగా శుక్రవారం అమరావతి మ్యూజియం, స్తూపం సందర్శించారు. వారికి మ్యూజియం అసిస్టెంట్ ఆర్కియాలజీ సూర్యప్రకాష్ మ్యూజియం విశేషాలను, చరిత్ర గురించి వివరించారు. అనంతరం వారు మహాస్థూపాఈన్ని దర్శించి పూజాధి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమలంలో భారత పురావస్తుశాఖ అధికారి కన్జర్వేషన్ అసిస్టెంట్ నవీన్‌కుమార్, మ్యూజియం సిబ్బంది చిన్నబాబు, శ్రీకాంత్, తెలుగు రాష్ట్రాల పోలీస్, టూరిజం శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పరివర్తనలో అన్నదాన కార్యక్రమం



**సత్తెనపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త :** స్థానిక పల్లవి డిజిటల్ స్టూడియో చింతక్రింద సాంబశివరావు, శివప్రసాద్‌ల తల్లి వీరాంజమ్మ 10వ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం పట్టణంలోని పరివర్తన చెవిటి, మూగ ఆశ్రమ పాఠశాల నందు అన్నదాన కార్యక్రమం జరిగింది. అలాగే విద్యార్థులకు బిస్కెట్లు, అరటిపండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సాంబశివరావు కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

# మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, లైంగిక వేధింపులను అరికట్టాలి



**పెదకూరపాడు, నవంబర్ 25 ప్రభాతవార్త :** మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలని లింగ వివక్షత చూపరాదని పెదకూరపాడు మండల సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కచేరి సెంటర్ నుండి తహాశీల్దార్ కార్యాలయం వరకు యానిమేటర్లు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మహిళలపై జరుగుతున్న అరాచకాలు, లింగ వివక్షణ లను అరికట్టాలంటూ నినాదాలు చేస్తూ పురవీధుల్లో తిరిగారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం సిసిలు పాల్గొన్నారు.

# గణపవరంలో కాఫీ విత్ క్లాస్ మిత్ర పోగ్రాం

**రాజుపాలెం, నవంబర్ 25 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని గణపవరం గ్రామంలో శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా డబ్ల్యూపిసి షెడ్డు నందు కాఫీ విత్ క్లాస్ మిత్ర ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ముందుగా క్లాప్ మిత్ర, షేడ్ మిత్రులను సన్మానం చేసి ప్రజలకు పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రై డేను పాటించాలని, గుంతలలో మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, ఇండ్లలో నీటి నిల్వలు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి పరిసరాల్లో పాత టైర్లు, కొబ్బరి చిప్పలు సీసాలు ప్లాస్టిక్ కవర్లో వాడిన టీ కప్పులు ఎప్పటికప్పుడు తొలగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ కె.సంజీవరావు, తహాశీల్దార్ శివారెడ్డి, ఎంపిడిఓ తలుపుల శ్రీనివాసరావు, పిఓఆర్‌డి ముక్కంటి, పల్నాడు జిల్లా డిఎల్‌పిఓ, ఎంఈఓ మల్లికార్జునశర్మ, హౌసింగ్ ఏఈ, ఏపిఎం, ఎంపిపి తేలుకుట్ల రాజేశ్వరి, సర్పంచ్ గనుపల్లి వెంకటరమణ, బీరవల్లిపాయ సర్పంచ్ పసుపులేటి సాంబశివరావు, వివోఏలు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# పంట దిగుబడి అంచనా



**బెల్లంకొండ, నవంబర్ 25 ప్రభాతవార్త :** ప్రధానమంత్రి పంటల భీమా పథకం ద్వారా రైతుల పంటల దిగుబడి అంచనా నిమిత్తం పల్నాడు కార్యాలయ పర్యవేక్షకుడి డిసిపిఓ అధికారి ముక్తేశ్వరరావు, నాగిరెడ్డిలు రెడ్డిపాలెం గ్రామాన్ని సందర్శించారు. రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పంట కోత ప్రయోగం చేయడం జరిగింది. ఐదు మీటర్ల విస్తరణలో 15.81 కిలో గ్రాముల ధాన్యం దిగుబడి వచ్చింది. సగటు ఎకరాకు 30 బస్తాలు వచ్చినట్లు అంచనా వేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ కృష్ణయ్య, ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ అధికారి వంశీకృష్ణ, రైతు వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

## - ప్రిన్సిపాల్ రాయల్ మేరి



**మాచర్ల, నవంబరు 25 ప్రభాతవార్తః** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపాల్ రాయల్ మేరి అన్నారు. గుంటూరు జిల్లా తాడికొండ జడ్పీ హైస్కూల్‌లో ఈనెల 23, 24 తేదీల్లో నిర్వహించిన సెలక్షన్స్‌లో రాష్ట్రస్థాయి అండర్-14, అండర్-17 విభాగాల్లో తమ హైస్కూల్‌కు చెందిన హేమంత్ గణేష్ పార్థసారధి, రాజేష్ అశోక్ సాయిరాంలు ఎంపికైనట్లు చెప్పారు. ఈ విద్యార్థులు వచ్చే నెల 21, 22, 23 తేదీల్లో శ్రీకాకుళం జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. విద్యార్థులు పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం హైస్కూల్‌లో విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ కృపామేరి, పీఈటీ కుమార్, కోచ్ బాలకృష్ణ ప్రతాప్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలల్లో పారిశుద్ధ్యం మెరుగుపరచాలి

## ఎంపీడీవో సురేష్ విజయ్‌కుమార్

**మాచర్ల, నవంబరు 25 ప్రభాతవార్తః** గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరచాలని ఎంపీడీవో సురేష్ విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని తాళ్లపల్లిలో జరిగిన కాఫీడే విత్ క్లాప్ మిత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పారిశుధ్య కార్మికులకు ఆయన పలు సూచనలు చేశారు. పారిశుధ్యం మెరుగా ఉంటే సీజనల్ వ్యాపించకుండా ఉంటాయన్నారు. పారిశుధ్యం మెరుగుపై కార్మికులు శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ కోటేశ్వరరావు, సర్పంచ్ వెంకట్రామయ్య, ఉప సర్పంచ్ యండ్ర గాలయ్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్ ఎగ్జిబీషన్లు



**దుర్గి, నవంబర్ 25, ప్రభాతవార్త :** విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్ ఎగ్జిబీషన్లు ఎంతగానో దోహదపడతాయని జెడ్పిటిసి సభ్యులు శెట్టిపల్లి యలమంద అన్నారు. శుక్రవారం దుర్గి, ఓబులేశునిపల్లె హైస్కూళ్ళలో సైన్స్ ఎగ్జిబీషన్ జరిగింది. దుర్గి హైస్కూల్‌లో జరిగిన ఎగ్జిబీషన్‌ను జెడ్పిటిసి సభ్యులు శెట్టిపల్లి యలమంద ప్రారంభించారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరుచుకొని లక్ష్యసాధనకై కృషి చేసి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. మానవ పరిణామ కార్యక్రమాన్ని సైన్స్ ద్వారా తెలుసుకోవచ్చున్నారు. సైన్స్ ద్వారానే అనేకమంది మేధావులు తమ ప్రతిభను కనబరిచి ఉన్నత శిఖరాలకు ఎదిగారని వారిని స్ఫూర్తిగా తీసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకొని ఉన్నత శిఖరాలనధిరోహించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో యంఈఓ అల్లిసురేష్, పాఠశాల హెచ్.యంలు మల్లిఖార్జునరావు, సుబ్బరామయ్య, యస్‌యంసి చైర్మన్లు తోటకూర వెంకటేశ్వర్లు, జలగం నరసింహరావు, ఉపాధ్యాయులు భీమా వెంకటప్పారావు, ఆలేటి రమేష్, కొమెరబత్తిన ఉషా, కోటా నీలిమా, దుర్గి సర్పంచ్ చాట్ల శాంతరమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి అందిన సంక్షేమం

## - ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కి గడప గడపలో ఘన స్వాగతం

**అమరావతి, నవంబర్ 25 ప్రభాతవార్త :** మండలంలోని మునగోడులో గడపగడపకు మన ప్రభుత్వం జనసముద్రం మధ్య సాగింది. వందలాది మంది కార్యకర్తలు, అభిమానుల మధ్య ఎమ్మెల్యే నంబూరు శంకరరావు గ్రామంలో పర్యటించారు. మొదట దివంగత నేత వై.ఎస్.రాజశేఖరరెడ్డి, అంబేద్కర్, జగ్జీవన్‌రామ్‌ల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్సీ కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభించారు. ప్రతి గడపకు వెళ్ళి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అందుతున్న సంక్షేమ సాయం, చేసిన అభివృద్ధిని గురించి ప్రజలకు వివరించారు. అన్ని పథకాలు సక్రమంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంట్లో నవరత్న సంక్షేమ పథకాలు అందుతుండడంతో అన్నివర్గాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ మునగోడులో అభివృద్ధి, సంక్షేమం కోసం రూ.16 కోట్లకు పైగా ఖర్చు చేశామన్నారు. సిఎం జగన్ అందిస్తున్న నవరత్నాల ద్వారా మునగోడులో రూ.11 కోట్ల 32 లక్షలు పేదల ఖాతాల్లో జమ చేశామన్నారు. రైతు భరోసా, అమ్మఒడి వంటి ఎన్నో పథకాల ద్వారా పేదలకు లబ్ది చేకూరుస్తున్నామన్నారు. ప్రతిపక్షాలు చెబుతున్న కల్లబొల్లి కబుర్లు వినకుండా మీ ఇంట్లో జరిగిన మంచిని చూసి తమను ఆశీర్వదించాలని కోరారు.

**మునగోడులో రూ.16 కోట్లతో సంక్షేమాభివృద్ధి...**

అమరావతి మండలంలోని మునగోడులో మూడున్నరేళ్ళలో సుమారు రూ.16 కోట్లతో అభివృద్ధి, సంక్షేమం జరిగాయి. సిఎం జగన్ అందిస్తున్న నవరత్నాల ద్వారా రూ.11.32 కోట్లు పేదల ఖాతాల్లో జమ అయ్యాయి. రైతు భరోసా పథకం ద్వారా రూ.2 కోట్ల 16 లక్షలు, అమ్మఒడి ద్వారా రూ.1 కోటి 64 లక్షలు, విద్యాదీవెన, వసతి దీవెన పథకాల ద్వారా రూ.81 లక్షలు లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయ్యాయి. మునగోడు సచివాలయ పరిధిలో సుమారు రూ.4.84 కోట్లతో పలు అభివృద్ధి పనులు జరిగాయి. గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ వెల్‌నెస్ సెంటర్ నిర్మించారు. నాడు-నేడు పథకం ద్వారా 4 స్కూళ్ళలో రూ.1.43 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేశారు. ముస్లిం కమ్యూనిటీ హాల్, సి.సి.రోడ్లకు రూ.53 లక్షలు ఖర్చు చేశారు. గ్రామంలో రూ.18 లక్షలతో గ్రావెల్ రోడ్లు వేశారు. జల జీవన్ మిషన్ కింద ఇంటింటికి సురక్షిత మంచినీరు అందించే పథకం ద్వారా రూ.76.90 లక్షలు మంజూరయ్యాయి. ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. ఇవికాక పెన్షన్ల రూపంలో మూడున్నరేళ్ళలో రూ.3.95 కోట్లు పేదల ఖాతాల్లో జమ కావడం విశేషం. మునగోడులో 139 మందికి జగనన్న కాలనీలో ఇళ్ళ స్థలాలు లభించాయి.



**రేపు మునగోడులో రెండవ రోజు కొనసాగనున్న గడపగడపకు మన ప్రభుత్వం...**

అమరావతి మండలంలోని మునగోడు సచివాలయ పరిధిలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రెండవ రోజు కొనసాగనుంది. సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొననున్నారు. సంబంధిత సిబ్బంది, వాలంటీర్లు, సంబంధిత అధికారులు, వైకాపా ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొనాలని కోరారు.

# పల్నాటి వీరారాధన ఉత్సవాల్లో మందపోరు

**కారంపూడి, నవంబరు 25 ప్రభాతవార్తః** పల్నాటి వీరారాధన ఉత్సవాల్లో మందపోరు ఘట్టం శుక్రవారం జరిగింది. బ్రహ్మనాయుడ, మలిదేవరాజులు అరణ్యవాసం చేస్తున్న సమయంలో వారి గోసంపదను నాగమ్మ వర్గీయులు తరలించుకు పోతారు. సర్వసైనాధ్యక్షుడైన కన్నమదాసు విశేష ధైర్య సాహసాలు ప్రదర్శించి గోసంపదను రక్షిస్తాడు. నాగమ్మ వర్గీయులను హతమారుస్తాడు. కోడి పందాల్లో ఓడిపోయిన మలిదేవరాజు మండాది గ్రామం చేరుకొని అక్కడే స్థిర నివాసం ఏర్పాటు చేసుకొని వైభవంగా ఉంటారు. నాగమ్మ అసూయతో అట్టుడిగిపోతుంది. నలగామరాజుతో ప్రభు.. నా మనవి వినండి.. పాడుబడిన ఊళ్లను మనకు వదిలివెళ్లి వాళ్లు మనకంటే బలంగా, వైబవంగా ఉంటున్నారని, మాచర్ల రాజ్యాన్ని కళలోనైనా తలుచుకోకూడదని అంటుంది. పల్నాటి వీరగాథను వీరాచార వంతులు వీర్ల దేవాలయంలో ఆలపించారు. వీరాచారవంతుల చేసిన కత్తిసాము ఆకట్టుకుంది. తెలుగు రాష్ట్రాల్లో ఉన్న వీరాచారవంతులు అధిక సంఖ్యలో ఉత్సవాల్లో పాల్గొన్నారు. వీర్ల దేవాలయం, వీర్ల అంకమ్మ, చెన్నకేశవస్వామి ఆలయాల్లో పూజలు జరిపారు. దైవాలు (కొణతములు) గ్రామోత్సవం జరిపారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి పిడుగు తరుణ్‌చెన్నకేశవ అయ్యావారు, పీఠం నిర్వాహకుడు బొగ్గరం విజయ్, ఆచార వంతులు పాల్గొన్నారు.



గ్రామోత్సవానికి వస్తున్న దైవాలను పీఠాధిపతితో కలిసి తిలకిస్తున్న కలెక్టర్, ఎస్పీ

# విశేష ధైర్య సాహసాలు గల వనిత నాయకురాలు నాగమ్మ



**కారంపూడి, నవంబరు 25 ప్రభాతవార్తః** చిన్నతనం నుంచే విశేష ధైర్య సాహసాలు గల వనిత నాయకురాలు నాగమ్మ. కరీంనగర్ జిల్లా సబ్బి మండలం, ఆరవెల్లికి చెందిన చౌదరి రామిరెడ్డి అనే పెద్ద రైతుకు జన్మించింది నాగమ్మ. గ్రామంలో తరచుగా అతివృష్టి, అనావృష్టితో ఇబ్బంది పడుతూ ఉండేవారు. ఆ బాధను తట్టుకోలేక పల్నాడు ప్రాంతంలోని జిట్టగ్రామాలపాడు గ్రామానికి వలస వచ్చి స్థిరపడ్డారు. తను ముందుగా వచ్చిన తరువాత తన కుమార్తె నాగమ్మ, మేనమామ మేకపోతుల జగ్గారెడ్డి, అతని కుమారుడు సింగారెడ్డిలు కూడా గ్రామాలపాడుకు తెచ్చారు. ఆరవెల్లి నుంచి వచ్చేటప్పుడు చౌదరి రామిరెడ్డి ధన ధాన్యాలతో, గొప్ప సంపదతో వచ్చాడు. ఆ రోజుల్లో మోతుబరైన గొప్ప రైతుగా, అతిథి మర్యాదలతో, నిత్య అన్నదాలతో చుట్టుపక్కల గ్రామాల వారికి పెద్ద దిక్కుగా ఉండేవాడు. కొంత కాలం తరువాత తన మేనమామ జగ్గారెడ్డి కుమారుడు సింగారెడ్డితో బాల్యంలోనే ఎనిమిదో యేటా నాగమ్మకు వివాహం జరిపించాడు. రెండవ ఆరనగండ్ల యుద్ధంలో ఉత్తరేశ్వరుడి తరుపున యుద్ధంగా పాల్గొని కన్నమదాసు చేతిలో చౌదరి రామిరెడ్డి, జగ్గారెడ్డి, సింగారెడ్డి మృతిచెందుతారు. ఇది బ్రహ్మనాయుడు ఆదేశం మేరకు జరిగిందని నాగమ్మ కక్ష పెంచుకొని బాల్యంలోనే భర్తను కోల్పోయి విధవరాలిగానే ఉంది. శివభక్తురాలైన నాగమ్మ శివారాధనతో నిత్యం ఆధ్యాత్మిక చింతనతోనే కాలం గడుపుతుంది. నాగమ్మను మగ పిల్లాడిలా పెంచాడు రామిరెడ్డి. గ్రామంలో ఎలాంటి సమస్యలు వచ్చినా వాటిని తక్షణమే పరిష్కరించేది. అందుకే ఆమెను ప్రజలు నాయకురాలు అని పిలిచేవారు. నలగామరాజు పాలనలో నాయకురాలు నాగమ్మ మంత్రిగా పనిచేసింది. తొలి మహిళా మంత్రి కావడం పల్నాటి ప్రజలు చేసుకున్న అదృష్టం. శివభక్తురాలిగా ఉంటూ ప్రజల కోసం చెరువులు, కుంటలు తవ్వించి, అన్నసత్రాలు ఏర్పాటు చేసి పేదలకు అన్నదాతాలు ఏర్పాటు చేసింది.

# పీహెచ్‌సీ ఆధ్వర్యాన ఉచిత వైద్య శిబిరం



**కారంపూడి, నవంబరు 25 ప్రభాతవార్తః** పల్నాటి వీరారాధన ఉత్సవాల సందర్భంగా వీర్ల దేవాలయం ప్రాంగణంలో పీహెచ్‌సీ ఆధ్వర్యాన ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. ఉత్సవాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు అదనపు డీఎంహెచ్‌వో చంద్రశేఖర్ అన్నారు. దూర ప్రాంతాల నుంచి ఉత్సవాలకు వచ్చిన ప్రజలకు వైద్య శిబిరం అందుబాటులో ఉందన్నారు. వైద్య శిబిరంలో వైద్యాధికారి బత్తుల దుర్గారావు, డాక్టర్ మణికంఠ సిబ్బంది పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ క్రాంతి పథకం ఆధ్వర్యాన స్టాల్ ఏర్పాటు



**కారంపూడి, నవంబరు 25 ప్రభాతవార్తః** డ్వాక్రా మహిళలు సొంతంగా ఏర్పాటు చేసిన వస్తువులను పల్నాటి వీరారాధన ఉత్సవాల సందర్భంగా వీర్ల దేవాలయ ప్రాంగణంలో వైఎస్ఆర్ క్రాంతి పథకం ఆధ్వర్యాన స్టాల్‌ను ఏర్పాటు చేశారు. స్టాల్‌లో రకరకాల రంగులతో తయారు చేసిన ప్లాస్టిక్ పువ్వులను ఉత్సవాలకు వచ్చే ప్రజలు తిలకించేందుకు ఉంచారు. అలాగే రకరకాల పచ్చళ్లు, కారపొడులను తయారు చేసి ప్రజలు ఏ విధంగా వినియోగించుకోవాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ఆశీర్వాదం, సీసీలు వీరకుమారి, మల్లేశ్వరరావు, డ్వాక్రా యానిమేటర్లు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ



**దుర్గి, నవంబర్ 25, ప్రభాతవార్త :** దుర్గి బీసి హాస్టల్ విద్యార్థులకు శుక్రవారం దుప్పట్ల పంపిణీ జరిగింది. మండలపరిషత్ అధ్యక్షులు ఏచూరి సునీతాశంకర్, జెడ్పిటిసి సభ్యులు శెట్టిపల్లి యలమంద చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. హాస్టల్ వార్డెన్ బెనహర్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన కార యక్రమంలో దుర్గి జిల్లాపరిషత్ హైస్కూల్ హెచ్.యం మల్లిఖార్జునరావు, యస్‌యంసి చైర్మన్ తోటకూర వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు గురించి రైతులకు అవగాహన

**అమృతలూరు, నవంబరు 25, ప్రభాతవార్తః** రైతులు తాము పండించిన ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రాలలో విక్రయించుకోవచ్చని పొన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు సిహెచ్ తిరుమలదేవి అన్నారు. శుక్రవారం తురుమెళ్ళ, ప్యాపర్రు రైతు భరోసా కేంద్రాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఆర్‌బికెలో



ఉన్న టెక్నికల్ సిబ్బంది ధాన్యం నాణ్యతను పొలంవద్దనే పరీక్షించటం జరుగుతుందన్నారు. ప్రభుత్వం సాధారణ రకానికి కి ంటాకు రూ.2040లుగా, గ్రేడ్ ఎ రకం రూ.2060లుగా నిర్ణయించారన్నారు. ఈ సందర్భంగా ఎఓ లోకేశ్వరి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం మద్దతు ధర పొందుటకు పాటించాల్సిన నాణ్యతా ప్రమాణాలగురించి రైతులకు తెలియజేశారు. వ్యర్థపదార్థాలు 1 శాతం, చెత్త, తాలు 1 శాతం, చెడిపోయిన , రంగుమారిన విత్తనాలు 5శాతం, పరిపక్వముగాని ధాన్యం 3 శాతం, కేళిలు ధాన్యం 6 శాతం, తేమ 17 శాతం, ప్రమాణాలు ఉండునట్లుగా చూసుకోవాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్యాపర్రు సర్పంచ్ జి హేమచంద్రశ్రీనివాస్, ఎఇఓ శ్రీకాంత్, విఎఎ మణికంఠ, బాలభాస్కర్, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

# రాజకీయాలవల్లే భద్రతా మండలిలోప్రతిష్టంభన

# ముంబయి పేలుళ్ల ఉగ్రనేతల నిషేధిత జాబితాపై భారత్ గుర్రు

**ఐక్యరాజ్యసమితి, నవంబరు 25:** భారత్‌లోని ఆర్థికరాజధాని ముంబయిమహానగరంలో జరిగిన 26/11 దాడుల కుట్రదారులను నిషేధిత జాబితాగా ప్రకటించడంలో కొంత ప్రతిష్టంభన ఏర్పడిందని, గతంలో కొన్ని రాజకీయ కారణాలవల్లనే ఇలా స్తంభించిపోయిందని సమితిలోనిశాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ పేర్కొన్నారు.సమితి భద్రతామండలి సంయుక్త నివేదికవరంగా ఆమె మాట్లాడుతూ ఇలాంటి నిష్క్రియలవల్లనే నిందితులు స్వేచ్ఛగా తిరిగేందుకు అవకాశం కల్పించినట్లవుతుందని, అంతేకాకుండా మరిన్ని సరిహద్దు అంతర్జాతీయ ఉగ్రవాదచర్యలకు పాల్పడేందుకు ఊతం ఇచ్చినట్లవుతుందని, ప్రత్యేకించి భారత్‌పై మరిన్ని దాడులకు పురిగొలిపినట్లవుతుందని ఆమె అన్నారు. 2008 నవంబరు పదో తేదీ పది మంది ఉగ్రవాదులు ముంబయి మహానగరంలోకి సముద్ర మార్గం గుండా ప్రవేశించారని, అదికూడా పొరుగుదేశం పాకిస్థాన్‌నుంచేనని నాలుగురోజులపాటు మహానగరంలో నరమేధం సృష్టించారని, 166 మందిని హత్యచేయడంతోపాటు వారిలో 26 మంది విదేశీయులను కూడా కాల్చివేసారని ఆగ్రహం వ్యక్తంచేసారు. ఈ విషాదాన్ని భారత్ ఎప్పటికీ మరువలేదని, ఈ కుట్రకు పాల్పడిన వారిని నిషేధిత జాబితాలో చేర్చేందుకు రాజకీయాల కారణంగానే




అడ్డంకులు ఎదురయ్యాయని ఆమె అన్నారు. అంతర్జాతీయ శాంతి సామరస్యం, భద్రతకు ఉగ్రవాదం ఎంతోముప్పు తెస్తుందని, ఐసిస్, అల్‌ఖైదా అనుబంధ సంస్థలు, వాటిప్రేరణతో ఉన్న సంస్థలు ఇప్పటికీ ఆసియా, ఆఫ్రికాదేశాల్లో యుద్ధకాండను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. భారత్ అమెరికాలు పాకిస్థాన్ స్థావరంగా ఉన్న మిలిటెంట్ లష్కరేతాయిబా చీఫ్ హాఫీజ్‌సయీద్‌కుమారుడు హఫీజ్ తలాహ్ సయీద్‌ను అంతర్జాతీయ ఉగ్రవాదుల జాబితాలో చేర్చాలని పదేపదే భారత్; అమెరికాలు ప్రతిపాదించినప్పటికీ కావాలనే చైనా అడ్డుకుంటున్న సందర్భాన్ని పరోక్షంగా ప్రస్తావిస్తూ రుచిరాకాంబోజ్ ఈ వ్యాఖ్యలుచేసారు. ముంబయి ఉగ్ర దాడులకు హఫీజ్ సయీద్ కారణమని ఆనాడే తేల్చారు. 15 దేశాల సమితి భద్రతామండలిలో అనుబంధ కమిటీల అధ్యక్షస్థానంలో ఆమె ప్రసంగించారు. సమితి మండలిలో కౌంటర్ టెర్రరిజమ్ కమిటీకి భారత్ అధ్యక్షత వహించింది. 1267 అల్‌ఖైదా ఆంక్షలకమిటీకి నార్వే, 1540 అణు నిరాయుధీకరణ, సామూహిక విధ్వంస నిరోధక కమిటీకి మెక్సికో దేశాలు అధ్యక్షత వహిస్తున్నాయి. 1373 కౌంటర్ టెర్రరిజమ్ కమిటీ అధ్యక్ష స్థానంలో రుచిరా కాంబోజ్ భద్రతామండలిలో ఈ నివేదికను చదివి వినిపించారు.



## ధైర్యసాహసాలకు పెట్టింది పేరు బోర్ఫుఖాన్

### జయంతి వేడుకల్లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, నవంబరు 25:** ధైర్యసాహసాలకు పెట్టింది పేరుగానిలిచిన లచిత్ బోర్ఫుకాన్ వంటి వీరులవల్లే అస్సాంకు గుర్తింపు వచ్చిందని, అలాగే భారత్‌ప్రతిష్టలు కూడా ఇనుమడించాయని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. బోర్ఫుఖాన్400వ జయంతి వేడుకల్లో పాల్గొన్న మోడీ మాట్లాడుతూ 16వ శతాబ్దంఅహోమ్ ఆర్మీజనరల్ లచిత్‌బోర్ఫుకాన్ సేవలు ఎన్నటికీ మరువలేమని అన్నారు. భారత్ తన విభిన్న సంస్కృతుల మేళవింపును చాటిచెప్పడమే కాకుండా ఆనాటి చరిత్రాత్మక హీరోల సంస్కృతిని కూడా వెలుగులోకి తెస్తున్నట్లు తెలిపారు. లచిత్‌బోర్ఫుకాన్ వంటి గొప్ప వ్యక్తులు చేసిన త్యాగాలవల్లనే నేటి ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కాలంలో మరికొన్ని పరిష్కారాలకు హేతువు అవుతున్నదన్నారు. లచిత్‌బోర్ఫుకాన్ స్ఫూర్తి ఆనాడు మొదట దేశం అన్న నినాదం నేటికీ అనుసరణీయమేనని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో నవీనభారత్ ముందుకువెళుతున్నదన్నారు. భవిష్యత్తుకు బాటలు వేస్తోందన్నారు. లచిత్ జీవితమే భావితరాలకు దిశానిర్దేశం చేస్తోందని, మన దేశ సంక్షేమానికి ప్రాధాన్యత క్రమంలో కృషిచేసేందుకు స్ఫూర్తినింపుతున్నదన్నారు. భారత్‌లోని ప్రతి ఒక్క యువకుడు ఒక యోధుడేనని సంస్కృతిపరిరక్షణకు అందరూ పోరాటానికి సిద్ధమేనన్నారు. 1622 నవంబరు 24న చారైదియోలో జన్మించిన లచిత్ బోర్ఫుఖాన్ మిలిటరీ నిఘావ్యవస్థకు అత్యంత కీలకమైన యోధుడుగా నిలిచారు. ముఘల్‌చక్రవర్తులను ఓడించడంలో ఆయన నిఘా గూఢచారవ్యవస్థ ఎంతో మేలు చేసింది. సరాయి ఘాట్ నుంచి ఔరంగజేబు తన యుద్ధకాంక్షను విస్తరించ కుండా అడ్డుకట్ట వేయగలి గింది.

ప్రతి ఏటానవంబరు 24వ తేదీ లచిత్‌దివస్‌గా అస్సాంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహి స్తున్నారు. సరాయిఘాట్‌లో ఆనాడు అస్సామీ ఆర్మీ విజయానికి లచిత్‌బోర్ఫుకాన్ నాయకత్వం వహించడం వల్లనే విజయం రాబట్టినట్లు ఇప్పటికీ చరిత్రచెపుతోంది.

విజ్ఞాన్‌భవన్‌లో ఇందుకు సంబంధించి కేంద్రం ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈశాన్య, తూర్పుభారత్‌కు చెందిన గొప్ప యోధులను స్మరించుకోవడంతో పాటు వారు సాధించిన అనితరసాధ్యమైన లక్ష్యాలను కూడా ఈసందర్భంగా జాతికి గుర్తుచేసేందుకే తరచూ ఇలాంటి వేడుకలు నిర్వహిస్తున్నట్లు మోడీ తెలిపారు.



## సరిహద్దుల్లో భారత్‌పై మరో కుట్ర

### హిందీ తెలిసిన టిబెట్, నేపాలీల నియామకాలు

**న్యూఢిల్లీ, నవంబరు 25:** భారత్‌పై కుట్రలకు చైనా మరో ఎత్తుగడ వేస్తోంది. సరిహద్దుల్లో ఉన్న తమ సైన్యానికి భారత్‌లో కొనసాగే వివరాలు తెలుసుకునేందుకు హిందీ భాషను సులువుగా అర్థంచేసుకోగలిగే భూటాన్, నేపాలీ యువకులను సరిహద్దు సైన్యంలోకి నియమితస్తోంది. భారతీయ సైన్యం సందేశాలు, సంభాషణలు అర్థంచేసుకోవడం వాటిని వెంటనే చైనా సైనిక అధికారులకు వివరించడం తర్వాత వారు తమ తక్షణ చర్యలను ప్రారంభించుకునేందుకు ఉపకరిస్తుందని అంచనా. నియమించిన టిబెటన్లు నేపాలీలందరినీ భారత సరిహద్దుకు అనుకుని ఉన్న ప్రాంతాల్లో నియమించనున్నారు. భారతసైన్యంపై పట్టుపెంచుకోవాలనే లక్ష్యంతోచైనా సైన్యం మరో ఎత్తుగడ వేసింది. హిందీ తెలిసిన టిబెటన్లు, నేపాలీలు టిబెట్ ఆటానమస్ రీజియన్‌లో రిక్రూట్ అవుతున్నారు. ఈనియామకాన్ని టిఎఆర్ అని పిలుస్తారు. భారత సైన్యం కొన్ని వైర్‌లెస్ సందేశాలు లేదా మొబైల్‌ఫోన్ సంభాషణలను చైనా సైన్యం అనేకపర్యాయాలు వింటున్నట్లు తేలింది. అంతేకాకుండా భారత్ చైనా ఆర్మీగ్రూపులు ముఖాముఃకి వచ్చినపుడు వారికి భారత సైన్యం భాష అర్థంకాదు. అందువల్లనే హిందీ తెలుసుకున్న నేపాలి టిబెటన్ ప్రజలను సరిహద్దుల్లోని ప్రాంతాల్లో నియమించాలని చైనా హైకమాండ్ నిర్ణయించింది. వారు భారత సైన్యం భాషను అర్థంచేసకుని చైనా ఆర్మీకి ఇంగ్లీషులేదా చైనాభాషల్లో వివరిస్తారు. దీనిపై చైనా సైన్యం వెంటనే చర్యలు తీసుకుంటుంది. టిబెట్ స్వయంప్రతిపత్తి రీజియన్ లడక్‌నుంచి నేపాల్‌వరకూ విస్తరించింది. అక్కడ సరిహద్దు చాలాప్రదేశాల్లో పూర్తిగా తెరిచి ఉంది. నేపాల్ లేదా టిబెట్‌ప్రజలు తమ పనికోసం వస్తూపోతూ ఉంటారు. నిఘా వేగులను ఆప్రాంతాల్లో మొహరించడం చైనా సైన్యం ఉపాయం. ఎందుకంటే ముందు ఉన్న టిబెటన్లు నేపాలీలకు హిందీ అర్థం కాదని చాలాసార్లు భారత సైన్యం అర్థంచేసుకుంటాయి. ఈ సమాచారం చైనా సైన్యం సద్వినియోగంచేసుకోవాలనిచూస్తోంది. చైనాలోని ఈ వేగులు మొత్తం సమాచారం విన్నతర్వాత వారిని తమ అధికారులవద్దకు తీసుకెళ్తారు. కొన్నిసార్లు సైనిక బృందాలు సాధారణ సంభాషణతో అనేక ప్రత్యేకపనులు చేస్తాయి. ఏ సమూహం ఎక్కడకువెళుతోంది, ఎన్ని రోజులు అక్కడే ఉంటుంది ఎప్పుడు తిరిగివస్తుందన్న సమాచారం కూడా ఇకపూర్తిగా చైనా సైన్యానికి తెలిసిపోతుంది. గడచిన రెండేళ్లలో చైనా సైన్యం భారత సైన్యంముందు కొన్నిసార్లు వచ్చిపుడు వారు అర్థం చేసుకునేసరికి భారత్‌సైన్యం తన చర్యను చేపట్టిందని అందువల్లనే చైనా హైకమాండ్ సరిహద్దుల్లో హిందీ తెలిసినవారిని నియమించాలని చైనీయులు కానివారికే ప్రాధాన్యం ఇచ్చేందుకు నిర్ణయించినట్లు తెలుస్తోంది.

## గాయపడ్డ యువతి ఎవరో గుర్తించకుండా ఆస్పత్రిలో చేర్చిన మహిళ

### చనిపోయాక తన బిడ్డేనని తెలిసి అవాక్కు!

**ఒటావా, నవంబరు25:** కారు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన ఓ యువతిని రోడ్డుపై చూసిన ఓ మహిళ..బాధితురాలికి సపర్యలు చేసి ఆస్పత్రికి తరలించారు. ఆ తర్వాత ఆ మహిళ తన ఇంటికి చేరుకున్నారు. కానీ, తాను ఆస్పత్రిలో చేర్పించింది ఎవరిని అనేది గర్తించలేకపోయారు. ఇంటికి వెళ్లిన ఆ మహిళకు తన కూతురు రోడ్డు ప్రమాదంలో చనిపోయినట్లు పోలీసుల నుంచి ఫోన్ వచ్చింది. తాను ఆస్పత్రిలో చేర్పించిన యువతి తన కూతురేనని తెలిసి ఆ మహిళ అవాక్కయిన ఘటన కెనడాలో జరిగింది. కెనడాకు చెందిన జేమీ ఎరిక్సన్ వైద్యురాలు. నవంబర్ 15న ఆమె కెనడాలోని అల్బర్టా హైవేలో ప్రయాణిస్తుండగా..మార్గమధ్యంలో ఓ కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువతి ఆమెకు కనిపించింది. దాంతో, బాధితురాలిని తన కారులోనే సమీపంలోని ఆస్పత్రిలో చేర్చింది. యువతికి తీవ్ర గాయాలు కావడంతో ఎవరూ గుర్తించలేకపోయారు. వైద్యురాలైన జేమీ విధులు ముగించుకొని ఇంటికి చేరుకున్నారు. ఆ తర్వాత ఆమెకు తన కుమార్తె మోంటానా(17) ఓ రోడ్డు ప్రమాదంలో చనిపోయినట్లు ఫోన్ వచ్చింది. ఆస్పత్రి వివరాలు తెలుసుకున్నాక..తాను అంతకు ముందు ఆ ఆస్పత్రిలో చేర్చింది తన కూతురే అని అర్థమైంది. దాంతో, జేమీకి నోట మాట రాలేదు. తాను నా కుమార్తె..ఆమె నా రక్త మాంసాలతోనే జన్మించింది అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. తన కుమార్తె మోంటానా టాలెంటెడ్ స్విమ్మర్ అని, తను న్యాయశాస్త్రం చదవాలని ఆకాంక్షిస్తున్నారని జేమీ గుర్తు చేశారు. జేమీ..తాను అమితమైన దు:ఖంలో ఉన్నప్పటికీ...తన కుమార్తె అవయవాలు దానం చేయడానికి ముందుకొచ్చారు. తన బిడ్డ ఇతరులకు ప్రాణాలు పోస్తున్నందుకు గర్వంగా ఉన్నదన్నారు.




## ఆమెను చంపలేదు, మరణించారు

### హిజాబ్ కేసులో యువతి మృతిపై ఇరాన్ మంత్రి స్పందన


**న్యూఢిల్లీ, నవంబరు25:** హిజాబ్ సరిగా ధరించలేదన్న అభియోగంపై మహ్‌సా అమీనీని ఇరాన్ పోలీసులు అరెస్ట్ చేయగా..ఆమె కస్టడీలో మృతి చెందినట్లు వచ్చిన ఆరోపణలపై ఆ దేశ విదేశాంగశాఖ సహాయమంత్రి అలీ బఖేరీ స్పందించారు. తమ ప్రభుత్వం ఆమెను చంపలేదని, ఆమె మరణించారని అలీ బఖేరీ వ్యాఖ్యానించారు. ప్రస్తుతం బఖేరీ భారత్ పర్యటనలో ఉన్నారు. హిజాబ్ నిబంధనలకు నిరసనగా తమ దేశంలో జరుగుతున్న ఆందోళనల వెనుక పాశ్చాత్య దేశాల పాత్ర ఉన్నదని బఖేరీ విమర్శించారు. హిజాబ్‌ను సరిగ్గా ధరించలేదన్న కారణంతో మహ్‌సా అమీనీ అనే 22 ఏళ్ల కుర్దిష్ యువతిని ఇరాన్ నైతిక విభాగం పోలీసులు సెప్టెంబర్ 13న అరెస్ట్ చేయగా..ఆమె సెప్టెంబర్ 16న మరణించారు. ఆమె మరణంతో మరుసటి రోజు నుంచే ఇరాన్ మహిళలు ఆందోళనలు, నిరసనలు చేపట్టారు. ఇరాన్ మహిళల నిరసనలకు ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల సంఘాల నుంచి మద్దతు లభించింది. కస్టడీలో పోలీసులు ఆమెను తీవ్రంగా గాయపరచడం వల్లే మరణించినట్లు ఆందోళనకారులు చెబుతున్నారు. మహిళల వేష, భాషల పట్ల కఠిన నిబంధనలను అమలు చేయడం ద్వారా ఇరాన్ ప్రభుత్వం మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతున్నట్లు ప్రపంచ దేశాల నుంచి విమర్శలు తీవ్రమయ్యాయి. దాంతో, ఇరాన్ పాలకులు తమ తప్పేమీలేదని సమర్థించుకునే ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగానే బఖేరీ వ్యాఖ్యల్ని చూడాలి. గత వారం రోజుల్లోనే ఆందోళనకారుల్లో 40మందిని ఇరాన్ ప్రభుత్వం హతమార్చిందని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి(యుఎన్‌హెచ్‌సిఆర్) తెలిపింది.



## ఒక్కరోజులో భారత్ కరోనా కేసులు 347

### వైరస్‌తో ముగ్గురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 347 కేసులు నమోద య్యాయి. ముగ్గురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,70,830కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,34,710 మంది కోలుకోగా 5516 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,604కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,35,450కి చేరగా,79,86,489 మంది వరకు కోలుకున్నారు. 1,48,404 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,25,707కి చేరింది.అందులో 67,52,368 మంది కోలుకున్నారు. 71,485మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,70,990కి చేరింది.అందులో 40,29,144మంది కోలుకున్నారు. 40,303 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,006కి చేరింది.అందులో 35,55,604 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.



## భారీ వర్షాలు వరదలతో సౌదీలో స్తంభించిన రాకపోకలు

**రియాద్, నవంబరు 25:** సౌదీ అరేబియాలో కురుస్తున్న భారీ వర్షాలు రాకపోకలను దెబ్బతీసాయి. కోస్తానగరం జెద్దాలో భారీ వర్షాలకారణంగా విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. విద్యాసంస్థలను మూసివేసారు. మక్కాకువెళ్లే రోడ్డుమార్గంపైకి వర్షపునీరు వచ్చిచేరడంతో రాకపోకలు పూర్తిగా బంద్ అయ్యాయి. 40 లక్షల జనాభా ఉన్న జెద్దానగరం ఎర్రసముద్రం తీరంలో ఉంటుంది. ఈ నగరంనుంచే మక్కా పవిత్ర నగరానికి వెళుతుంటారు. ప్రతి ఏటా హజ్, ఉమ్రాహ్ యాత్రలకు లక్షల్లో యాత్రీకులు వస్తుంటారు. భారీ వర్షాలు వరదలకు గాను జెద్దానగరంలో ఇద్దరుచనిపోయినట్లు తెలిపారు. ఎవ్వరినీ బయటకు పోవద్దన్న హెచ్చరికలు కూడా జారీచేసారు. మక్కా ప్రాంతంలోనే జెద్దానగరం, మక్కానగరం వంటివి ఉన్నాయి. ఈ రెండునగరాలను లింకుచేసే రోడ్లు ఇపుడు వర్షపునీటితో నిండిపోయాయి. దీనితో వర్షాలు ప్రారంభంనుంచే ఈరోడ్లపై రాకపోకలను నిలిపివేసారు. మక్కాలోని ముఖ్యమైన పవిత్ర మసీదు కాబా వద్ద భారీ వర్షంపునీరుచేరిందని తెలుస్తోంది. ఇక జెద్దానగరంలో నిలిచిన వర్షపునీటితో రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. కొన్ని వాహనాలు వర్షపునీటిలోనే మునిగి ఉన్నట్లు సోషల్‌మీడియాలో చిత్రాలు వైరల్ అయ్యాయి .జెద్దాలోని కింగ్ అబ్దుల్ అజీజ్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులో విమానాల రాకపోకలు పూర్తిగానిలిపివేసారు. మరికొన్ని విమానాలు ఆలశ్యంగా వస్తున్నాయి. రోజంతా వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలపడంతో ఆప్రాంతంలోని స్కూళ్లు అన్నింటినీ మూసివేసారు. జెద్దాలో ప్రతి ఏటా శీతాకాలంలో వర్షాలు వరదలు రావడం సహజంగా మారింది. 2009లో జెద్దాలో సంభవించిన వరదలకు 123 మంది చనిపోయారు.

## మోడీపై అమెరికా వ్యాఖ్యలకు భారత్ అభ్యంతరం

**న్యూఢిల్లీ, నవంబరు 25:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీపై అగ్రరాజ్యం అమెరికా చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతోన్నాయి. అంతర్జాతీయ స్థాయిలో ఈ వ్యాఖ్యలు చర్చనీయాంశమవుతోన్నాయి. వివాదాస్పదంగా మారిన జర్నలిస్ట్ జమాల్ ఖషోగ్గి హత్య కేసుతో ముడిపెట్టి అమెరికా ఈ కామెంట్స్ చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. దీని పట్ల భారత్ స్పందించింది. తన అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. అలాంటి వ్యాఖ్యలు సరికావని పేర్కొంది. జర్నలిస్ట్ జమాల్ ఖషోగ్గి దారుణ హత్యకేసులో నిందితుడిగా ఉన్న సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్ మహ్మద్ బిన్ సల్మాన్‌ను అమెరికా ప్రభుత్వం ప్రాసిక్యూషన్ నుంచి రక్షణ కల్పించిన విషయం విదితమే. 2014లో భారత ప్రధాని నరేంద్ర మోడీని కూడా ఇదే రకంగా ప్రాసిక్యూషన్ నుంచి రక్షణ కల్పించినట్లు అమెరికా ఇటీవలే వ్యాఖ్యానించారు. జమాల్ ఖషోగ్గి హత్యోదంతంలో బిన్ సల్మాన్‌తో ప్రధాని మోడీ ప్రాసిక్యూషన్ అంశాన్ని అమెరికా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి వేదాంత్ పటేల్ ప్రస్తావించారు. ఖషోగ్గి హత్యకేసులో నిందితుడిగా ఆరోపణలను ఎదుర్కొన్న మహ్మద్‌మహ్మద్ బిన్ సల్మాన్‌కు ప్రాసిక్యూషన్ నుంచి మినహాయింపు ఇవ్వడాన్ని గతంలో ప్రధాని మోడీ ఉదంతం పోల్చారు. వైట్‌హౌస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎదురైన ప్రశ్నలకు ఆయన ఈ రకమైన సమాధానాన్ని ఇచ్చారు. వాటిపై వివరణ ఇచ్చారు. గతంలో మోడతకి అదే తరహాలో ప్రాసిక్యూషన్ నుంచి రక్షణ కల్పించిన విషయాన్ని వేదాంత్ పటేల్ గుర్తుచేశారు. అమెరికా ఈ విధానాన్ని అవలంభించడం ఇది మొదటిసారేమీ కాదని, గతంలో కూడా పలువురు దేశాధినేతలు, ప్రధానమంత్రులకు ఇదే రకమైన మినహాయింపులను ఇచ్చామని గుర్తుచేశారు.



1993లో హైతీ అధ్యక్షుడు అరిస్టెడ్, 2001లో జింబాబ్వే అధ్యక్షుడు రాబర్ట్ ముగాబే, 2014లో నరేంద్ర మోడీ, 2018లో డెమొక్రటిక్ రిపబ్లిక్ కాంగో అధ్యక్షుడు కబీలాకు తమ దేశ ప్రాసిక్యూషన్ నుంచి ఈ రక్షణను కల్పించామని వివరించారు. విదేశాంగ మంత్రులు కూడా ఈ జాబితాలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు పట్ల భారత్ తాజాగా స్పందించారు. అలాంటి వ్యాఖ్యలు సరికాదని తేల్చి చెప్పింది. ప్రధాని మోడీపై అమెరికా చేసిన వ్యాఖ్యలు సందర్భోచితమా? కదా? అనేది తనకు అర్థం కావట్లేదని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చీ అన్నారు. వాటిని ప్రస్తావించాల్సిన అవసరం ఉందా అనే ప్రశ్న తలెత్తుతోందని చెప్పారు. భారత్-అమెరికా మధ్య సుహృద్భావ వాతావరణంలో దౌత్య సంబంధాలు ఉన్నాయనే విషయాన్ని గుర్తు చేయాల్సి వస్తోందని అన్నారు.

## ఢిల్లీ కాంగ్రెస్ నేత కారు చోరీ

**న్యూఢిల్లీ, నవంబరు 25:** ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లోప్రచారంలో ఉన్న ఒక కాంగ్రెస్‌నాయకురాలి కారునే దొంగలు ఎత్తుకెళ్లిపోయారు. చేసేదిలేక ఆమె పోలీసులను ఆశ్రయించింది. కాంగ్రెస్ నాయకి పంఖురి పాఠక్ ఢిల్లీమున్సిపల్ ఎన్నికలకోసం ప్రచారంనిర్వహించారు. ఈక్రమంలో తన ఎస్‌యువి టయోటా ఫార్చ్యూనర్‌ను తీహార్‌జైలు సమీపంలోని జనక్‌పురి మెయిన్‌రోడ్డులో పార్క్‌చేసి ప్రచారంకోసం వెళ్లారు. అయితేప్రచారం ముగించుకుని వచ్చిచూస్తే ఆమె వాహనం లేదు. వెంటనే పోలీసులకు ఫిర్యాదులుచేసారు. పంఖురి ఫిర్యాదుమేరకు పోలీసులు ఆప్రాంత సిసిటివిఫుటేజ్ పరిశీలించారు. ఒక వ్యక్తి కారునుంచి దిగి 15 నిమిషాలు శ్రమించి ఎస్‌యువి వెనుకడోర్ అద్దాలు ధ్వంసంచేసాడు.

## అమితాబ్ పేరు, ఫోటోలు ఆయన అనుమతి లేకుండా వాడొద్దు

### ఢిల్లీ హైకోర్టు ఆదేశం



**న్యూఢిల్లీ, నవంబరు25:** బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ వ్యక్తిగత హక్కులపై ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. అమితాబ్ అనుమతి లేకుండా ఏ వ్యక్తిగానీ, సంస్థగానీ..ఆయన పేరు, ఫోటో, గళాన్ని ఉపయోగించుకోవద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అమితాబ్ వ్యక్తిగత హక్కులకు భంగం కలిగించే కంటెంట్‌ను తొలగించాలని ఐటిశాఖ అధికారులు, టెలికాం సర్వీస ప్రొవైడర్లను ఆదేశించింది. వాణిజ్యపరమైన కార్యక్రమాల్లో తన పేరు, ఇమేజ్, వాయిస్, వ్యక్తిగత విషయాలను ఉపయోగించడాన్ని నిషేధించాలని డిమాండ్ చేస్తూ అమితాబ్ ఢిల్లీ హైకోర్టులో సివిల్ దావా వేయగా..ఈ ఆదేశాలు ఇచ్చింది.అమితాబ్ తరఫున సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే వాదనలు వినిపించారు. ఈ పిటిషన్ వేసిన కారణాలను సాల్వే కోర్టు దృష్టికి తెచ్చారు. కొందరు టీ షర్టుల మీద నటుడి ఫోటో వేసి అమ్మకాలు సాగిస్తారు. మరికొందరు ఆయన పోస్టర్లను విక్రయిస్తారు. ఇంకొందరు అమితాబ్‌బచ్చన్ డాట్ కామ్ అంటూ వెబ్‌సైట్ కూడా పెట్టేస్తున్నారని సాల్వే కోర్టుకు తెలిపారు.




## 7.2%కి దిగివచ్చిన నిరుద్యోగిత రేటు!

**న్యూఢిల్లీ, నవంబరు 25:** దేశంలో నిరుద్యోగం తగ్గుముఖం పడుతున్నట్లు కార్మికశాఖ వెల్లడించింది. ప్రస్తుత వారంలో పట్టణప్రాంతంల్లో 15 ఏళ్ల వయున్న యువత కు ఉపాధి 47.9శాతంగా నిలిచింది. ఈ ఏడాది రెండోత్రైమాసికంలో ఈ వివరాలు వెల్లడి అయ్యాయి అదే గత ఏడాది ఇదే కాలంలో 46.9శాతం కాగా ఈ ఏడాది మొదటి త్రైమాసికంలో 47.5శాతంగా ఉంది. దీన్నిబట్టిచూస్తే పట్టణ ప్రాంతాల్లో 15 ఏళ్ల యువతనిరుద్యోగం 7.2శాతానికి దిగివచ్చిందని కార్మికశాఖ వెల్లడించింది. జులైనుంచి సెప్టెంబరువరకూ గత ఏడాది నిరుద్యోగితరేటు 9.8శాతంగా ఉంటే ఈ ఏడాది 7.2శాతానికి తగ్గింది. అలాగేఏప్రిల్‌నుంచి జూన్ మధ్యకాలంలో 7.6శాతంగా ఉన్నట్లు తేలింది. కొవిడ్ మహమ్మారి కాలంలో ఆంక్షలవల్ల నిరుద్యోగితరేటు గణనీయంగాపెరిగిన సంగతి తెలిసిందే. 16వ క్రమానుగత కార్మికశక్తి సర్వే త్రైమాసిక బులిటెన్ వివరాలప్రకారం నిరుద్యోగం మహిళల్లో పట్టణప్రాంతాల్లో 15 ఏళ్లు అంతకుమించిన వయసున్నవారిలో 9.4శాతంగా ఉంది. అదే పురుషులపరంగాచూస్తే 6.6శాతంగా ఉన్నట్లు తేలింది. మహిళల్లో నిరుద్యోగితరేటు పట్టణ ప్రాంతాల్లో జులై సెప్టెంబరు కాలంలో గతేడాది 11.6శాతానికి పెరిగింది.

## పిఎంఒ సమీపంలోనే ఎగ్జిక్యూటివ్ కాంక్లేవ్

### 1189 కోట్లతో ఎల్‌అండ్‌టి నిర్మాణసంస్థకు ప్రాజెక్టు అప్పగింత

**న్యూఢిల్లీ, నవంబరు 25:** ఢిల్లీలోని ప్రధాని కార్యాలయం నివాసాలకుగాను కేంద్ర ప్రజాపనులశాఖ కొత్త కాంట్రాక్టును అనుమతించింది. కొత్త ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్‌కింద ఈ ప్రాజెక్టును రెండేళ్లలోపూర్తిచేయాలని ప్రాజెక్టు కాంట్రాక్టు ఏజెన్సీ ఎల్‌అండ్‌టి కన్‌స్ట్రక్షన్స్‌ను ఆదేశించింది. సెంట్రల్ విస్టాప్రాజెక్టులో ఈ కాంప్లెక్స్ ఎంక్లేవ్ అత్యంత కీలకం అయినది కావడంతో రెండేళ్లలోనే పూర్తికావాలని ఆదేశాలు జారీచేసింది. 10.44శాతం తక్కువధరకే కోట్‌చేసి ఈ టెండరును దక్కించుకుంది. మొత్తం ప్రాజెక్టు విలువ 1189 కోట్ల రూపాయలు. కాంట్రాక్టు దక్కిన రోజునుంచి 24 నెలల్లోపు పూర్తిచేయాలని టెండరులోనే నిబంధనలను పొందుపరిచారు. ఈనెల 15వ తేదీనే కాంట్రాక్టుఏజెన్సీకి ప్రాజెక్టును ఖరారుచేసారు. ప్రాథమికంగా అంచనా వ్యయం 1381 కోట్లుగా ఉంటుందని తేల్చారు. ప్రతిపాదిత ఎగ్జిక్యూటివ్ ఎంక్లేవ్ దక్షిణబ్లాక్‌వైపు దక్షిణం దిశగా ఉంటుంది. ఆదిశగానే ప్రధాని కార్యాలయం కూడా ఉంటుంది. అలాగే ఇండియా హైస్ కాన్ఫరెన్స్ సెంటర్, కేబినెట్ సెక్రటేరియట్, నేషనల్‌సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటేరియట్ ఇతర కీలకమైన విభాగాలుంటాయి. మొత్తం ఆరు మౌలికవనరుల నిర్మాణసంస్థల తమ టెక్నికల్ బిడ్లను గత ఏడాది నవంబరులోనే అందచేసాయి.



## ప్రపంచదేశాల్లో పెరుగుతూపోతున్న కరోనా

### 64.50 కోట్లమందికి వైరస్ మహమ్మారి- 66.33 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, నవంబరు 25:** ప్రపంచదేశాల్లో కరోనాకేసులు పెరుగుతూపోతున్నాయి. వ్యాక్సిన్ సక్రమంగా సరఫరాలేని చిన్నదేశాలు, ద్వీపకల్పదేశాల్లో ఈ ఆందోళన మరింతగాపెరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా గురువారంనాటికి మొత్తం 64.50కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.33 లక్షలమందిచనిపోయారు. మరో 36,280 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 62.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.45 కోట్లమందివరకూ ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.73 కోట్లమందికికరోనాసోకి వారిలో 19.58 లక్షలమందిచనిపోయారు. మరో 7612 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌ముప్పుతోనే సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.89 కోట్లకుపైగా కరోనాకేసులురాగా 15.63 లక్షలమందిచనిపోయారు. మరో 8068 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.44కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.01 లక్షలమందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. ఆసియా దేశాల్లో మొత్తం 19.82కోట్లమందికిపైగా కరోనాకేసులునమోదుకాగా వారిలో 14.96లక్షలమందిచనిపోయారు. మరో 0477 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.08కోట్లకుపైగా నమోదుకాగా మరో 68.22 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.50 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.35 లక్షలమందిచనిపోయారు. మరో 10,146 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# దేశంలోని అన్ని రాష్ట్రాల్లో సమైక్యతను దెబ్బతీస్తున్న కేంద్రం

## ఇడి, ఐటి సోదాలు కేంద్రం దిగజారుడు విధానాలు

## ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**రాజపేట, నవంబర్ 25 ప్రభాతవార్త:** దేశంలోని అన్ని రాష్ట్రాల్లో సమైక్యతను దెబ్బతీస్తూ, అభివృద్ధి విచ్ఛినకరం చేస్తూ బిజెపి కేంద్ర ప్రభుత్వం అరాచక పాలన కొనసాగిస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని ముందుగానే గమనించి అప్రమత్తమైన ముఖ్యమంత్రి కేసీఆర్ వల్ల తెలంగాణాలో బిజెపి నాటకాలు, కుట్రలు, కుతంత్రాలు సాగడం లేదని, కెసిఆర్ ను ఒక వైపే చూశారని రెండో వైపు చూడాలనుకుంటే మాడిపోతారని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం యాదాద్రి - బువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. మావోయిస్టులకు ఒక సిద్ధాంతం ఉంటుందని, చెడుపై పోరాటం చేస్తారని, టెర్రరిస్టులు దేశాన్ని విచ్ఛినం చేసేందుకు మతాన్ని రెచ్చగొడుతూ ఉంటారని కానీ బిజెపి మాత్రం అధికార దాహంతో దేశంలో శాంతి నెలకొనకుండా మతాలను టార్గెట్ చేస్తారని అన్నారు. గతంలో ఎన్డీఏ ప్రభుత్వంపై ఎల్. కె. అద్వానీ, వాజ్ పెయ్ లపై కొంత గౌరవం ఉండేదని, కానీ ప్రస్తుత బిజెపి మోడీ ప్రభుత్వంతో బిజెపి అంటేనే అసహ్యం ఏర్పడిందని, దేశంలోనే కాక ప్రపంచంలోని ఇతర దేశాల వారు కూడా మోడీ ప్రభుత్వ విధానాలను విమర్శిస్తున్నారని అన్నారు. ఇప్పటికే ఎనిమిది రాష్ట్రాలలో ప్రభుత్వాలను కూలదొల్చి అక్రమ మార్గంలో రాజ్యాంగానికి వ్యతిరేకంగా బిజెపి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. మరో మూడు రాష్ట్రాలు ఢిల్లీ ,వెస్ట్ బెంగాల్, పంజాబ్ లలో కూడా ప్రభుత్వాలనుకూలదోసి బిజెపి అధికారంలోకి వచ్చేందుకు కుతంత్రాలు పన్నారని తెలిపారు. మొదటగా ఆర్ఎస్ఎస్ వారు రంగప్రవేశం చేసి దేశభక్తి పేరుతో, దుర్గామాత ఊరేగింపులతో ఇతర పూజల పేరుతో ప్రజలను ఆకర్షించుకునే ప్రయత్నం చేస్తారని అందుకోసం గ్రామాలలో ఆర్ఎస్ఎస్ కమిటీలను కూడా వేస్తారని తర్వాత బిజెపిని రంగ ప్రవేశం చేపిస్తారని గొంగిడి సునీత విమర్శించారు .ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షులు బండి సంజయ్ ఎంపీగా ఉంటూ మతం పేరుతో చిచ్చుపెట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని, ఇలాంటి బహిరంగ వ్యాఖ్యలతో తెలంగాణ రాష్ట్రంలో ఘర్షణ వాతావరణం హిందూ, ముస్లింల మధ్య అనవసరంగా గొడవలు అయ్యే ప్రమాదం ఉన్నాయని వివరించారు. ఇదే తరహాలో ఎమ్మెల్యే రాజాసింగ్ మహమ్మద్ ప్రవక్త పై వ్యాఖ్యలు చేసి జైలు పాలయ్యారని ఆమె గుర్తు చేశారు.

బిజెపిలో చేర్చుకునేందుకు బెదిరింపులు, బ్లాక్మెయిల్, బుజ్జగింపులు, తప్పుడు ప్రచారాలు అవసరమైతే ఈ.డి,ఐ.టి సోదాలు ఇలా దిగజారుడు విధానాలను బిజెపి నాయకులు అవలంబిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే తరహాలో మంత్రి మల్లారెడ్డి ఇంటిపై ఐటీ దాడులు చేయిస్తున్నారని ఏం చేసినా టిఆర్ఎస్ నాయకులు భయపడే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తెలంగాణ ప్రజలు ఎంతో చైతన్యవంతులని గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు సైతం ఫణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేసిఆర్ కు ఉందని, టిఆర్ఎస్ బీఆర్ఎస్ గా మారి బిజెపి చేస్తున్న ప్రజాస్వామ్య విధానాలను ఎండగడుతూ, దేశాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు అప్పుల ఊబిలో నుండి విముక్తి చేసేందుకు కేసిఆర్ నడుం బిగించారని అందరూ ఆయన వెంట ఉండి దేశాన్ని బిజెపి నుండి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో 119 స్థానాల్లో పోటీ చేసిన బిజెపి 106 స్థానాల్లో డిపాజిట్ గల్లంతైన విషయాన్ని గుర్తు చేసుకోవాలని హితవు పలికారు. వేలకోట్లు రూపాయల కాంట్రాక్టులు అప్పగించి మునుగోడులో అనవసరంగా ఉప ఎన్నికలు తెచ్చిన అపకీర్తి బిజెపి మూట కట్టుకుందని, ప్రజలు కేసీఆర్ వెంటే ఉన్నారని మరోసారి నిరూపితమైందని గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చెప్పారు. టిఆర్ఎస్ కారు స్టీరింగ్ ఎంఐఎం చేతిలో ఉందని బిజెపి నాయకులు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. అసత్య ప్రచారాలు మానుకోవాలని ఆమె చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సంధిల భాస్కర్ గౌడ్, చాకలి ఐలమ్మ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సట్టు తిరుమలేశ, టౌన్ అధ్యక్షులు బెడిద వీరేశం, మండల శాఖ అధ్యక్షులు నాగేర్తి రాజిరెడ్డి, బిల్ల శ్రీనివాసులు ,మోత్కుపల్లి ప్రవీణ్, సర్పంచి ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం ,చంద్రయ్య, గొల్లపల్లి సాయి, ఎర్ర గోకుల రాజు, పంబ కర్ణాకర్, ఎడ్ల నరేష్ రెడ్డి ,కిషన్, బూర్గు భాగ్యమ్మ, రావతదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి

## ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

**తాడేపల్లిగూడెం,నవంబర్25,ప్రభాతవార్త:** ప్రభుత్వం పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు చేపట్టిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవాదాయ,ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ అన్నారు. స్థానిక 33వ వార్డులో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మేలు చేకూరే విధంగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విధానాన్ని రూపొందించిందన్నారు. ఆర్‌బికె ల ద్వారానే ధాన్యం కొనుగోళ్లు చేపట్టిందన్నారు. కొనుగోళ్ల మొదలైన ఒకట్రెండు రోజులు కొన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ ఆ తర్వాత సాఫీగా సాగుతోందన్నారు. దీనిని పట్టుకుని ప్రతిపక్ష తెలుగుదేశం అనవసర రాద్ధాంతం చేస్తోందని విమర్శించారు. రైతు భరోసా కేంద్రంలోనే ధాన్యం తేమ శాతాన్ని చూసి నిర్ధారించి మిల్లులకు పంపించడం జరుగుతోందన్నారు. దళారులు, మిల్లర్ల ప్రమేయం లేకుండా ప్రభుత్వం ఎంతో పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్ల చేపట్టి, విజయవంతంగా నిర్వహిస్తోందని మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. రైతులకు ధాన్యం డబ్బులు కూడా సకాలంలో అందుతున్నాయని ఎంతో ఆనందంగా ఉన్నారన్నారు. స్థానిక విమానాశ్రయ భూముల్లో ఇళ్ల తొలగిస్తామని ఆనాడు దుష్ప్రచారం చేసిన తెలుగుదేశం నాయకులు నేడు ఈ ప్రాంతంలో వారు కట్టిన అపార్ట్‌మెంట్లు అమ్ముడు కాకపోవడంతో ఈ ప్రాంతంలో ఇళ్లన్నీ తొలగించి, వంద అడుగులు రోడ్డు వేయాలని తెలుగుదేశం నాయకులు స్వార్థంతో మాట్లాడుతున్నారన్నారు. ఈ స్వార్థంతోనే తెలుగుదేశానికి పుట్టగతులు లేకుండా పోయిందన్నారు. పచ్చ మీడియా ద్వారా బురద జల్లే కార్యక్రమం చేస్తోందని, అది తిరిగి వారికే తగులుతుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్య, వైద్యం, వ్యవసాయం ఇలా అన్ని రంగాలను ఎంతో సమర్థవంతంగా ముందుకు తీసుకువెళుతున్నారన్నారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడి మూడున్నరేళ్లవుతోందని, ఇపుడు ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా, లేదా తెలుసుకుంటూ ఇంకా ఏమైనా లోపాలుంటే సరి చేస్తున్నామన్నారు. గతంలో ఐదేళ్ల పరిపాలించిన తెలుగుదేశం ప్రభుత్వంలో ఏనాడైనా ఇంటింటికీ తిరిగారా అని ప్రశ్నించారు. జన్మభూమి కమిటీల ద్వారా దోచుకున్నారని ఆరోపించారు.

ఆనాడు రాజశేఖర్ రెడ్డి పెట్టిన పథకాలు, నేడు జగన్మోహన్ రెడ్డి పెట్టిన పథకాలు మాత్రమే అమలవుతున్నాయని, చంద్రబాబు పథకం ఒక్కటి కూడా లేదన్నారు. పరిపాలనలో చిత్తశుద్ధి లేకపోతే, ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన లేకపోతే చంద్రబాబు పరిపాలన లాగే ఉంటుందన్నారు. ప్రతీ రోజు ప్రజలకు ఇంకేం చేయాలని ముఖ్యమంత్రి జగన్ ఆలోచన చేస్తున్నారన్నారు. ప్రజల ఆస్తులకు ప్రభుత్వం భరోసా కల్పిస్తూ వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పథకం చేపట్టిందని ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషన్ బాలస్వామి, వైకాపా నాయకులు, వార్డు ఇన్‌ఛార్జులు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ తీరానికి మహర్దశ

**- రూ.90కోట్ల నిధులతో యాంకరేజి పోర్టు అభివృద్ధి**



## - వివిధ అభివృద్ధి పనులకు మంత్రి అమరనాథ్ శంకుస్థాపన

## - హాజరైన మంత్రులు వేణు, దాడిశెట్టి రాజా

**కాకినాడ, నవంబర్ 25, ప్రభాతవార్త బ్యూరో:** యాంకరేజ్ పోర్టు ద్వారా కాకినాడ సముద్ర తీరంకు మహర్దశ రానుందని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ, హాండ్ లూమ్స్, టెక్స్ టైల్స్ శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్ తెలిపారు. శుక్రవారం కాకినాడ యాంకరేజి పోర్టులో రూ.90 కోట్ల నిధులతో అభివృద్ధికి చేపట్టిన వివిధ పనులకు రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ, హాండ్ లూమ్స్, టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో మంత్రి అమరనాథ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 30వేల మంది కార్మికులకు ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ ఉపాధి కల్పిస్తున్న కాకినాడ యాంకరేజి పోర్టు ఆధునీకరణ పనులకు మంత్రిగా తాను బాధ్యతలు చేపట్టిన రోజే తొలి సంతకం చేసే అదృష్టం తనకు లభించిందని, ఆనందం వ్యక్తం చేశారు. ఈ అవకాశం తనకు కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కాకినాడలో తొలిసారిగా 8వేల టన్నుల సామర్థ్యంతో బ్రోత్రా షిప్పింగ్, సాన మెరైన్ సంస్థల ద్వారా నిర్మించిన షిప్పును మంత్రి అమరనాథ్ ప్రారంభించారు. కాకినాడలో నౌకా నిర్మాణ రంగ అభివృద్ధికి ఈ షిప్ నాంది పలకనుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు, సినామాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ మాట్లాడుతూ కాకినాడ యాంకరేజి పోర్టు అభివృద్ధితో పోర్టుపై ఆధారపడిన 30వేల కార్మికుల జీవితాలలో సీఎం జగన్ నిండు భరోసా నింపారన్నారు. పేదరికంపై పోరాటానికి పేదలకు నవరత్నాలను ఆయుధంగా ఇచ్చి, కష్టంలో ఉన్న ద్రౌపతిని ఆదుకున్న శ్రీకృష్ణ పరమాత్మునిలా సీఎం జగన్ పేదలను ఆదుకుంటున్నారన్నారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా మాట్లాడుతూ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అంశంలోనూ, జిడిపి వృద్ధిలోనూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో అగ్రస్థానంలో పయనిస్తోందని, ఓర్వలేని ప్రతిపక్ష నేతలు, పక్షపాత మీడియా విష ప్రచారానికి పాల్పడుతున్నాయన్నారు.

కాకినాడ ఎంపి వంగా గీత మాట్లాడుతూ జిల్లాలో పోర్టులు అభివృద్ధి పట్ల సంతోషం వ్యక్తం చేశారు. పెరుగుతున్న పారిశ్రామిక విస్తరణ అవసరాల దృష్ట్యా విమానాశ్రయాన్ని కూడా మంజూరు చెయ్యాలని మంత్రి అమరనాథ్‌ను కోరారు. ఎపి మారిటైం బోర్డు చైర్మన్ కె.వెంకటరెడ్డి, కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, మాట్లాడుతూ దశాబ్దాలుగా నిరాదరణకు గురైన కాకినాడ యాంకరేజి పోర్టు పూర్వ వైభవాన్ని అందుకోనున్నందున ఆనందం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎపి మారిటైం బోర్డు డిప్యూటీ సీఈఓ బిఎం రవీంద్రరెడ్డి, స్వాగతం పలుకగా, జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా ప్రారంభోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ రాగిరెడ్డి చంద్ర కళా దీప్తి, కాకినాడ మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న, రైస్ మిల్లర్స్ అసోషియేషన్ అధ్యక్షులు ద్వారంపూడి వీరభద్రారెడ్డి, పోర్టు ఆఫీసర్ కెప్టెన్ కె.శ్రీధర్మశాస్త్ర, మెరైన్ ఎస్ఈ జివి రాఘవరావు, కాకినాడ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వారణాసి రాఘువులు, కార్మిక సంఘాల నేతలు ఎ.సత్తిబాబు, పి.నూకరాజు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి అనిల్ ఇంటి ముందు బిజెవైఎం నేతల ధర్నా

## అయ్యప్పమాల ధరించి ముస్లిం టోపి ఎలా పెట్టుకుంటారు?

## ఎమ్మెల్యే అనుచరులు రాళ్లదాడి

**నెల్లూరు నవంబర్ 25, ప్రభాతవార్త-వైద్యం** వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ జలవనరుల శాఖ మాజీమంత్రి పోలుబోయిన అనిల్‌కుమార్ పవిత్రమైన అయ్యప్ప మాల ధరించి, ముస్లిం టోపిని పెట్టుకోవడం హిందువులను కించపరచడమేనని, హిందు సమాజానికి, అయ్యప్ప భక్తులకు అనిల్ తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని భారతీయ జనతా పార్టీ బిజేవైఎం జిల్లా అధ్యక్షుడు యశ్వంత్‌సింగ్ డిమాండ్ చేశాడు. ఎమ్మెల్యే అనిల్ అయ్యప్ప మాల ధరించి ముస్లింలు నిర్వహించిన ఒ కార్యక్రమంలో పాల్గొని వారితోపాటు టోపిని ధరించాడని శుక్రవారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరంలో ఇస్కాన్ సిటీలో ఉన్న అనిల్‌కుమార్ ఇంటి గేటు వద్ద బిజేవైఎం నాయకులు ధర్నా నిర్వహించారు. అనిల్ తక్షణమే హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని ఫ్లెక్ కార్డులను పట్టుకుని, నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి వెంటనే ఆందోళనను విరమించాలని తెలుపుతున్న తరుణంలో ఎమ్మెల్యే అనుచరులు బిజేవైఎం నాయకులపై రాళ్ళు దాడి చేశారు. పోలీసులు అరెస్టు చేసేందుకు ప్రయత్నించగా బిజేవైఎం నేతలు పోలీసులు ధౌర్జన్యం నశించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యశ్వంత్ మాట్లాడుతూ అనిల్ కుమార్ ఇంటి ముందు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న తమను పోలీసులు అరెస్టు చేయడం చూస్తూంటే వారు వైసీపీ కార్యకర్తలా అనే అనుమానం వస్తోందన్నారు. పోలీసులు పూర్తిగా వారి పోలీసులు తొత్తులుగా మారిపోయారని అర్థం చేసుకోవచ్చున్నారు. పోలీసులు వారిని అరెస్టు చేసి నాలుగోవ పట్టణ పోలీసుస్టేషన్‌కు తరలించడం జరిగింది. విషయం తెలుసుకున్న బిజేపి జిల్లా



ధర్నా చేస్తున్న బిజెవైఎం నేతలు

విధులను విస్మరించి కార్యకర్తల్లాగా ప్రవర్తిస్తున్నారని ఆయన ఆరోపించారు. క్షమాపణలు చెప్పాలని తాము నిరసన తెలుపుతుంటే ఎమ్మెల్యే అనుచరులు మమ్మల్ని బూతులు తిడుతూ, రాళ్ళతో కొడుతుంటే పోలీసులు వారిని అడ్డుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. పోలీసుల సమక్షంలో దాడి చేసినా వారిని వదిలేసి తమపై కేసు నమోదు చేయడం వైసీపీ నాయకులకు అధ్యక్షుడు గుండ్లపల్లి.భరత్‌కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి.ఆంజనేయరెడ్డిలు పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. అనంతరం పోలీసులు బీజేవైఎం నాయ కుల వద్ద సంతకాలు తీసుకుని విడిపెట్టారు. ఈ ధర్నాలో బిజేవైఎం నాయకులు నవనీత్‌రెడ్డి, సుమన్‌ప్రజాపతి, కృష్ణతేజ, శ్రీనివాసులు, అశోక్ నాయుడు బిజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తిరుమల ఆలయంలో డిసెంబర్ 16నుంచి తిరుప్పావై ప్రవచనాలు

## సుప్రభాతసేవ రద్దు

**తిరుమల,నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసం ఆరంభ సందర్భంగా కలియుగ వైకుంఠవాసుడు శ్రీవేంకటేశ్వరస్వామికి డిసెంబర్ 16వతేదీ నుంచి జనవరి 15వరకు తిరుప్పావైప్రవచనాలు పఠిస్తారు. ఆనెలరోజులు ఏకంగా తెల్లవారుజామున తిరుమల ఆలయంలో గోదాదేవి రచించిన తిరుప్పావై ప్రవచనాలతోనే గోవిందుడిని ఆలయ అర్చకులు, పరిచారికలు మేల్కొలుపుతారు. రోజుకో పాశురం వంతున 30 రోజులు పాటు ఈ పాశురాల పఠిస్తూ మేల్కొలుపుతారు. ఏడాదిలో తిరుమల ఆలయంలో నెలరోజులు తప్ప మిగిలిన రోజుల్లో ప్రతిరోజూ బ్రహ్మీముహూర్తంలో తెల్లవారు జామున 2.30గంటల నుంచి 3గంటల మధ్యలో శ్రీనివాసుడికి జయవిజయుల అనుజ్ఞతో 'కౌసల్యా సుప్రజా రామా పూర్వా సంధ్యా ప్రవర్తితే'అంటూ సుప్రభాతసేవ జరుగుతుంది. ఆ తరువాత ఆనందనిలయంలో ద్వారాలు తెరచి లోపలకు ప్రవేశిస్తారు. భగవంతుని ధ్యానించి నవనీతము నివేదిస్తారు. ధనుర్మాసంలో స్వామిరికి ఎంతో ప్రీతిపాత్రమైన బెల్లం దోసెలను నివేదిస్తారు.



స్వాధీనం చేసుకున్న వాహనాలు తుప్పుపట్టిపోతున్న దృశ్యం

# శివయ్యా.. తుప్పు పట్టిన వాహనాలకు మోక్షం ఎప్పుడయ్యా?

**తొట్టంబేడు, నవంబర్ 25 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లో ఎర్రచందనం అక్రమరవాణాకు సంబందించి ఆశాఖ పట్టుకున్న వాహనాలు ఏడేళ్ళుగా అటవీశాఖ కార్యాలయంలో తప్పుపడుతున్నాయి. గతంలో పరిపాలించిన తెలుగుదేశంనాయకులు కొన్ని వాహనాలను ప్రభుత్వ కార్యక్రమాలను ఉపయోగించడానికి వీలుగా నిర్ణయాలుతీసుకున్నారు. కండిషన్‌లో ఉన్న వాహనాలను శ్రీకాళహస్తి మున్సిపాలిటీ, వ్యవసాయమార్కెట్‌కమిటీ, తొట్టంబేడు తహశీల్దార్, మండలపరిషత్ కార్యాలయం, రెవెన్యూ అధికారులు ఉపయోగించేందుకు వీలుకల్పించడమే కాకుండా ఆయా కమిటీల చైర్మన్‌లకు కూడా వాహనాలను అందించారు. అయితే పదుల సంఖ్యలో వాహనాలు ఇంకా అటవీశాఖ ఆవరణలో శిథిలావస్థకు చేరుకోవడమేకాకుండా తుప్పుపట్టాయి. మరి వీటికి మోక్షం ఎప్పుడు? ముక్కంటీశా..అని వేడుకుంటున్నాయి. శ్రీకాళహస్తి అటవీశాఖ పరిధిలో శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, బుచ్చినాయుడుకండ్రిగ, కెవిబిపురం మండలాలు వస్తాయి. పలు ప్రాంతాల్లో ఎర్రచందనం అక్రమరవాణా చేస్తున్నట్లు సమాచారం అందింతే వాహనాలను అటవీశాఖాధికారులు ప్రాణాలకు తెగించి అందులో తరలిస్తున్న ఎర్రచందనం దుంగలతో పాటు వాహనాలను సీజ్‌చేయడం జరుగుతోంది. వీటన్నింటిని అటవీశాఖ కార్యాలయ ప్రాంగణంలోనే ఉంచడంతో పాములు బెడద ఎక్కువగా ఉంది. వాహనాలు తుప్పు పట్టిపోతున్నా వేలం వేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేశారు. ఇక వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకసారి వేలం వేయడంలో ఓతొమ్మిది వాహనాలు మాత్రం అక్కడి నుంచి కదిలాయి. స్మగ్లర్లు తరలిస్తున్న వాహనాను సీజ్‌చేయడం, నిందితులను అరెస్టుచేసి రిమాండ్‌కు పంపడం జరుగుతోంది. అయితే సీజ్ చేసిన వాహనాలను వేలం వేయాలంటే సుమారు 2 నుంచి మూడు సంవత్సరాలు వరకు సమయం పడుతోంది. అంతవరకు సీజ్ చేసిన వాహనాలు తుప్పుపట్టిపోతున్నాయి. అయితే గతంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అటవీశాఖ కార్యాలయాన్ని ఎంపిడిఓ కార్యాలయ పరిధిలో నుంచి ఖాళీ చేయాలని తీర్మానం చేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలుతీసుకోలేదు. ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలోపాముడబెడద ఎక్కువగా ఉంది. కార్యాలయ ఆవరణలో ఓలారీ తప్పు పట్టిపోయింది. ఇందుకు సంబందించి కేసు కూడా కోర్టులో నడుస్తున్నట్లు సమాచారం. ఇక స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలను కూడా అటవీశాఖ కార్యాలయంలోనే ఉంచాల్సివస్తోంది. ఇకనైనా అటవీశాఖాధికారులు స్వాధీనం చేసుకున్న వాహనాలు ప్రభుత్వం వేలంవేసే దిశగా చర్యలుతీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# విద్యార్థులకు అకడమిక్ స్టార్ ఆల్ రౌండర్ పతకాలు

**తరగతుల వారీగా మెడల్స్ఇవ్వనున్న ఎస్సీ గురుకులాలు**

**విద్యార్థుల్లో పోటీతత్వం అలవడడానికి**

**జనవరి నుంచి కొత్త పథకం**

**రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి మేరుగు నాగార్జున**



**సచివాలయం, నవంబర్25, ప్రభాతవార్త:** ఎస్సీ గురుకులాల్లో చదువుల్లోనూ, క్రీడల్లోనూ ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు తరగతుల వారీగా స్వర్ణ, రజత, కాంస్య పతకాలు ఇచ్చే ప్రోత్సాహక విధానాన్ని అమలు చేయనున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని గురుకులాల్లో రాబోయే జనవరి మాసం నుంచి ఈ పతకాలను విద్యార్థులకు అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో విద్యార్థుల ప్రతిభాపాటవాలను మరింతగా మెరుగులు దిద్దడానికి వారిలో పోటీ తత్వాన్ని పెంపొందించడానికి మెడల్స్ పథకాన్ని తీసుకువస్తున్నామని నాగార్జున శుక్రవారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. గురుకులాల్లో ఉండే విద్యార్థులలో 5 నుంచి 8వ తరగతి వరకూ చదివే విద్యార్థులకు వారు సాధారణ పరీక్షలలో సాధించిన మార్కుల ఆధారంగానూ, 9 నుంచి 12వ తరగతి వరకు చదివే విద్యార్థులకు వారు వారాంతపు పరీక్షలలో సాధించిన మార్కుల ఆధారంగానూ ఈ పతకాలను అందిస్తారని చెప్పారు. విద్యా విభాగంలో మూడు, క్రీడలు ఇతర విభాగాల్లో మూడు చొప్పున ప్రతి తరగతికి రెండు స్వర్ణ పతకాలు, రెండు రజక పతకాలు, రెండు కాంస్య పతకాలు చొప్పున మొత్తం 6 పతకాలను విద్యార్థులకు వారి క్లాస్ టీచర్ల ద్వారా అందిస్తామని చెప్పారు. అకడమిక్స్‌లో గోల్డ్ స్టార్, సిల్వర్ స్టార్, బ్రాంజ్ స్టార్ పతకాలను ఇవ్వడం జరుగుతుందని చదువుల్లో మార్కులు కాకుండా క్రీడలతో పాటు ఇతర అంశాల్లో అధిక మార్కులు సాధించిన వారికి ఆల్ రౌండర్ పతకాలను ఇస్తారన్నారు. ఈ పతకాలను సాధించిన విద్యార్థులు వాటిని స్కూలు పని చేస్తున్న సమయంలో తమ యూనిఫాంలకు దరించి ఉంటారని.. దీంతో తల్లిదండ్రులకు కూడా తమ పిల్లలు గురుకులంలో ఏ స్థాయిలో ఉన్నారనే విషయం అర్థమవుతందన్నారు. ప్రతి గురుకులానికి 48 అకడమిక్, మరో 48 ఆల్ రౌండర్ పతకాలను అందిస్తామని చెప్పారు. రోలింగ్ విధానంలో ఇచ్చే ఈ పతకాలను ఏ వారానికి ఆ వారం ఎక్కువ మార్కులు సాధించిన వారికి బదిలీ చేయడం జరుగుతుందన్నారు. మొదట పతకాలు సాధించిన విద్యార్థులు ఆ తర్వాత తమ కంటే ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు అందజేయాల్సి ఉంటుందన్నారు. దీంతో పతకాలను తమ వద్దే ఉంచుకోవాలన్న నేపథ్యంలో పోటీతత్వ పెరుగుతుందన్నారు. 2023 జనవరి 3వ తేదీ నుంచి అన్ని గురుకులాల్లో ఈ పతకాలను విద్యార్థులకు ఇవ్వడం ప్రారంభిస్తామని నాగార్జున తెలిపారు.

# పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ధ్యేయం

**- మంత్రి నాగార్జున**



**తెనాలి, నవంబర్ 25, ప్రభాత వార్త :** పేద ప్రజలకు మెరుగైన ప్రభుత్వ వైద్య సేవలు అందించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి లక్ష్యానికి అనుగుణంగా తెనాలిలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని అన్ని వసతులతో ఉన్నతంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర సాంఘీక, సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున తెలిపారు. శుక్రవారం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, అధ్యక్షతన జరిగిన అభివృద్ధి కమిటీ సమావేశంలో రాష్ట్ర సాంఘీక, సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున, తెనాలి శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మతో కలసి పాల్గొన్నారు. సమావేశం అనంతరం రాష్ట్ర సాంఘీక, సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున విలేఖర్లతో మాట్లాడుతూ తెనాలి జిల్లా ఆసుపత్రికి వేమూరు, రేపల్లె నుంచి కృష్ణాజిల్లా నుంచి రోగులు వైద్య సేవలకు వస్తున్నారన్నారు. ఆసుపత్రిలో మౌలిక సౌకర్యాలు, వైద్యాధికారుల పనితీరు, రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై అభివృద్ధి కమిటీ సమావేశంలో కూలంకషంగా చర్చించటం జరిగిందన్నారు. వైద్యులు రోగులను రిసీవ్ చేసుకునే విధానం, వసతి, భోజనం, పరిపాలనా పరంగా ఉన్న అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని ఆసుపత్రిని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించటం జరిగిందన్నారు. అదే విధంగా రోగులకు అవసరమైన అన్ని వ్యాధి నిర్ధారణ పరీక్షలను అందుబాటులోకి తీసుకువచ్చి పేద ప్రనజలకు వైద్యాన్ని మరింత దగ్గరకు చేర్చేలా ఆసుపత్రిని తీర్చిదిద్దటం జరుగుతుందన్నారు. ప్రభుత్వ విధానాలకి అనుగుణంగా పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే ధ్యేయంగా సిబ్బంది విధులు నిర్వహించాలని వైద్యాధికారులను ఆదేశించామన్నారు. జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ గత అభివృద్ధి కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలలో అమలు చేసిన అంశాలపై సమీక్ష నిర్వహించడంతో పాటు, మరికొన్ని ఏజెండా అంశాలపై సమగ్రంగా చర్చించటం జరిగిందన్నారు. సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర సాంఘీక, సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున దృష్టికి వచ్చిన అంశాలను, గమనించిన అంశాలను తెలియజేశారని, వాటిని పరిష్కరించే విధంగా సూచనలు అందించారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వైద్య రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపధ్యంలో రోగులకు అవసరమయ్యే అన్ని రకాల మందులు, వ్యాధి నిర్ధారణ పరీక్షలకు అవసరమయ్యే కిట్‌లను, ఇతర సామాగ్రిని వైద్యశాలలోనే లభ్యమయ్యే విధంగా చర్యలు చేపట్టడానికి ఆదేశాలు ఇచ్చామన్నారు. ఇప్పటిదాకా వైద్యశాలలో జరుపుతున్న పరీక్షలు చికిత్సలే కాకుండా అదనంగా మరికొన్ని జబ్బులకు కూడా పరీక్షలు చికిత్సలు నిర్వహించడానికి చర్చించినట్లు వివరించారు. ఆసుపత్రిలో కొన్ని వైద్యుల పోస్టుల మినహా అన్ని విభాగాలలో పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించటం జరిగిందని, వైద్యుల పోస్టులకు సంబంధించి సోమవారమే నోటిఫికేషన్ జారీ చేయాలని సూచించటం జరిగిందన్నారు. తెనాలి జిల్లా ఆసుపత్రికి మంగళగిరి, తెనాలి, వేమూరు తదితర నియోజకవర్గాల నుంచి ఎక్కువగా ప్రజలు వైద్య సేవలకు వస్తున్నారని రోగులు అత్యవసర సమయాల్లో గుంటూరుకి రిఫర్ కాకుండా ఇక్కడే పూర్తి స్థాయిలో వైద్యం అందించి వారికి నయం చేయటానికి సౌకర్యాలను పూర్తి స్థాయిలో తీసుకురావటానికి తగు చర్యలు గురించి సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. ఇప్పటికే తీసుకున్న చర్యల వలన గత నాలుగు నెలలుగా రిఫర్ చేసే కేసుల సంఖ్య తగ్గిందని తెలిసిందన్నారు. ప్రస్తుతం ఆసుపత్రిలో 40వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నారని, రీ ఏజెంట్ పరీక్షలను నిర్వహించేందుకు అవసరమైన కిట్‌లను అందుబాటులోకి ఉంచనున్నామన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి ఆసుపత్రిలోని పలు విభాగాలలో పరిస్థితులను, రోగులకి అందిస్తున్న సేవలను పరిశీలించి వైద్యులకు పలు సూచనలు చేశారు. సమావేశంలో డీఎంహెచ్ఓ డా.సుమయాఖాన్, డిస్టిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ హనుమంతరావు, వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి, తెనాలి మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు, అభివృద్ధి కమిటీ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# గడప గడపకు ప్రజలు నీరాజనం

**--ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్**



**కొల్లిపర,నవంబరు 25 ప్రభాతవార్త:** ప్రతి పేదవాడి ఇంట్లో సంక్షేమాన్ని అందించటంతో గడప గడపకు ప్రజలు నీరాజనం పడుతున్నారని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మండ లం పరిధిలోని అత్తోటలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ ప్రజలు తెలిపిన సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఎంపిపి భీమవరపు పద్మావతి,సర్పంచ్ నాగమ్మేశ్వరరావు,ఎంపిడిఓ శ్రీనివాసులు,తహశీల్దార్ నాంచారయ్య,మండల ఉపాధ్యక్షుడు బొల్లిముంత పోతురాజు,సొసైటీ అధ్యక్షుడు కొరాదు వరప్రసాద్,వైసీపీ మండల కన్వీనర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి,మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి,నాయకులు కళ్ళం వెంకటప్పారెడ్డి,తుంగల వీరరాఘవులు,దండా చిన్నా,యర్రు వీరయ్య,బొల్లపూడి శ్రీనివాసరావు,యర్రు సూర్యనారాయణ,కటికి గోపీచంద్,యర్రు కిట్టు వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ భూములకు పట్టాలిచ్చిన ఘనత టీడీపీదే

**మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్**

**కొల్లిపర,నవంబరు 25 ప్రభాతవార్త:** అనాదిగా సొసైటీ భూములను పంట పండించుకుంటున్నారో వారికి టీడీపీ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్టాలు ఇచ్చారని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.శుక్రవారం జనజాగృతి యాత్రలో భాగంగా మండలంలోని అన్నవరంలంక గ్రామంలో పార్టీ నేతలతో కలసి ఆయన పర్యటించారు.ప్రభుత్వ వైఫల్యాలను తెలిపే ముద్రించిన కరపత్రాల ను పంపిణీ చేసారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పాలనతో పాటు పేద ప్రజల స్థితిగతులు అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ గతంలో సొసైటీ భూములను అన్యాక్రాంతం చేయటానికి ప్రయత్నించినప్పుడు మాజీమంత్రి ఈ ప్రాంతవాసి దళిత హక్కులను కాపాడటానికి సొసైటీ భూములుగా మార్చినటువంటి ఘనత ఆలపాటి ధర్మారావుదే అన్నారు.ఇసుక మాఫియా వలన గ్రామాలే కొట్టుకు పోయే పరిస్థితి ఏర్పండిందన్నారు.ఇసుక మాఫియా గురించి లంక గ్రామాల ప్రజలు ఆలోచించాలన్నారు.వైసీపీ ప్రభుత్వం సంభందించిన నాయకులు అన్నివిధాల దోచుకుంటున్నారన్నారు.అనంతరం 40 మంది ఆలపాటి రాజా సమక్షంలో టీడీపీలోకి చేరారు.కార్యక్రమంలో టీడీపీ మండల అద్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి,రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి వంగా సాంబిరెడ్డి,టీడీపీ జిల్లా కార్యదర్శి కంచర్ల అమృతరాజు,నాయకులు గుదిబండి గోవర్ధనరెడ్డి,ఆలపాటి వెంకటేశ్వరరావు,తోడేటి దాసు,ఎ.చినబాబు,మేరకంపల్లి రవి,పందిపాటి నల్లయ్య,కౌసల్యారావు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



అన్నవరంలంకలో మాట్లాడుతున్న మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

# మున్సిపల్ ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీసు రూల్స్ విడుదల చేయాలి

**గుంటూరు విద్య, నవంబర్ 25, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్త ంగా అపరిష్కృతంగా ఉన్న మున్సిపల్ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి మున్సిపల్ శాఖమంత్రికి ప్రాతినిద్యం చేయడమైందని మున్సిపల్ పాఠశాల పర్యవేక్షణ కొరకుస్కూల్ సూపర్‌వైజర్ పోస్టులు ఏరా ్పటు చేసి ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు డిడిఓ గా నిమించవలసిందిగా కొరడమైందని ఆయన పేర్కొన్నారు.మున్సిపల్ కార్పొరేషన్ గ్రేటర్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికీ ఒక సర్వీసు రూల్స్ విడుదల చేయాలని,మున్సిపల్ ఉపాధ్యాయులకు పదోన్నతులు మరియు బదిలీల షెడ్యూల్ విడుదల చేయాలని పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉన్నదృష్ట్యా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశామని తెలిపారు.మున్సిపల్ ఉపాధ్యాయులకు జిపిఎఫ్ ఖాతాలు ఏర్పాటు చేయాలని,మున్సిపల్ జూనియర్ కాలేజీలు ఏర్పాటు చేయవలసిందిగా కోరడమైందని సోమరౌతు శ్రీనివాసరావు తెలిపారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంగినేని శ్రీనివాసరావు,కుమార్‌రెడ్డి, కొండపాటూరి శ్రీనివాసరావు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.180జీవో ద్వారా మున్సిపల్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు డిడిఓ అధికారాలను ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి,మంత్రి బొత్స సత్యనారాయణ,ఎమ్మెల్సీ కల్పలత రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# సమాజంలోని రుగ్మతల నివారణకు పుస్తకపఠనం

**గుంటూరు కల్చరల్, నవంబర్ 25, ప్రభాతవార్త :** సమాజంలోని రుగ్మతలను రూపుమాపేందుకు పుస్తక పఠనం దోహదపడుతుందని ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు.శుక్రవారం లాడ్జిసెంటర్‌లోని ఎఎల్ బియిడి కాలేజి ప్రాంగణంలో విశాలాంధ్ర బుక్ హౌస్ ఏర్పాటుచేసిన పుస్తక మహోత్సవాన్ని ఆయన ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జ్ఞానసమూపార్జనకు పుస్తక పఠనం అవసరం అన్నారు.పెద్దలతో కలసి పుస్తక ప్రదర్శనలో ఉన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు.కిట్స్ కళాశాల చైర్మన్ కోయ సుబ్బారావు,సిపిఐ నేత జంగాల అజయ్‌కుమార్,అరసం జాతీయ కార్యదర్శి పెనుగొండ లక్ష్మీనారాయణ,రాష్ట్ర కార్యదర్శి వల్లూరు శివప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షుడు ఆనంధ్,బిఈడి కాలేజ్ ప్రిన్సిపాల్ ఏస్టేరు సునీత,అరసం అధ్యక్షులు సోమేపల్లి ,గని,విశాలాంధ్ర విజ్ఞాన సమితి డిప్యూటీ జిఎం మనోహర్ నాయుడు,స్థానిక మేనేజర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.సాయంత్రం సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి.

--సాయంత్రం ఎమ్‌వి రామిరెడ్డి రచించిన అనిర్వచనం పుస్తకావిష్కరణ జరిగింది.ఎమ్మెల్సీ లక్ష్మణరావు, పాపినేని శివశంకర్,రావెల సాంబశివరావు, మోదుగుల రవికృష్ణ,పెనుగొండ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# లింగ వివక్షతను రూపుమాపాలి

**పెదనందిపాడు, నవంబర్ 25, ప్రభాతవార్త :** అంతర్జాతీయ స్త్రీ హింసవ్యతిరేకత దినం సందర్భంగా శుక్రవారం జనరల్ క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా లయన్ డిపార్ట్‌మెంట్‌లతో కలసి మండల సమాఖ్య పెదనందిపాడు వారి ఆధ్వర్యంలో స్త్రీ హింస వ్యతిరేకత నినాదాలు శ్లోకం పలుకుతూ ర్యాలీ నిర్వహించి,పెదనందిపాడు పాతబస్టాండ్ దగ్గర మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం నవంబర్ 30వ తేది వరకు కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ భారతీదేవి,సెక్టార్ సూపర్‌వైజర్ జరీనా,ఏపిఎం సుబ్బారావు,డ్వాక్రా సభ్యులు,ఆశా కార్యకర్తలు,అంగన్‌వాడీ కార్యకర్తలు,హెచ్‌డివి సుబ్బారావు,కమ్యూనిటీ కో-ఆర్డినేటర్ వి.శ్రీనివాసరావు ఎఫ్‌సిఓ సైదావలి మాధవి పాల్గొన్నారు.

# ప్రపంచమంతా వయస్సుతో నిమిత్తం లేకుండా అభిమానించే ఆట క్రికెట్

**మంగళగిరి, నవంబర్ 25, ప్రభాతవార్త :** మంగళగిరిలోని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ క్రికెట్ స్టేడియంలో నిర్మించిన క్రీడాకారుల డ్రెసి ్సంగ్ రూమ్,మ్యాచ్ అఫీషియల్ రూములు మరియు సీసీ రోడ్లను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి శుక్రవారం ప్రారంభించారు.అనంతరం జిలా ్ల కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ఈరోజు ఏసిఏ క్రికెట్ స్టేడియంలోని డ్రెస్సింగ్ రూమ్,మ్యాచ్ ఆఫీషియల్ రూములు,సిసి రోడ్లను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు.అధునాతనంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశ్యంతో ఈ స్టేడియాన్ని నిరి ్మంచడం జరిగిందన్నారు.ఇంకా కొన్ని పనులు మిగిలినప్పటికి కూడా ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ ఈ మధ్య కాలంలో పూర్త ియ్యేందుకు తనవంతు కృషి చేస్తుంనదన్నారు.ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ వారు క్రికెట్ క్రీడాకారులకు మంచి గ్రౌండ్‌ను మరియు వసతి కల్పించాలనే ఉద్దేశ్యంతో కృషిచేస్తుందన్నారు.వారి కృషిని అభినందిస్తున్నానన్నారు.వయస్సుతో నిమిత్తం లేకుండా ప్రపంచ మంతా అభిమానించే ఆట క్రికెట్ అన్నారు.కార్యక్రమంలో మంగళగిరి తహసీల్దార్ రామ్‌ప్రసాద్,చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎం.వెంకట శివారెడ్డి,మేనేజర్ భాస్కర్,ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# కామన్వెల్త్ క్రీడలకు కెఎల్‌యు విద్యార్థిని సాదియా




**తాడేపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త :** కె.ఎల్.విశ్వవిద్యాలయంలో బిఏ ఐఎఎస్ మూడవ సంవత్సరం చదువుతున్న అంతర్జాతీయ పవర్ లిఫ్టర్ సాదియా ఆల్‌మాస్ కామన్వెల్త్ క్రీడలకు ఎంపికైనట్లు విశ్వవిద్యాలయం క్రీడల అసోసియేట్ డీన్ డాక్టర్ కె.హరికిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవర్ లిఫి ్టంగ్‌లో అత్యంత ప్రతిభావంతురాలు అయిన సాదియా కామనె ్వల్త్ క్రీడలకు ఎంపిక కావడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ నెల 27నుంచి డిసెంబర్ 1వరకు నూ ్యజిలాండ్‌లో జరగనున్న కామన్వెల్త్ క్రీడల్లో పవర్ లిఫ్టింగ్ విభాగంలో పోటీ పడనున్న సాదియాకు విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ జి.పార్ధసారధివర్మ,ప్రోవైస్ చాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకట్రామ్‌లు మాట్లాడుతూ సాదియా కామన్వెల్త్ క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచి దేశానికి,రాష్ట్రానికి విశ్వవిద్యాలయానికి మంచిపేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు.డీన్,విద్యార్థి సంక్షేమ విభాగ అధిపతి డాక్టర్ హనుమంతరావు,వ్యాయామ ఉపాధ్యాయురాలు డాక్టర్ కె.సుజాత అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

# సమర్ధవంతమైన గ్రంథాలయ సేవలను పాఠకులకు అందించాలి

**--రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు**

**మంగళగిరి, నవంబర్ 25, ప్రభాతవార్త :** రాష్ట్రంలో సమీకృత,సమగ్ర మరియు సమర్ధవంతమైన గ్రంధాలయ సేవలను పాఠకులకు అందించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గ్రంధాలయ వ్యవస్థను పటిష్ట పరచడానికి విప్లవాత్మకమైన కార్యక్రమాలను అమలు చేస్తున్నారని రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు తెలిపారు.శుక్రవారం మంగళగిరిలోని గ్రంధాలయ పరిషత్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు,పౌరగ్రంధాలయ శాఖ సంచాలకులు డాక్టర్ ఎం.ఆర్.ప్రసన్న కుమార్‌తోకలసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మందపాటి శేషగిరిరావు మాట్లాడుతూ సంస్కారవంతమైన జీవితానికి పుస్తక పఠనం చాలా ముఖ్యమని,రాష్ట్రవ్యాప్తంగా పౌరగ్రంధాలయాల్లో పాఠకులకు మెరుగైన సేవలు అందించేలా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటునా ్న మన్నారు.గత ప్రభుత్వాల కాలంలో గ్రంధాలయ వ్యవస్థ పూర్తిగా నిర్లక్ష్యంకు గురైందని, గ్రంధాలయాల సెస్ నిధులను సైతం వేరే శాఖలకు మళి ్లంచా రన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అట్టడుగు వర్గాలకు ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యను అందించడానికి విద్యారంగం లో సమూల మార్పులు చేస్తున్న విధంగా గ్రామస్థాయిలో గ్రంధాలయ వ్యవస్థను అందుబాటులోనికి తీసుకురావడానికి రాష్ట్రవ్యాప్తంగా 10960డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటుకు శ్రీకారం చుట్టి సమాజ అభ్యుదయానికి కృషిచేస్తున్నారన్నారు.పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న వారికి అవసరమైన పుస్తకాలను గ్రంధాయాల్లో అందుబాటులో ఉంచడంతోపాటు,లైబ్రరీలను డిజిటలైజేషన్,ఇంటర్నెట్ సౌకర్యాలతో తీరి ్చదిద్దటం జరుగుతుందన్నారు.రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న వెంటనే గ్రంధాలయాల్లో పుస్తకాలు కొనుగోలుకు రూ.15.56కోట్లు మంజూరు చేయించడం జరిగిందని,వీటిలో ఇప్పటివరకు రూ.10కోట్ల ్లతో పుస ్తకాలను కొనుగోలు చేసి గ్రంధాలయాల్లో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.ఇటీవల 55వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు నవంబర్ 14వ తేది నుంచి 20వరకు అన్నీ పౌరగ్రంధాలయాల్లో ఘనంగా నిర్వహించామని,వారోత్సవాలను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ రాష్ట్రస్థాయిలో ప్రారంభించామన్నారు.వారోత్సవాల సందర్భంగా గ్రంధాలయాల్లో నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో 2,50,980మంది విద్యార్థులు పాల్గొన్నారని నూతనంగా 8410మంది గ్రంధాలయ సభ్యత్వం తీసుకున్నారన్నారు.రాష్ట్రపౌర గ్రంధాలయాల శాఖ సంచాలకులు డాక్టర్ ఎం.ఆర్.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ అన్ని జిల్లా కేంద్ర గ్రంధాలయాలకు బ్రిటిష్ లైబ్రరీ వంటి డిజిటల్ లైబ్రరీ యాప్‌లు,వెబ్‌సైట్‌లను గ్రంధాలయ సభ్యత్వం ఉన్న చదువరులకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు.స్మార్ట్‌ఫోన్స్ ద్వారా ఆన్‌లైన్‌లో డిజిటల్ గ్రంధాలయాలను ఉపయోగించుకొనుటకు వీలుగా వైఫై కనెక్షన్ కూడా అందించబడుతుందన్నారు.పాఠశాల విద్యార్థులకు పఠనాశక్తి పెంపొందించేందుకు గ్రంధాలయానికి 3కిమీ పరిధిలో ఉన్న పాఠశాల్లోని విద్యార్థులను గ్రంధాలయానికి మ్యాపింగ్ చేసి వారికి సభ్యత్వం అందిస్తున్నామన్నారు.సమావేశంలో రాష్ట్ర పౌర గ్రంధాలయాల శాఖ ఉప సంచాలకులు పీర్ అహ్మద్,సహాయ సంచాలకులు దీక్షితులు,శర్మ,గ్రేడ్ గ్రంధపాలకులు కె.నాగరాజు పాల్గొన్నారు.



# డ్రైనేజి నిర్మాణాలతో పట్టణానికి వెసులుబాటు

**ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్**

**తెనాలి, నవంబర్ 25, ప్రభాత వార్త :** డ్రైనేజీ నిర్మాణాలతో ఆయా ప్రాంతాలు నివాస యోగ్యాలుగా మారి పట్టణానికి వెసులుబాటుగా ఉంటుందని తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. శుక్రవారం 12వ వార్డు చినరావూరు ఎన్టీఆర్ నగర్‌లో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.28లక్షలతో నిర్మితమవుతున్న డ్రైనేజీకి ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ శివారు వరకు ఇబ్బందులు లేకుండా చూస్తామని, మిగతాది గ్రామీణ ప్రాంతాల మీదుగా ఈ డ్రైనేజి ప్రవహిస్తుందని, దీనిని కూడా పరి ష్కరిస్తామన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీం మాట్లాడుతూ పట్టణాన్ని అన్ని విధాలుగా అధ్యయనం చేసి అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ గుంటూరు కోటేశ్వరరావు, 12వ వార్డు కౌన్సిలర్ కొర్రా యశోద, సాయిబాబా, కిషోర్, అక్కిదాస్ కిరణ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# వినీలాకాశ ధ్రువతార సూపర్‌స్టార్ కృష్ణ

**ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్**



**తెనాలి, నవంబర్ 25, ప్రభాత వార్త :** సినిమా రంగంలో వెండి తెరపై అజరామరంగా వెలుగులు వెదజల్లి, సూపర్‌స్టార్ గా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ఆంధ్రుల అభిమాని ఘట్టమనేని కృష్ణ జ్ఞాపకాలు ఏ ఒక్కరూ మర్చిపోలేనివని తెనాలి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. శుక్రవారం కొత్తపేటలోని రామకృష్ణ కవి కళాక్షేత్రంలో నిర్వహించిన కీర్తిశేషులు ఘట్టమనేని కృష్ణ సంస్మరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత ఆయన సూపర్‌స్టార్ కృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుర్రిపాలెంలో జన్మించి, ఉన్నత విద్యా వంతుడిగా ఏదిగి, సినీ రంగంలో ప్రవేశించి, నటుడిగా ఆయన నటించిన పాత్రలలో లీనమై పౌరాణిక, సాంఘీక, రాజకీయ, దేశ నాయకుల చరిత్రలతో పాటు, కుటుంబ కధా చిత్రాలు అత్యంత ప్రజాదరణ పొందినవని అన్నారు. ఆయన మన మధ్య లేకపోవడం జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు డాక్టర్ దక్షిణామూర్తి, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# ఏపీడబ్ల్యూజేఫ్ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టులకు రూ.10లక్షల ప్రమాద బీమా

**తెనాలి, నవంబర్ 25, ప్రభాత వార్త :** ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం వర్కింగ్ జర్నలిస్టులకు రూ.10లక్షల పోస్టల్ ప్రమాద భీమా కల్పించారు. దాత అమిరినేని ప్రనసాద్. అధ్యక్షుడు రవి, సహచరుడి సహకారంతో ఫెడరేషన్ సభ్యులు 21మందికి పైగా భీమా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కనపర్తి రత్నాకర్, అధ్యక్షుడు మంచికలపూడి రవి, కోశాధికారి డి.కోటేశ్వరరావు, శ్యాంసాగర్‌లు సారధ్యం వహించి నిర్వహించగా భీమా పాలసీ పొందిన సభ్యులు ఫెడరేషన్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రముఖ పౌరాణిక, రంగస్థల కళాకారుడు దాసరి శుభాకర్‌కు సత్కారం

**తెనాలి, నవంబర్ 25, ప్రభాత వార్త :** శకపురుషుని శత జయంతి మహోత్సవాల సందర్భంగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో తెనాలిలోని పెమ్మసాని థియేటర్‌లో సంవత్సరం పాటు జరుగనున్న ఎన్టీఆర్ ఉచిత సినిమా ప్రదర్శనలో భాగంగా సోమవారం నుండి శుక్రవారం వరకు నేడు శుక్రవారం వాల్మీకి చిత్రం ప్రదర్శింపబడినది. ప్రేక్షకులు షుమారు 200మందిపైగానే హాజరయ్యారు. శత జయంతి సత్కారాల పండుగ రోజుకొక కళాకారునికి సత్కారం కార్యక్రమంలో భాగంగా ప్రముఖ పౌరాణిక, రంగస్థల సీనియర్ కళాకారులు దాసరి శుభాకర్‌ను తెలుగుదేశం పార్టీ నాయకులు చుక్కపల్లి రత్నాకర్, కరివరపు అజయ్‌బాబు, బుల్లా రమేష్, గన్నమనేని రమణ, కోపల్లె శ్రీను, గుంటుపల్లి మోహనరావు, కంచర్ల ఏడుకొండలు, గద్దేటి రాజాలు సత్కరించారు. కార్యక్రమంలో పెమ్మసాని పోతురాజు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, ఈదర శ్రీనివాసరావు, దేవరపల్లి భవాని, ఎన్టీఆర్ జగన్, ముప్పానేని రాఘవరావు, గుమ్మడి ప్రసాద్, దేవిశెట్టి భాస్కర్, ఉమ్మలనేని ధర్మారావు, సోమవరపు సాంబశివరావు, నల్లూరి శ్రీనివాస్, డి.శ్రీనివాస్ పాల్గొన్నారు.



# జర్నలిస్టుల హక్కులను కాపాడిన సుప్రీం న్యాయస్థానం


**తెనాలి, నవంబర్ 25, ప్రభాత వార్త :**



భారతదేశంలో జర్నలిస్టులను బెదిరించినా, దుర్భాషలాడినా, కొట్టినా రూ.50వేలు జరిమానా, లేదా ఐదేళ్ళు జైలు శిక్షకు గురవుతారని, సుప్రీం న్యాయస్థానం ఇచ్చిన తీర్పు జర్నలిస్టుల మనుగడకు రక్షణ కవచమని, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కనపర్తి రత్నాకర్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేరాబాబా ఆశ్రమంలో జర్నలిస్టు హత్య, కర్ణాటక రాష్ట్రం బెంగుళూరులో గౌరీ లంకేష్ హత్య వంటి దారుణ సంఘటనలు జరిగాయని, పాత్రికేయ వృత్తిలో తమకంటూ ఏమి మిగులుచుకోకుండా ప్రజల కోసం ప్రభుత్వానికి ప్రజల మధ్య వారదులుగా ప్రాణాలకు తెగించి పనిచేసే జర్నలిస్టుల సేవలు ఏ ఒక్కరూ మర్చిపోకూడదన్నారు. సుప్రీం కోర్టు తీర్పువల్ల జర్నలిస్టుల్లో మనోధైర్యం నిండుకుందని, పాకులు, అధికారులు సుప్రీం న్యాయస్థానం ఇచ్చిన తీర్పును గౌరవించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ర్యాలీ నిర్వహిస్తున్న డ్వాక్రా మహిళలు

**వేమూరు, నవంబర్ 25, ప్రభాత వార్త :** డ్వాక్రా గ్రూపు మహిళల కుటుంబ పరమైన సమస్యల పరిష్కారం కోసం జెండర్ కమిటీలు కృషి చేస్తున్నాయని ఏపిఎం రాము తెలియజేశారు. శుక్రవారం వేమూరులో డ్వాక్రా గ్రూపు మహిళలు జెండర్ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సమస్యల పరిష్కారం కోసం జెండర్ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందుకు అనుగుణంగా కమిటీలు సేవలందిస్తున్నాయని ఆయన వివరించారు. లింగ వివక్షతపై మహిళలు నడుం బిగించి పోరాడుతున్నాయని మహిళలను గౌరవప్రదంగా చూసే విధంగా ప్రతి ఒక్కఊ ఉండాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో చైతన్య వంతులు అవుతున్నారని ప్రభుత్వం కూడా మహిళలకు సముచిత ప్రాధాన్యమిస్తూ తోడ్పడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మండల పరిషత్ సూపరింటెండెంట్ అనురాధ, సీసీలు జెండర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




# దావులూరిపాలెంలో పంటకోత ప్రయోగాలు

**కొల్లిపర,నవంబరు 25 ప్రభాతవార్త:** వ్యవసాయశాఖ గణాంక శాఖల కార్యాచరణ మేరకు వ్యవసాయాధి కారులు మండల పరిధిలోని దావులూరు పాలెం పంట పొలాలల్లో శుక్రవారం పంట కోత ప్రయోగాన్ని నిర్వహించారు.ఏడిఏ వెంకట్రావు ఆద్వర్యంలో వ్యవసాయాధికారులు వరి దిగుబడి అంచనా వేసారు.దొంతగాని వెంకట సుబ్బారావుకు చెందిన పొలంలో క్షేస్త్రాయిలో ప్రయోగాలు జరిపి సరాసరి దిగుబడిని గుర్తించారు.25 చదరపు మీటర్ల విస్తీర్ణంలో దిగుబడి అంచనా వేయగా సరాసరి 41 బస్తాల ధాన్యం దిగుబడి వచ్చినట్లు వెంకట్రావు తెలిపారు.



# తొలి వన్డేలో భారత్‌పై కివీస్ గెలుపు




## శార్దూల్ వైఫల్యంతోనే టీమిండియా ఓటమి

**ఆక్లాండ్:** న్యూజిలాండ్‌పర్యటనలో టీమిండియా జోరుకు బ్రేక్‌పడింది. మూడు టి20ల సిరీస్‌ను 1:0తో కైవసంచేసుకున్న టీమిండియా వన్డేసిరీస్‌లో జోరుకును కొనసాగించలేకపోయింది. శుక్రవారం తొలిమ్యాచ్‌లో బౌలింగ్‌లో విఫలం అయిన గబ్బర్‌సేన ఏడు వికెట్ల తేడాతో కివీస్‌చేతిలో ఓటమి పాలయింది. 307 పరుగుల భారీ లక్ష్యాన్ని టీమిండియా ఛేదించలేకపోయింది. టీమిండియా ఫలితాన్ని న్యూజిలాండ్స్ ఇన్నింగ్స్ 40వ ఓవర్‌శాసించింది. శార్దూల్‌ఠాకూర్‌వేసిన ఈ ఓవరే మ్యాచ్‌కు టర్నింగ్ పాయింట్ అయింది. 39వ ఓవర్‌వరకూ భారత్ విజయావకాశాలు సజీవంగా ఉంటే 40వ ఓవర్‌లో టామ్ లాథమ్ ఒక సిక్స్, నాలుగు బౌండరీలతో 25 పరుగులు చేయడంతో మొత్తం కివీస్‌వైపు మ్యాచ్‌మళ్లింది. శార్దూల్ వేసిన ఈ ఓవర్ తొలిబంతిని టామ్ లాథమ్ డీప్ బ్యాక్‌వార్డ్ దిశగా సిక్సర్ బాదాడు. రెండోబంతిని శార్దూల్ వైడ్ వేయగా ఎక్స్‌ట్రా బాల్‌ను ఠాకూర్ బౌండరీకి తరలించాడు. తర్వాత మరో మూడు బంతులను బౌండరీలుగా మలిచాడు. తీవ్ర ఒత్తిడికి గురైన ఠాకూర్ చివరిబంతిని మరోవైడ్ వేయగా మరో ఎక్స్‌ట్రా డెలివరీకి సింగిల్ తీసిన లాథమ్ సెంచరీపూర్తిచేసుకున్నాడు.

పదేపదే షాట్ బాల్స్‌వేసిన శార్దూల్ మూల్యం చెల్లించుకున్నాడు. కేన్ విలియమ్సన్ టామ్ లాథమ్ నాలుగో వికెట్‌కు 221 పరుగుల భాగస్వామ్యం బ్రేక్‌చేసినా ఫలితం మారేది. పేలవమైన బౌలింగ్‌తో టీమిండియా సులువుగా గెలిచేమ్యాచ్‌ను చేజార్చుకుంది. మ్యాచ్ అనంతరం ఇరుజట్ల కెప్టెన్లుకూడా శార్దూల్ వేసిన 40వ ఓవరే టర్నింగ్ పాయింట్‌అని అంగీకరించారు. ముందు బ్యాటింగ్‌చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో ఏడు వికెట్లకు 306 పరుగుల భారీస్కోరుచేసింది. శ్రేయస్ అయ్యర్ 76 బంతుల్లో నాలుగుఫోర్లు, నాలుగు సిక్స్‌లతో 80 పరుగులుచేసింది. శిఖర్ ధావన్ 77బంతుల్లో 13 ఫోర్లతో 72 పరుగులు చేస్తే శుభ్‌మన్‌గిల్ 65 బంతుల్లో ఒకఫోర్, మూడు సిక్స్‌లతో 37 నాటౌట్‌గానిలిచాడు. న్యూజిలాండ్ బౌలర్లలో టిమ్‌సౌథీ, లూకీ ఫెర్గుసన్ మూడేసి వికెట్లుతీయగా ఆడమ్ మిల్నే ఒక వికెట్‌తీసాడు. లక్ష్యఛేదనకు దిగిన న్యూజిలాండ్ 47.1 ఓవర్లలో మూడు వికెట్లకు 309 పరుగులుచేసింది. టామ్ లాథమ్ 104 బంతుల్లో 19 ఫోర్లు, ఐదు సిక్స్‌లతో 145 నాటౌట్‌గా నిలిచాడు. అజేయశతకంతో చెలరేగాడు.

కేన్ విలియమ్సన్ 98 బంతుల్లో ఏడుఫోర్లు, సిక్స్‌తో 94 నాటౌట్‌గా నిలిచాడు. భారత బౌలర్లలో ఉమ్రాన్ మాలిక్ రెండు వికెట్లు తీయగా శార్దూల్ ఠాకూర్ ఓ వికెట్‌తీసాడు. మిగతా బౌలర్లు దారుణంగా విఫలం అయ్యారు. మూడు వన్డేల సిరీస్‌లో న్యూజిలాండ్ 1:0తో ఆధిక్యంతో నిలిచింది. రెండో వన్డే ఆదివారం జరుగుతుంది.



## హోరాహోరీ పోరులో వేల్స్‌జట్టుపై ఇరాన్ గెలుపు

**దోహా:** ఫిఫా ప్రపంచకప్‌లో ఇరాన్ బోణీకొట్టింది. శుక్రవారం జరిగిన తమ రెండోమ్యాచ్‌లో ఇరాన్ 2:0తో వేల్స్‌పై గెలిచింది. ఇంజ్యూరీ టైమ్‌లో గోల్స్‌చేసిన రూజ్‌బే చేష్మీ 90ప్లస్ ఎనిమిది నిమిషాలు, రామిన్ రిజయాన్ 90 ప్లస్ 11వ నిమిషంలో ఇరాన్‌కు అద్భుత విజయాలిచ్చారు. మ్యాచ్ ఆరంభంనుంచి ఇరుజట్లు హోరాహోరీ తలపడ్డాయి. వేల్స్ గోల్‌పోస్ట్‌లోకి ఇరాన్ ఆటగాళ్లు పదేపదే దాడిచేసినా ఫలితం లేదు. వేల్స్ డిఫెన్స్ విభాగం పాదరసంలా కదలడంతో ఇరాన్ ఆటగాళ్లు ఎంతో కష్టపడాల్సివచ్చింది. దాంతో ఇరుజట్లు ఫస్టాఫ్‌లో ఒక్కగోల్‌కూడాచేయలేదు. సెకండాఫ్‌లోనూ హోరాహోరీగా తలపడ్డాయి. అయితే వేల్స్‌గోల్‌కీపర్ వేన్ హెన్నెస్సీ అత్యుత్సాహం జట్టుకొంపముంచింది. ఇరాన్ ప్లేయర్‌ను కట్టడిచేసే సమయంలో హద్దులు దాటిన హెన్నెసీ ప్రత్యర్థి ఆటగాడు గాయపడేలా దురుసుగా ప్రవర్తించాడు. 86వ నిమిషంలో ఈ ఘటనచోటుచేసుకోగా రిఫరీ రెడ్‌కార్డ్ జారీచేసి కఠినచర్యలు తీసుకున్నాడు. దాంతో ఫిఫా ప్రపంచకప్‌లో రెడ్‌కార్డ్ అందుకున్న తొలి ఆటగాడిగా వేల్స్‌గోల్‌కీపర్ రికార్డుకెక్కాడు. ఊహించని ఘటనతో వేల్స్ తీవ్రంగా నష్టపోయింది. పదిమందితోనే మ్యాచ్‌కొనసాగించింది. దీనితో ఇరాన్ ఆటగాళ్లు వేల్స్ గోల్‌పోస్ట్‌పై దాడికి దిగారు. నిర్ణీత సమయంవరకూ పోరాడిన వేల్స్ డిఫెన్స్ ఇంజ్యూరీటైమ్‌లో చేతులెత్తేసింది. ఇరాన్ 2:0తో ఆధిక్యం సాధించింది. అదేజోరులో మ్యాచ్‌ను ముగించి అద్భుత విజయం సాధించింది. తొలిమ్యాచ్‌లో ఇంగ్లండ్‌చేతిలో ఇరాన్ 6:2 తేడాతో చిత్తుగా ఓడింది. తాజా విజయంలో పాయింట్స్ టేబుల్‌లో ఖతా తెరిచి ఇరాన్‌రెండోస్థానంలో ఉంది. అమెరికాతో ఈనెల 30వ తేదీ ఇరాన్ తమ తదుపరిమ్యాచ్ ఆడుతుంది.

# బౌలింగ్ లోపంవల్లే ఓటమి

## మ్యాచ్ అనంతరం కెప్టెన్‌శిఖర్‌ధావన్



**ఆక్లాండ్:** మైదానపరిస్థితులకు తగినట్లుగా బౌలింగ్‌చేయక పోవడమే తమ ఓటమిని శాసించిందని టీమిండియా తాత్కాలిక కెప్టెన్ శిఖర్‌ధావన్ అన్నాడు. ఎక్కువగా షాట్ ఆఫ్ లెంగ్త్ బాల్స్ వేయడం కొంప ముంచిందన్నాడు. న్యూజిలాండ్‌తో శుక్రవారం జరిగినమ్యాచ్‌లో టీమిండియా ఏడువికెట్లుతేడాతో ఓటమి పాలయినసంగతి తెలిసిందే. లాథమ్ దూకుడుగాఆడి మ్యాచ్‌ను తమనుంచి లాగేసుకున్నాడన్నాడు. మైదానంకు తగినట్లు బౌలింగ్‌చేయడంలో విఫలం అయ్యామని చెప్పిన ధావన్ 40వ ఓవర్ టర్నింగ్‌పాయింట్ అయిందన్నాడు. ఇతర గ్రౌండ్లకంటే ఆక్లాండ్ గ్రౌండ్ భిన్నంగా ఉంటుందని, ఈ గ్రౌండ్‌కు తగినట్లుప్రణాళికలు వేయాల్సిందని ఎక్కువగా షాట్‌బాల్స్‌వేసి మూల్యం చెల్లించామని అన్నాడు. టామ్‌లాథమ్ మాపై ఎదురుదాడికి దిగి మ్యాచ్ లాగేసుకున్నాడన్నాడు. 40 ఓవర్‌లో వరుసబౌండరీలతో మ్యాచ్‌మలుపులే తిప్పేసాడని, మాచ్ కదలికలు కూడా మారిపోయాయని ధావన్ అంగీకరించాడు. ఆటలో గెలుపు ఓటములు సహజం. జట్టులో ఉన్నది అంతా యువకులే. ఈ ఓటమి వారికి మంచి గుణపాఠం అని బౌలింగ్, ఫీల్డింగ్ విభాగంలోమెరుగుపడాలిస ఉంది. బ్యాటింగ్‌లోమరికొంత రాణించాలని ధావన్ వెల్లడించాడు.

# మెస్సీ రికార్డుబ్రేక్‌చేసిన రొనాల్డో




దోహా: ఖతార్‌వేదికగా జరుగుతున్న ఫిఫా వరల్డ్‌కప్‌పోరులో పోర్చుగల్ జట్టులో ఆడిన క్రిస్టియానో రొనాల్డో తొలిగోల్ చేయడంతోపాటు లియోనల్ మెస్సీ రికార్డును కూడా బ్రేక్ చేసాడు. గడచిన ఐదు వరల్డ్ కప్‌ల్లో ప్రతి టోర్నీలోనూ గోల్స్ చేసిన ఏకైక ఆటగాడిగా రికార్డు సాధించాడు. 2006లో ఇరాన్‌పై తన తొలిగోల్‌సాధించాడు. పెనాల్టీ కిక్‌ను గోల్‌గా మలిచి జట్టుకు విజయం తెచ్చాడు. ఆ తర్వాత ప్రతి మ్యాచ్‌లోను ఏదో ఒక గోల్‌చేసాడు. 2006 తర్వాత వరుసగా వరల్డ్‌కప్‌ల్లో రొనాల్డో తన జట్టుతరపున గోల్స్‌చేసాడు. ఖతార్ టోర్నీకి ముందు ప్రపంచకప్‌లలో అధికగోల్స్‌చేసిన ప్లేయర్‌గా లియోనల్ మెస్సీ ఉన్నాడు. ఆతడు 19 మ్యాచ్‌ల్లో ఆరుగోల్స్ సాధించాడు. సౌదీపైకూడా ఈసారి గోల్‌చేసాడు. 20 మ్యాచ్‌ల్లో ఏడుగోల్స్‌గా మెరుగుపరుచుకున్నాడు. అదేసమయంలో రొనాల్డ్ ఈ వరల్డ్‌కప్‌ప్రారంబానికిముందువరకూ 17 మ్యాచ్‌ల్లో ఏడు గోల్స్‌తో ఉన్నాడు. ఘనాపై గోల్‌తో తనుకూడా 18 మ్యాచ్‌ల్లో ఎనిమిది గోల్స్‌గా రికార్డుసాధించాడు. దీనితోప్రపంచకప్ పోరులో అత్యధిక గోల్స్‌సాధించిన ప్లేయర్‌గా మెస్సీ రికార్డును రొనాల్డో బ్రేక్‌చేసినట్లయింది.

## శార్దూల్ బౌలింగే మాకు బలాన్నిచ్చింది

### కివీస్ కెప్టెన్ కేన్ విలియమ్సన్



**ఆక్లాండ్:** శక్తివంతమైన భాగస్వామ్యంతో ఆక్లాండ్‌గ్రౌండ్‌లో ఎలాంటి లక్ష్యం అయినా ఛేదించవచ్చున్న ఫార్ములాతోనే భారత్‌ను ఓడించామని న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ అన్నాడు. టామ్‌లాథమ్ అసాధారణ బ్యాటింగ్‌తో రాణించాడని కొనియాడాడు. పరిస్థితులకు తగ్గట్లు ఆడి విజయం సాధించామన్నాడు. మ్యాచ్ సగం వరకూ భారత్ లక్ష్యం పోరాటంచేయగమనిపిం చిందని, ఆరంభంలో వికెట్ టర్న్ అవడంతో బ్యాటింగ్‌కు ఇబ్బంది పడ్డామని, క్రాస్ సీమర్స్‌కు అడ్వాంటేజ్ లభించిందన్నాడు. మిడిల్ ఓవర్లలో మేం ఇద్దరం ఏ ఓవర్‌లో కొట్టాలన్నది చర్చించుకున్నామని స్విచ్‌షాట్లతో లాథమ్ బౌలర్లను ఒత్తిడిలోకి నెట్టేసాడన్నాడు. శార్ధూల్ 40వఓవర్ ఐదు బౌండరీలతో మ్యాచ్‌ను మావైపు తిప్పేసుకోగలిగామని చెప్పాడు.

# ఎస్ బ్యాంకు కో-ఓనర్‌కు బెయిల్

**న్యూఢిల్లీ, నవంబరు 25:** మనీలాండరింగ్ కేసులో జైల్లో ఉన్న ఎస్ బ్యాంకు సహ వ్యవస్థాపకుడు రాణా కపూర్‌కు ఢిల్లీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. రూ.466.51 కోట్ల అక్రమ నగదు చలామణి కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆయనను విచారిస్తోంది. 2020లో అక్రమ నగదు చలామణి నిరోధక చట్టం కింద రాణా కపూర్‌ను అరెస్టు చేసిన విషయం విదితమే. గతంలోనూ ఆయన అనారోగ్య కారణాలతో ట్రయల్ కోర్టులో బెయిల్‌ను కోరినప్పటికీ, తనపై ఉన్న నేరారోపణలను తీవ్రమైనవిగా పరిగణిస్తూ కోర్టు నిరాకరించింది. తాజాగా ఛార్జిషీటు ప్రక్రియ పూర్తయిన కారణంగా తనను కస్టడీలో ఉంచడం అవసరం లేదని, అనారోగ్య కారణాలను పరిగణలోకి తీసుకుని బెయిల్ ఇవ్వాలని కోరిన కపూర్ అభ్యర్థనను ఢిల్లీ హైకోర్టు అంగీకరించింది. కాగా భారీగా రుణాలు మంజూరు చేయడం ద్వారా రాణా కపూర్ కుటుంబం ఆధ్వర్యంలోని కంపెనీలు రూ.4,300 కోట్ల విలువైన ప్రయోజనాలు పొందారనే ఆరోపణలను ఈడీ చేసింది. ఎస్ బ్యాంకులో రాణా కపూర్ బాధ్యతలు చేపట్టిన సమయంలో మొత్తం రూ.30వేల కోట్ల విలువైన రుణాలను మంజూరు చేశారు. ఇందులో రూ.20వేల కోట్ల వరకు మొండి బకాయిలుగా మారాయని ఈడీ వెల్లడించింది. అంతేకాకుండా పెద్ద పెద్ద కార్పొరేట్ కంపెనీల నుంచి రుణాలను సేకరించే విషయంలో కూడా లంచాలు తీసుకుని ఆయా కంపెనీల విషయంలో ఉదాసీనంగా ఉన్నారు. అందుకే ఆయా రుణాలు నిరర్థక ఆస్తుల కింద మారాయని ఈడీ పేర్కొంది. ఈ ఆరోపణలకు సంబంధించి సిబిఐ కూడా విచారణ నిర్వహించింది. ఇటీవలే ఛార్జిషీటును కూడా దాఖలు చేసింది. ఈ క్రమంలోనే రాణా కపూర్ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోగా, కోర్టు అనుమతించింది.




## సిజిటి క్రమబద్ధీకరణకు కేంద్రం కసరత్తు

**న్యూఢిల్లీ, నవంబరు 25:** దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను నిర్మాణాన్ని హేతుబద్ధీకరించే అంశాన్ని కేంద్ర ఆర్థికశాఖ పరిశీలిస్తున్నట్లు ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. సారూప్యత ఉన్న ఆస్తుల మధ్య సమానత్వం, ఇండెక్సేషన్ లాభాల మదింపు ప్రాతిపదిక సంవత్సరాన్ని సమీక్షించడం వంటి మార్పులు చేసే యోచనలో ఉన్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఒక యేడాది కంటే ఎక్కువ కాలం అట్టిపెట్టుకొని ఉన్న షేర్లపై 10శాతం దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను విధిస్తున్నారు. స్థిరాస్తులు, రెండేళ్ల కంటే ఎక్కువ కాలం అట్టిపెట్టుకొని ఉన్న నమోదుకాని షేర్లు. మూడేళ్ల కంటే ఎక్కువ కాలపరిమితి ఉన్న ఆభరణాలు, డెట్ సాధనాల విక్రయంపై 20శాతం పన్ను వర్తింపచేస్తున్నారు. పన్ను రేట్లను హేతుబద్ధీకరించడంతోపాటు దీర్ఘకాలిక మూలధన లాభాలను లెక్కించేందుకు పరిగణనలోకి తీసుకునేగడువును మార్చే అంశాన్ని ఇప్పుడు రెవెన్యూ శాఖ పరిశీలిస్తోందని సదరు అధికారి తెలిపారు. వచ్చే యేడాది ఫిబ్రవరి 1న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే 2023-24 బడ్జెట్‌లో దీనికి సంబంధించిన ప్రకటన ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం భారీగా పెరిగిన నేపథ్యంలో ప్రాతిపదిక సంవత్సరాన్ని మార్చాలని యోచిస్తున్నట్లు తెలిపారు.



## నిలిపివేసిన పాత ఖాతాలకు మస్క్ గ్రీన్ సిగ్నల్

**వాషింగ్టన్, నవంబరు 25:** ట్విట్టర్‌లో పలు మార్పులు తీసుకొస్తున్న కొత్త యజమాని ఎలాన్ మస్క్ తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. పలు కారణాలతో గతంలో నిలిపివేసిన ఖాతాలకు 'క్షమాభిక్ష' పెడుతున్నట్లు ప్రకటించారు. వచ్చే వారం నుంచే ఆ ఖాతాల పునరుద్ధరణ ప్రక్రియ మొదలుపెట్టనున్నట్లు ట్విట్టర్‌లో వెల్లడించారు. ట్విట్టర్‌లో నిలిపివేసిన ఖాతాలకు క్షమాభిక్ష పెట్టాలా, వద్దా అన్నదానిపై మస్క్ పోలింగ్ నిర్వహించారు. ఈ పోలింగ్‌లో 31.6 లక్షల మంది పాల్గొన్నారు. 72.4శాతం మంది అనుకూలంగా ఓటెయ్యగా, 27.6శాతం మంది వ్యతిరేకించారు. అత్యధిక మంది క్షమాభిక్షకు ఒకే చెప్పడంతో మస్క్ ఆ ఖాతాలను పునరుద్ధరించేందుకు సిద్ధమయ్యారు. ప్రజలు చెప్పారు. వచ్చే వారం నుంచి ఈ క్షమాభిక్ష మొదలవుతుంది. ప్రజల మాటే దేవుడి మాట అని మస్క్ శుక్రవారం ట్వీట్ చేశారు. విద్వేషపూరిత పోస్టులు, నకిలీ సమాచార వ్యాప్తి తదితర కారణాలతో గతంలో పలువురి ఖాతాలను ట్విట్టర్ నిలిపివేసిన విషయం విదితమే. ఇందులో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు పలువురు ప్రముఖులు కూడా ఉన్నారు. అయితే ట్విట్టర్‌ను మస్క్ హస్తగతం చేసుకున్న తర్వాత ఆ ఖాతాలను పునరుద్ధరిస్తారని ఊహాగానాలు వచ్చాయి.



# వాణిజ్యం

## ఆంక్షలతో ఫాక్స్‌కాన్ ఉద్యోగులు పరార్

**న్యూఢిల్లీ, నవంబరు 25:** ప్రపంచంలోనే అతిపెద్ద ఐఫోన్ల తయారీ సంస్థ చైనాలోని ఫాక్స్‌కాన్ జెంగ్ జౌ ప్లాంట్ మరిన్ని కష్టాల్లో కూరుకుపోతోంది. ఒకవైపు మళ్లీ రికార్డుస్థాయిలో విజృంభిస్తున్న కరోనా, లాక్‌డౌన్, ఆంక్షలకు తోడు 20 మందికిపైగా ఉద్యోగులు కంపెనీ నుంచి పారిపోవడంతో ఐఫోన్ల ఉత్పత్తి అగమ్యగోచరంలో పడింది. దీంతో ఆపిల్ ఐఫోన్ 14 సిరీస్ కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు నిరాశే ఎదురుకానుంది. పైగా వీరంతా దాదాపు కొత్తవారే, అధిక జీతాలు, బోనస్‌లో ఆఫర్ చేసిన తీసుకున్న వారే కావడం విశేషం. 10వేల యువాన్‌లను తీసుకొని గందరగోళంలో ఉన్న ప్లాంట్‌ను విడిచిపెట్టాలనుకునే ఉద్యోగులకు ఆఫర్ చేసిన తర్వాత ఈ పరిణామం చోటు చేసుకుంది. ఇప్పటికే ఐఫోన్‌ల ఉత్పత్తి క్షీణించవచ్చనే అంచనాల మధ్య తాజా సంఘటనతో నవంబరు షిప్‌మెంట్స్ 30 శాతానికిపైగా పడిపోతాయనే వార్తలపై ఆందోళన వ్యక్తమవుతోంది. దీనిపై ఫాక్స్‌కానక్ష్ వ్యాఖ్యానించడానికి నిరాకరించింది. సంవత్సరాంతపు సెలవుల సీజన్‌కు ముందు ఎలక్ట్రానిక్స్ తయారీదారులు సాధారణంగా బిజీగా ఉండాల్సిన తరుణంలో ఈ పరిణామాలు ఎలక్ట్రానిక్ ఉత్పత్తిపై భారీ ప్రభావం చూపిస్తాయని ప్రధానంగా ఆపిల్ లాంటి సంస్థలకు తీవ్ర దెబ్బ అని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. అలాగే తాజాగా ఉద్యోగుల నిష్క్రమణలతో నవంబరు చివరి నాటికి పూర్తి ఉత్పత్తిని పునఃప్రారంభించాలనే కంపెనీ లక్ష్యానికి ఇది విఘాతమేనని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా 70శాతం ఐఫోన్ షిప్‌మెంట్‌లను ఇక్కడి నుంచే ఉత్పత్తి చేస్తోంది. ఫాక్స్‌కాన్ ఈ నెల ప్రారంభంలో బోనస్‌లు, అధిక జీతాలను అందచేస్తూ హైరింగ్ డ్రైవ్‌ను ప్రారంభించింది. అయినా ఫలితం దక్కడం లేదు.



## స్టాక్ మార్కెట్లకు స్వల్ప లాభాలు

**ముంబై, నవంబరు 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం ప్రతికూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు ఆద్యంతం ఒడుదుడుకుల మధ్య కొనసాగాయి. చివరికి సెన్సెక్స్ 20.96 పాయింట్లు లాభపడి 62,293.64 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 28.65 పాయింట్లు పెరిగి 18,512.75 పాయింట్ల వద్ద నిలిచింది. రిలయన్స్ ఇండస్ట్రీస్, విప్రో, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, మారుతి సుజుకి, టాటా స్టీల్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టైటాన్ కంపెనీ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎస్‌బిఐ, నెస్లే ఇండియా, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. యుటిఐ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలో పూర్తిగా తమ పెట్టుబడుల్ని ఉపసంహరించుకునేందుకు పిఎన్‌బికి ప్రభుత్వం అనుమతించిన నేపథ్యంలో కంపెనీ షేరు ఇంట్రాడేలో 8శాతానికిపైగా పెరిగి రూ.54.90 వద్ద 21 నెలల గరిష్టానికి చేరింది. చివరికి 5.11శాతం పెరిగి రూ.53.45 వద్ద స్థిరపడింది.



## అన్నీ స్వచ్ఛంద రాజీనామాలే: అమెజాన్

**న్యూఢిల్లీ, నవంబరు 25:** భారత్‌లో ఏ ఉద్యోగినీ తాము బలవంతంగా విధుల నుంచి తొలగించలేదని అమెజాన్ ఇండియా కేంద్రప్రభుత్వానికి తెలిపింది. తాము ఇచ్చిన ప్యాకేజీని అంగీకరించి వారే స్వచ్ఛందంగా విధుల నుంచి తప్పుకున్నారని పేర్కొంది. భారత్‌లో పెద్ద ఎత్తున ఉద్యోగుల్ని అమెజాన్ ఇండియా తొలగించి కార్మిక చట్టాల ఉల్లంఘనకు పాల్పడిందంటూ నాసెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంప్లాయీస్ సెనేట్ (ఎన్ఐటిఇఎస్) కేంద్ర కార్మిక శాఖకు ఇటీవల ఫిర్యాదు చేసింది. దీనిపై కార్మిక శాఖ అమెజాన్‌కు నోటీసులు జారీచేసింది. దీనిపై అమెజాన్ ఇండియా తన స్పందనను తెలియచేసింది. బెంగళూరులోని డిప్యూటీ లేబర్ కమిషనర్ ముందు అమెజాన్ ప్రతినిధి నేరుగా హాజరవ్వాల్సి ఉన్నప్పటికీ, లిఖిత పూర్వకంగానే సమాధానం తెలియచేసింది. యేటా అన్ని విభాగాల్లోని ఉద్యోగులపై తాము సమీక్ష నిర్వహిస్తామని, పునర్వ్యవస్థీకరణ అవసరమని భావిస్తే ఆ ప్రక్రియను చేపడుతుంటామని అమెజాన్ తన స్పందనలో పేర్కొంది. పునర్వ్యవస్థీకరణ అవసరమని భావిస్తే పరిహార ప్యాకేజీ చెల్లిస్తుంటామని చెప్పింది.




## టివిఎస్‌లో క్యాస్ట్రాల్‌కు 7% వాటా

**ముంబై, నవంబరు 25:** టివిఎస్ ఆటోమొబైల్ (గ్రూపు అనుబంధ సంస్థకి) మొబిలిటీ సొల్యూషన్స్‌లో 7.09 శాతం వాటా కొనుగోలు చేయనున్నట్లు ల్యూబ్రికెంట్స్ తయారీ సంస్థ క్యాస్ట్రాల్ ఇండియా లిమిటెడ్ శుక్రవారం తెలిపింది. ఈ ఒప్పంద విలువ రూ.487.5 కోట్లు. ఈ వ్యూహాత్మక పెట్టుబడి ద్వారా ఐసిఇ వాహనాలు, విద్యుత్తు వాహనాల సర్వీసు, నిర్వహణలో క్యాస్ట్రాల్ ఇండియా తన ఉనికిని విస్తరించుకోనుంది. అందుకు 'మైటివిఎస్' డిజిటల్ సాధనాలు ఉపయోగపడతాయని కంపెనీ తెలిపింది. అలాగే ఇరు కంపెనీలు తమ కార్యకలాపాలను భారత్ వెలుపలకు కూడా విస్తరించేందుకు ఈ భాగస్వామ్యం దోహదం చేయనుంది. క్యాస్ట్రాల్‌కు ప్రస్తుతం దేశవ్యాప్తంగా 110 పట్టణాల్లో 220 ప్యాసింజర్ కార్ వర్క్‌షాపులు, ద్విచక్రవాహనాల కోసం 42 ఎక్స్‌ప్రెస్ ఆయిల్ ఛేంజ్ ఔట్‌లెట్లు ఉన్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14